కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!

తెలుగు-వెలుగు

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి :03, సంచిక : 01 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం ఏప్రిల్ 14, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## సన్న బియ్యంతో 3.10 కోట్ల మందికి లబ్ధి

### - భట్టి విక్రమార్క



**హైదరాబాద్,13(తెలుగు - వెలుగు):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇటీవల ప్రారంభించిన సన్న బియ్యం పథకం కింద అమలుకు ఏడాదికి రూ.13,525 కోట్లు వెచ్చిస్తున్నామని, దీనివల్ల 3.10 కోట్ల మందికి లబ్ధి చేకూరుతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఖమ్మం జిల్లా, మధిర మండలం, మధిర మున్సిపాలిటీలో వందల కోట్ల అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపనలు చేసిన తదుపరి తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గత పాలకులకు ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పదేళ్లపాటు సన్న బియ్యం సంగీతం పాడారు తప్ప గింజ కూడా పంపిణీ చేయలేదని ఆరోపించారు. పేద వర్గాలకు సన్న బియ్యం పంపిణీ దేశంలో ఎక్కడా జరగడం లేదు అన్నారు. సన్న బియ్యంతో తినాలని ఆశగా ఎదురుచూసే రాష్ట్రంలోని 90 లక్షల రేషన్ కార్డులు ఉన్న కుటుంబాలకు, 2.85 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ ఏడాది ఉగాది నుంచి పంపిణీ చేస్తున్నామని వివరించారు. వివరాలు 2లో

## 100 ఏళ్లు గుర్తుండేలా భూభారతి: రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్ 13(తెలుగు - వెలుగు):** భూభారతి పోర్టల్‌ను సోమవారం జాతికి అంకితం చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భూభారతి అమలుపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాట్లాడుతూ.. సామాన్య రైతుకు కూడా అర్థమయ్యేలా భూభారతి ఉండాలని అన్నారు. భూభారతి కనీసం 100 ఏళ్ల పాటు గుర్తుండిపోతుందని ధీమా వ్యక్తం చేశారు. అత్యాధునికంగా భూభారతి వెబ్‌సైట్ ఉండాలని.. భద్రతాపరమైన సమస్యలు రాకుండా పకడ్బందీగా ఉండాలని తెలిపారు. భూభారతి నిర్వహణ విశ్వసనీయత సంస్థకు అప్పగించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సిసిఎల్ఎ ప్రధాన కమీషనర్ నవీన్ మిత్తల్, సిఎం ఓఎస్‌డి, రెవెన్యూ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ పాల్గొన్నారు.మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. భూభారతి పోర్టల్‌ను ముందుగా 3 మండలాల్లో పైలట్‌గా అమలు చేస్తామని అన్నారు. జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. శాసనసభ ఎన్నికలకు భూభారతి రిఫరెండం అవుతుందని పేర్కొన్నారు. మే మొదటివారంలో గ్రామపాలనాధికారుల నియామకం జరుగుతుందని తెలిపారు.

## అంబేడ్కర్‌ను భారతరత్నతో గౌరవించిన ఘనత బిజెపిదే: కిషన్ రెడ్డి



**హైదరాబాద్,13(తెలుగు - వెలుగు):** అంబేడ్కర్ విగ్రహాలను రేపటి జయంతోత్సవాలకు సిద్ధం చేస్తున్నామని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ సీతాఫల్ మండిలో అంబేడ్కర్ విగ్రహాన్నికిషన్ రెడ్డి శుభ్రం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అంబేడ్కర్ జయంతిని నిర్వహించాలని కేంద్రం నిర్ణయించిందని అన్నారు. రేపు నాంపల్లిలోని బిజెపి ఆఫీసు నుంచి ట్యాంక్ బండ్ వరకు ఊరేగింపు జరుగుతుందని చెప్పారు. అంబేడ్కర్ భారత రత్నతో గౌరవించిన ఘనత బిజెపిదేనని తెలియ జేశారు. అంబేడ్కర్ రాజకీయాల్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అవమానించిందని ఆరోపించారు. లండన్‌లో అంబేడ్కర్ చదువుకున్న ఇంటిని మోదీ మ్యూజియంగా మార్చారని, తదుపరి ఢిల్లీలోని రాజ్యాంగం రచించిన ఇంటిని యాత్రాస్థలంగా తీర్చిదిద్దామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



## హైదరాబాద్‌ను మరో సిలికాన్ వ్యాలీగా తీర్చిదిద్దుతాం: ఉత్తమ్

**హైదరాబాద్,13(తెలుగు - వెలుగు):** బిల్డర్ల సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు సిద్ధమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కన్ స్ట్రక్షన్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. 'సైబరాబాద్ బిల్డర్ల అసోసియేషన్' వార్షికోత్సవ కార్యక్రమానికి ఉత్తమ్ కుమార్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధికి వివరాలు 2లో

## రేపటి నుంచి కృష్ణా ట్రిబ్యునల్ విచారణ

- వరుసగా మూడు రోజుల పాటు కొనసాగనున్న విచారణ
- ఇప్పటికే రెండు సార్లు వాదనలు వినిపించిన తెలంగాణ అధికారులు




**హైదరాబాద్,ఏప్రిల్ 13(తెలుగు - వెలుగు):** కృష్ణా నదీ జలాల వివాదం, నీటి కేటాయింపులపై జస్టిస్ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ (ట్రిబ్యునల్ 2) మంగళవారం నుంచి విచారణ చేపట్టనున్నది. మరుసగా మూడు రోజుల పాటు 15, 16, 17 వ తేదీల్లో విచారణ కొనసాగనున్నది. ట్రిబ్యూనల్ ఎదుట ఇప్పటికే తెలంగాణ తరపున న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. మంగళవారం నుంచి జరిగే విచారణ సందర్భంగా తిరిగి తెలంగాణ ప్రభుత్వం తరపున న్యాయవాదులు బలమైన వాదనలు వినిపించేందుకు సన్నద్ధం అవుతు న్నారు. కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో పట్టుదలతో ఉంది.ఒక్క చుక్కబోట్టును కూడా వదులుకో బోమని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. కృష్ణా నదీ జలాల వివరాలు 2లో



## తిరుమలకు పవన్ సతీమణి అన్నా లెజినోవా

**తిరుమల,ఏప్రిల్ 13(తెలుగు - వెలుగు):** అంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ పెద్ద ప్రమాదం నుంచి బయటపడిన విషయం తెలిసిందే. సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో అతను గాయాలతో బయటపడ్డాడు. మూడు రోజుల పాటు సింగపూర్‌లో అతనికి చికిత్స అందించారు. ఆదివారం ఉదయమే పవన్‌కళ్యాణ్, భార్య అన్నా లెజినోవాలు మార్క్ శంకర్‌ని హైదరాబాద్ తీసుకువచ్చారు. అయితే తన కుమారుడు కోలుకోవడంతో మొక్కులు చెల్లించుకోవడానికి అన్నా తిరుమలకు పయనమయ్యారు.ఆదివారం సాయంత్రం ఆమె తిరుమలకు చేరుకున్నారు. గాయత్రి నిలయం వద్ద టిటిడి వివరాలు 2లో

## వక్ఫ్ బిల్లుతో ముస్లింలకు తీవ్ర నష్టం

### - ఎంపి అసదుద్దీన్ ఒవైసి



**హైదరాబాద్,13(తెలుగు - వెలుగు):** వక్ఫ్ బిల్లు చట్ట విరుద్ధంగా ఉందని ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఒవైసి మండిపడ్డారు. ఈ నెల 19న వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసనల తెలిపాలని ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రతినిధులు పిలుపునిచ్చిన నేపథ్యంలో అసదుద్దీన్ మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే నిరసనలో తాను పాల్గొంటానని స్పష్టం చేశారు. వక్ఫ్ ఆస్తులను నాశనం చేయడానికే బిల్లు తెచ్చారని దుయ్యబట్టారు. ముస్లిమేతరుడిని సభ్యుడిగా ఎలా చేర్చుతారని ప్రశ్నించారు. వక్ఫ్ అంటేనే తన దృష్టిలో ఓ ప్రార్ధనా స్థలం అని ఎపి అసదుద్దీన్ ఒవైసి తెలియజేశారు. వక్ఫ్ బిల్లుకు ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బిహా ర్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మద్దతిచ్చారని మండిపడ్డారు. ముస్లింలకు వ్యతిరేకంగా మోడీ సర్కార్ పనిచేస్తోందని ధ్వజమెత్తారు. ఆర్టికల్ 26కు విఘాతం కలుగుతోందని, వక్ఫ్‌పై బిజెపి చెప్పేవన్నీ అబద్ధాలేనని, వక్ఫ్ బిల్లుతో ముస్లింలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, వక్ఫ్ బిల్లుపై మోదీ మరోసారి ఆలోచన చేయాలని ఎపి అసదుద్దీన్ ఒవైసి కోరారు.

## తాడు లేని బొంగరంలా బిఆర్ఎస్ పార్టీ...

### - అధినేత కెసిఆర్ ప్రత్యేక దృష్టి పెట్టకపోవడం వలన శేర్లింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నార్ధకంగా మారింది




**తెలుగు వెలుగు తెలంగాణ ప్రతినిధి,గున్నాల అనిల్ రెడ్డి:** పార్టీని భుజాన వేసుకుని ముందుకు నడిపే నాయకుడే లేడా ? గూడులేని పక్షులుగా శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని బలోపేతం చేయకపోవడమే పార్టీకి తీరని నష్టం, పది సంవత్సరాలుగా ఏక చక్రాధిపతిగా వెలిగిన పార్టీకి నియోజకవర్గ ఇన్చార్జి లేకపోవడం హాస్యస్పదం,ఎన్నికల ముందు టికెట్టు ఆశించే ప్యారాషూట్, గోడమీది పిల్లులు వల్లనే పార్టీకి నష్టం,ఎన్నికల ముందు మూడు నెలలు చూసుకుందాంలే అని ధోరణిలో కొంతమంది నేతలు ఇప్పటినుండి పార్టీకి, కార్యకర్తలకు, పెంచి పోషించిన టికెట్ వస్తాది అన్న నమ్మకం లేదు నాయకుల్లో అసహనం...శేరిలింగంపల్లి నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ రోజు రోజుకు ఉనికిని కోల్పోతుందని ఆ పార్టీని భుజాన వేసుకుని ముందుకు నడిపించే నేత లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీలను ధీటుగా ఎదుర్కొ నే నాయకుడు కూడా లేకపోవడంతో పార్టీకి పెద్ద సవాల్ గా మారింది. ఒక విధంగా చెప్పాలంటే తాడు లేని బొంగరంలా శేర్లింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి తయారైంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ తరపున రెండు పర్యాయాలు అరికెపూడి గాంధీ ఎమ్మెల్యేగా ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ వచ్చారు. అంతకుముందు తెలుగుదేశం వివరాలు 2లో

## హైదరాబాద్‌ను మరో సిలికాన్ వ్యాలీగా తీర్చిదిద్దుతాం: ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

బిల్డర్లు కృషి చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ ను మరో సిలికాన్ వ్యాలీగా తీర్చిదిద్దుతామని, పెట్టుబడులకు అనుకూలంగా ఫ్యూచర్ సిటిని తీసుకొస్తున్నామని తెలియజేశారు. సైబరాబాద్ బిల్డర్ల అసోసియేషన్ కు తాము మరింత భరోసా ఇస్తున్నామన్నారు. రాష్ట్రానికి పెట్టుబడుల దృష్ట్యా మరిన్ని భవనాలు నిర్మించాలని కోరారు. అందరూ బిల్డర్స్ ప్రభుత్వంలో ఎప్పటికీ భాగస్వాములేనని, ప్రభుత్వ అభివృద్ధిలో బిల్డర్ల పాత్ర ఎప్పటికీ ఉంటుందని పేర్కొన్నారు. బిల్డర్లకు ప్రజా ప్రభుత్వం ఎప్పటికీ వెన్నుదన్నుగా ఉంటుందని ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు.

## రేపటి నుంచి కృష్ణా ట్రిబ్యునల్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

విచారణ సందర్భంగా జస్టిస్ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ ఎదుట తెలంగాణ ప్రభుత్వం తరపున ఎలాంటి అంశాలను లేవనెత్తాలనే విషయంపై న్యాయని పుణులు, నీటిపారుదల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశాన్ని కూడా నిర్వహిం చారు. అంతే కాకుండా సందర్భాన్ని బట్టి తాను స్వయంగా హాజరు అయ్యేందుకు ప్రయత్నిస్తానని కూడా మంత్రి వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఈసారి మూడు రోజుల పాటు జరిగే విచారణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తమ వాదనలు వినిపించనున్నది.

## తిరుమలకు పవన్ సతీమణి అన్నా లెజినోవా

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. ఈ రాత్రి తిరుమలలో ఆమె బస చేస్తారు. సోమవారం ఉదయం సుప్రభాత సేవలో స్వామిని దర్శించుకుంటారు. ఆమెతో పాటు మార్క్ శంకర్, కూతురు పొలెనా అంజనా కూడా ఉన్నట్లు సమాచారం. అనంతరం వాళ్లు హైదరాబాద్‌కు తిరిగి పయనమవుతారు. అయితే వీళ్లతో పాటు పవన్ కూడా స్వామివారిని దర్శించుకుంటారని వార్తలు పుట్టుకొచ్చాయి. కానీ, ఇప్పుడు ఆయన సతీమణి మాత్రమే తిరుమలకు వెళ్లినట్లు స్ఫష్టమైంది.

## సమర్థత ఉన్ననాయకులకే మంత్రి పదవి ఇవ్వాలి: రాజగోపాల్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 13(తెలుగు - వెలుగు):** తనకు మంత్రి పదవి ఇస్తామంటే సీనియర్ నేత జానా రెడ్డి అడ్డుకుంటున్నారని ఎమ్ఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. జానారెడ్డి ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారని మండిపడ్డారు. రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జానారెడ్డి 25 ఏళ్లపాటు మంత్రి పదవిలో లేరా?అని ప్రశ్నించారు. అధిష్టానం మంత్రి పదవి ఇస్తే బాధ్యతగా భావిస్తానని తెలిపారు. మంత్రి పదవి కోసం ఎప్పుడూ అడుక్కోలేదని అన్నారు. అన్నదమ్ములు మంత్రులుగా ఉంటే తప్పేంటి? అని, సమర్థత ఉన్న నాయకులకే మంత్రి పదవి ఇవ్వాలని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

## తాడు లేని బొంగరంలా బిఆర్ఎస్ పార్టీ...

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలో ఉన్న గాంధీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి పరిస్థితులను బట్టి టీ ఆర్ఎస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలోకి అనుచరులతో సహా చేరారు. అయితే టిఆర్ఎస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులను తయారు చేయకపోవడం ఇక్కడ అతిపెద్ద పొరపాటు చేసిందని ఆ పార్టీ కార్యకర్తలే అధినేత కేసిఆర్ పై దుమ్మెత్తి పోస్తున్నారు. నేడు గట్టి నాయకత్వం లేకపోవడమే శేర్లింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అధ్వానమైన స్థితికి చేరిందని చెప్పకనే చెప్పాలి. ఆసియా ఖండంలోని అతిపెద్ద నియోజకవర్గం శేరిలింగంపల్లి దాదాపుగా 7.60.000 వేల పైచిలుకు ఓటు బ్యాంకు ఉన్న నియోజకవర్గం ఇంత పెద్ద నియోజకవర్గం ఉన్నప్పటికీ టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సరిగ్గా పట్టించుకోకపోవడంలో గల ఆంతర్యం ఏమిటని కార్యకర్తలే బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఒకవైపు చాప కింద నీరులా బిజెపి దూసుకుపోతుంది. మరో వైపు కాంగ్రెస్ పార్టీలో అటు గాంధీ నియోజకవర్గ ఇన్చార్జిగా జగదీశ్వర్ గౌడ్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నారు. ఇంత పెద్ద నియోజకవర్గంలో పార్టీని ముందుకు నడిపించే నాయకుడు లేకపోవడం ముందు నొయ్యి వెనక గొయ్యి అన్న విధంగా తయారయింది.పది సంవత్సరాలు ఏకచక్రాధిపతిగా ఒక వెలుగు వెలసిన ఆ పార్టీ ఈ స్థాయికి దిగజారి పోవడంతో పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు అయోమయ పరిస్థితికి గురవుతున్నారని జంప్ జలానీలకే ప్రాధాన్యం ? ఏ పార్టీలో చూసిన జంపు జలానీలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని పార్టీని నమ్ముకుని కష్టపడిన వారికి పార్టీ మొండి చెయ్యి చూపుతుందని ఆ పార్టీ వర్గాలే బహిరంగంగా చర్చించుకుంటున్నాయి. ఏ పార్టీ అధికా రంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లే వారికే ప్రాధాన్యం కల్పిస్తున్నారని కార్యకర్తలే బగ్గుమంటున్నారు. పార్టీ కోసం కష్టపడే నేతలకు పార్టీ టికెట్లు ఇస్తే పార్టీ కోసం మరింత పార్టీ బలోపేతం అవుతు ందని ఇప్పటికైనా అధినాయకత్వం చొరవ చూపి పార్టీ కోసం కష్టపడే నేతను ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలంటే కష్టపడి నాయకుడికి అధిష్టానం నియోజకవర్గ బాధ్యతలు అప్పగించాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ శేర్లింగంపల్లి లో భూ స్థాపితం అవుతుందని కిందిస్థాయి క్యాడర్ పటిష్టంగా ఉన్నంత మాత్రాన నడిపించే నాయకుడే కరువయ్యాడని కార్యకర్తలు చెవులు కొరుకుతున్నారు. తిరుగులేని నాయకుడిని చెప్పుకునే టీఆర్ఎస్ అధినేత ఇకనైనా శేర్లింగంపల్లిపై నియోజకవర్గ ఇన్చార్జిగా నియమిస్తారా లేదా అని ఇక్కడి కార్యకర్తలు అంటున్నారు.

## సన్న బియ్యంతో 3.10 కోట్ల మందికి లబ్ధి

(మొదటి పేజీ తరువాయి)

సన్నధాన్యం బోనస్‌కు రూ.2,675 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తున్నారని అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని అన్నారు. గత పాలకులు రూ.8 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని అప్పగిస్తే వాటన్నిటినీ సరి చేసుకుంటూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో తమ ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదని అన్నారు. ఇవేకాకుండా కొత్తగా రాబోతున్న రేషన్ కార్డులతో కలిపి రాష్ట్రంలో కోటి రేషన్ మంది కార్డుదారులకు, 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందించే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. నిరుపేదలకు సన్న బియ్యం అందించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. పేదల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత, అంకితభావాన్ని ఈ పథకం తెలియజేస్తుందని అన్నారు.కనీవినీ ఎరుగని గొప్ప కార్యక్రమానికి రాష్ట్ర ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తోందని తెలిపారు. ప్రజలకు సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేయడమే కాదు.. సన్నధాన్యం సాగు చేసే రైతులకు మరోవైపు బోనస్ అందించి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. సన్న ధాన్యం సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2,675 కోట్లు వెచ్చిస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు రైతు రుణమాఫీ కోసం రూ.21 వేల కోట్లు, రైతు భరోసాకు రూ.18 వేల కోట్లు, సన్నధాన్యం బోనస్‌గా రూ.2,675 కోట్లు, వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటలు ఉచిత విద్యుత్ కోసం రూ.12,500 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వివరించారు. ఇవన్నీ చేపడుతూ తిరిగి పేదలకు సన్న బియ్యం అందించేందుకు 13,525 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు రాక మిగిలిపోయిన నిరుద్యోగుల కోసం రూ.9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పేరిట కొత్త స్వయం ఉపాధి పథకాలను చేపట్టినట్టు తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటన నాటి నుంచి శాంక్షన్ లెటర్ ఇచ్చేవరకు క్యాలెండర్ ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని వివరించారు. వరుస సెలవులు, వివిధ వర్గాల విజ్ఞప్తి మేరకు రాజీవ్ యువ వికాసం గడువును ఈనెల 14 వరకు పెంచామని, మండల, జిల్లాస్థాయిలో దరఖాస్తుల పరిశీలన ఎప్పటివరకు ముందే ప్రకటించినట్టు తెలిపారు. జూన్ 2 నుంచి 9 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో శాంక్షన్ లెటర్లు ఇచ్చే కార్యక్రమం పూర్తి చేస్తామని తెలిపారు. ప్రకటించిన క్యాలెండర్‌ను తూచా తప్పక పాటిస్తామని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం కింద ఎంచుకున్న పథకానికి కనీసం మూడు రోజుల నుంచి వారం రోజులపాటు శిక్షణ కార్యక్రమం, తదుపరి గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్టు వివరించారు. సమావేశంలో వైరా ఎంఎల్ఎ రాందాస్ నాయక్, హస్తకళల బోర్డు ఛైర్మన్ నాయుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పొడిగించండి

- సిఎంకు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి బహిరంగ లేఖ




**హైదరాబాద్,ఏప్రిల్ 13(తెలుగు - వెలుగు):** రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువు పొడిగించాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు, ఎంఎల్‌సి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌లను అభ్యర్థిస్తూ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యుఐ) తరపున ముఖ్యమంత్రికి, పిసిసి అధ్యక్షుడికి అభినందనలు తెలిపిన ఆయన రాష్ట్రంలోని లక్షలాది నిరుద్యోగ యువతకు ఆశాజ్యోతి వెలిగించిన 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించినందుకు తెలంగాణ యువత తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల ద్వారా సాధికారత కల్పించేందుకు రూపుదిద్దిన ఈ పథకం, రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా యువజన సంక్షేమానికి మార్గదర్శకంగా నిలిచిందని విశ్వాసం వ్యక్తం చేశారు. యువతను ఆత్మనిర్భరులుగా తీర్చిదిద్దే ఈ సంకల్పం, రాష్ట్ర యువతలో విశేష ప్రశంసలు పొందుతోందని ఆయనన్నారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 14తో ముగియనున్న దరఖాస్తు గడువును మరో 10 రోజుల పాటు పొడిగించాలని ఆయన తన బహిరంగ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో అర్హులైన అభ్యర్థులు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను, ముఖ్యంగా ఎంఆర్ఓ కార్యాలయాలు, సంబంధిత శాఖల నుండి, పొందడంలో తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని, అందువల్ల రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్రంలోని ప్రతి అర్హులైన యువకులకి అందించాలన్న సంకల్పాన్ని నిలబెట్టుకునేందుకు గడువు తేదీని మరో 10 రోజుల పాటు పొడిగించాల్సిన అవసరం ఉందని ఆయనన్నారు.

## యాజమాన్యం వాటికి జవాబు చెప్పాలి: ఆర్‌టిసి జెఎసి డిమాండ్

- ఆర్‌టిసి ఉద్యోగులను తప్పుదోవ పట్టించిన యాజమాన్యం
- వీటికి యాజమాన్యం జవాబు చెప్పాలి : ఆర్‌టిసి జెఎసి డిమాండ్



**హైదరాబాద్,ఏప్రిల్ 13(తెలుగు - వెలుగు):** ఆర్‌టిసి పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ పేరుతో విడుదల చేసిన ప్రకటన కేవలం ఎండి పర్సనల్ ఆఫీసర్ ఇచ్చినట్టుగా ఉంది తప్ప కార్మికుల కష్టసుఖాలు తెలిసిన కార్పొరేషన్ అధికారి ఇచ్చినట్టు లేదని ఆర్‌టిసి జెఎసి పేర్కొంది. గత మూడు సంవత్సరాలుగా అనేక మార్లు ఎండి చెప్పిన విషయాలే తప్ప ఆ ప్రకటనలో యూనియన్ నాయకులు డిమాండ్‌లకు వివరణ ఇవ్వలేకపోయారని జెఎసి నేతలు పేర్కొన్నారు. యూనియన్ ల పేరుచెప్పుకొని కొంతమంది నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ప్రత్యేకంగా ప్రస్తావించడాన్ని బట్టి ఖచ్చితంగా ఇది ఎండి ప్రోద్బలంతో సమ్మెకు సిద్ధమవుతున్న కార్మికులను మభ్యపెట్టడానికి పక్కదారి పట్టించాడానికి ఇచ్చిన ప్రకటనే అని స్పష్టంగా అర్థం అవుతోందని వారన్నారు.యూనియన్ లు సమ్మె నోటీసు ఇచ్చి దాదాపు మూడునెలలు కావస్తున్నా చలనం లేని యాజమాన్యం ఈరోజు ఇలా పసలేని ప్రకటన ఇచ్చేబదులు సమ్మె నోటీసు అంశాలను యూనియన్లతో ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నింవచారు. నిజంగా యాజమాన్యం కాని, ఎండి కాని ఈ ప్రకటన జారీ చేసే ముందు అసలు కార్మిక సంఘాలు సమ్మె నోటీసు లో పెట్టిన డిమాండ్ల లలో ఏ ఒక్కదానికైనా వివరణ ఇచ్చామా లేదా? అని ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు.**వివరణ ఇవ్వలేని ముఖ్యమైన కార్మిక సమస్యలు,,,** 40 వేల పైచిలుకు కార్మికులు పనిచేస్తున్న ఆర్‌టిసిలో ట్రేడ్ యూనియన్ లను గుర్తించకపోవడం కార్మిక చట్టాలకు విరుద్ధమని తెలియదా? యూనియన్ ల పేరు చెప్పుకొని నాయకులు మోసం చెయ్యడం కాదు వెల్ఫేర్ బోర్డు ల పేరుచెప్పి గత మూడు సంవత్సరాల నుండి కార్మికులను మోసం చేస్తున్నది ఎవరో కార్మిక లోకానికి బాగా తెలుసని వారన్నారు. ప్రభుత్వాలు అంగీకరించినా హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా ఆర్‌టిసిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించకుండా, యూనియన్ ల పునరుద్ధరణ జరగక పోవడం వెనుక ఎవరున్నారో ప్రతి ఒక్కరికి తెలుసని వారన్నారు. 8 గంటల డ్యూటీలను 14 నుండి 16 గంటలకు పెంచి కార్మికులను బానిసలకన్నా హీనంగాచూస్తు వారిచే వెట్టి చాకిరీ చేయిస్తూ కార్మికుల వెన్ను విరిచేస్తున్న విషయం ఎందుకు ప్రస్థావించలేకపోయారని ప్రశ్నించారు.గత మూడేండ్ల నుండి 3 వేల బస్ లు సంస్థ సమాకుర్చుకుందని చెప్పారని అవి అద్దె బస్సులా లేక ఆర్‌టిసి బస్సులా చెప్పలేదన్నారు. పర్యావరణ రహిత ఎలక్ట్రిక్ బస్సులు యూనియన్ నాయకులు వ్యతిరేకిస్తున్నారా? వాటివల్ల సంస్థకు, కార్మికులకు ఎలాంటి నష్టం లేదా?. యూనియన్ నాయకులు చేస్తున్నది దుష్ప్రచారమా?. మరి అదే నిజమైతే డిపోలకు డిపోలు ఎందుకు ఖాళీ చేయిస్తున్నారు, ప్రైవేటు వ్యక్తులకు ఎందుకు అప్పగిస్తున్నారు? అని ప్రశ్నించారు. ఆర్‌టిసిలో 50 శాతానికి మించి హైర్ బస్సులు నడుస్తున్నాయని, ఇక ఈ ఎలక్ట్రిక్ బస్సులతో ఆర్‌టిసి కుదేలు అవడం కాక మిగిలింది ఏముందపి ప్రశ్నించారు.

## ఓల్డ్ సిటీ మెట్రో కారిడార్‌లో జోరుగా స్థల సేకరణ

- ఉత్సాహంగా ముందుకు వస్తున్న భూ యజమానులు
- 205 ప్రభావిత ఆస్తులకు ఇప్పటికే రూ. 212 కోట్ల చెక్కుల పంపిణీ
- మెట్రో ఎండి ఎన్‌విఎస్ రెడ్డి. వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్ 13(తెలుగు - వెలుగు):** మెట్రో రైల్ విస్తరణలో భాగంగా ఎంజిబిఎస్ నుండి చంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మార్గంలో విస్తరణ పనులు ఇప్పుడు జోరుగా సాగుతున్నాయని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి తెలిపారు. ప్రభావిత ఆస్తులను స్వాధీనం చేసుకుని, కూల్చి వేసే కార్యక్రమం స్థానికుల పూర్తి సహాయ సహకారాలతో ముమ్మరంగా సాగుతోందని ఆయన చెప్పారు. మొత్తం ఈ మార్గంలో 1100 ప్రభావిత ఆస్తుల ఉండగా ఇప్పటి వరకు ఈ మార్గంలో 205 ఆస్తులకు చెక్కుల పంపిణీ జరిగిందని, ఆయా ఆస్తులకు సంబంధించిన రు. 212 కోట్ల నష్టపరిహారం ఇప్పటికే చెల్లించడం జరిగిందని ఆయన వెల్లడించారు.ఈ మార్గంలో ఇరువైపులా చిక్కు ముడులుగా ఉన్న కొన్ని క్లిష్టమైన విద్యుత్, టెలిఫోన్ కేబుళ్లను అత్యంత అప్రమత్తంగా తొలగించి తమ ఇంజినీరింగ్ సిబ్బంది మార్గాన్ని సుగమం చేసారని మెట్రో ఎండీ వెల్లడించారు. మెట్రో అధికారులతో పాటు, రెవిన్యూ, పోలీస్ పర్యవేక్షణలో మెట్రో మార్గం విస్తరణ పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. ప్రభావిత ఆస్తుల యజమానులు స్వచ్ఛందంగా స్పందించి ప్రభుత్వం నిర్ణయించిన నష్టపరిహారాన్ని ఆమోదించి ముందుకు వచ్చి తమ ఆస్తులను మెట్రో మార్గం కోసం ఇచ్చారని ఆయన తెలిపారు.ఇప్పటికే రోడ్డు విస్తరణ కోసం పలు భవనాలు, కట్టడాలను కూల్చివేసి, అవశేషాలను తొలగించడం జరిగిందని చెప్పారు. సున్నితమైన కట్టడాలకు ఎటువంటి ముప్పు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. రంజాన్ సందర్భంగా విస్తరణ పనుల వేగం కొంత తగ్గినప్పటికీ, ఇప్పుడు అవి మళ్ళీ పుంజుకుని సజావుగా సాగుతున్నాయని మెట్రో ఎండీ తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు త్వరిత గతిన పాతనగరం విస్తరణ పనులు పూర్తి చేసి, కేంద్ర ప్రభుత్వ అనుమతి రాగానే మెట్రో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎన్‌విఎస్ రెడ్డి వెల్లడించారు.

## కమిషన్ నోటీసులు ఇవ్వడం ఇదే ప్రథమం: రాకేశ్

**హైదరాబాద్,ఏప్రిల్ 13(తెలుగు - వెలుగు):** టిజిపిఎస్సికి క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదని బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి అన్నారు. టిజిపిఎస్సి తనకు పరువునష్టం నోటీసులు ఇవ్వడంపై ఆయన స్పందించారు. పూర్తి ఆధారాలతో గ్రూప్-1 అవకతవకలను బయటపెట్టామని పేర్కొన్నారు. కానీ, వాటిపై టిజిపిఎస్సి సమాధానం చెప్పట్లేదని ఎద్దేవా చేశారు. కమిషన్ ఇలా పరువునష్టం నోటీసు ఇవ్వడం దేశంలోనే ప్రథమం అని తెలిపారు. నోటీసులు ఇవ్వడంపై ఉన్న శ్రద్ధ అభ్యర్థులకు జవాబివ్వడంలో చూపించాలని సూచించారు.టాప్ 500లో ఒక్క తెలుగు మీడియం అభ్యర్థి కూడా ఎందుకు లేదని ప్రశ్నించారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు రెండు వేర్వేరు హాల్ టిక్కెట్స్ ఎందుకు ఇచ్చారని, మహిళలు, పురుషులకు వేర్వేరు కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేశారని అడిగారు. 46 సెంటర్లుంటే 2,3 సెంటర్ల నుంచి టాపర్స్ ఎందుకు వచ్చారని, రిటైర్డ్, కాంట్రాక్ట్ లెక్చరర్లతో గ్రూప్-1 పేపర్లు దిద్దిస్తారా? అని దుయ్యబట్టారు. గ్రూప్-1 అవకతవకలపై పోరాటం కొనసాగిస్తామని, అవకతవకలపై న్యాయవిచారణ జరిపించాలని, అలా జరిపిస్తే.. అన్ని ఆధారాలు చూపిస్తామని స్ఫష్టం చేశారు. తాను కూడా టిజిపిఎస్సిపై పరువు నష్టం దావా వేయబోతున్నట్లు తెలిపారు.







# రూపా అనూషకి డాక్టరేట్ ప్రదానం

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** హైదరాబాద్ హిట్స్(హెచ్ఐటిఎస్) ఇంజినీర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న రూపా అనూష(25) టీచింగ్ విభాగంలో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. డాక్టరేట్ ఢిల్లీలోని సరోవర్ ఫోర్టికోలో జరిగిన కార్యక్రమంలో రూప అనూష కి ప్రధానం చేశారు.అనూష ఇంటర్మీడియట్ అనపర్తి ఎం ఎన్ ఆర్ కళాశాల,డిగ్రీ రాజమహేంద్రవరం ఎస్ కె ఆర్ మహిళా కళాశాలలో పూర్తి చేయగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఆంధ్ర విశ్వవిద్యాలయం(విశాఖపట్నం)లో పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఆదివారం డాక్టరేట్ పొందిన రూప అనూష మాట్లాడుతూ ఈ విజయాన్ని తన తల్లిదండ్రులు, గురువులకు అంకితమిస్తున్నాని అన్నారు. రూప అనూష ను పలువురు ప్రముఖులు, పార్టీల నేతలు, విద్యావేత్తలు అభినందించారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి: కాంగ్రెస్ నేత బండి రమేష్




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించడానికి ప్రయత్నించాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. బాలనగర్ నవజీవన్ నగర్ స్కూల్లో జరిగిన ఇంటర్ స్కూల్ కాంపిటీషన్ వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను ఆయన శనివారం అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ప్రతి విద్యార్థి ప్రతిరోజు అప్డేట్ అవుతుండాలని లేనిపక్షంలో వెనుకబడిపోతారన్నారు. చదువుకుంటే అన్నీ ఉన్నట్లేనని చదువును ఎవరూ దొంగలించలేరన్నారు. ఎవరి జీవితాన్ని వారి చక్క దిద్దుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్ప రెడ్డి ,శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, లక్ష్మయ్య ,రామ్మోహన్, అస్లాం, శివ చౌదరి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో ఉచిత ఉపనయన కార్యక్రమం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి నగర బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో బాలాజీ నగర్ సంఘం భవనం లో ఉచిత ఉపనయన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపనయన వటువులను ఆశీర్వదించిన అనంతరం మాట్లాడిన కాండూరి గత 35 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం పేద బ్రాహ్మణులకు ఉచితంగా ఉపనయన సంస్కారాలు నిర్వహించటం చాలా గొప్ప విషయమని ఈ సందర్భంగా కూకట్ పల్లి నగర బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షులు ఠాకూర్ ని నిర్వాహకులు సుబ్బా రావు,పండరి లను అభినందించారు.

# ప్యారా నగర్ నల్లవల్లి డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు



**గుమ్మడిదల:** రిలే నిరాహార దీక్షలో గుమ్మడిదల,దోమడుగు గ్రామ ప్రముఖులు జగ్గారెడ్డిబాల్రెడ్డి,మద్ది బాల్రెడ్డి, మద్దిమోహన్ రెడ్డి, పుట్ట ఎల్లయ్య, పెంటా రెడ్డి, రాము,దీక్షకు సంఘీభావం తెలిపారు.గుమ్మడిదల మండల పరిధిలోని ప్యారా నగర్–నల్లవల్లి ప్రాంతాల్లో ప్రతిపాదిత డంప్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారంతో 68వ రోజుకు చేరుకున్నాయి. స్థానిక ప్రజలు, రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున ఈ దీక్షలలో పాల్గొంటూ తమ నిరసనను తెలిపుతున్నారు.నిరసన కార్యక్రమంలో జేఏసీ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ....ప్రజలు చేస్తున్న ఈఉద్యమం తాత్కాలికమైనది కాదు ఇది భవిష్యత్ తరాల రక్షణ కోసం, ప్రకృతి పరిరక్షణ కోసం,జీవన హక్కుల కోసంసాగుతున్న శాంతియుత ఉద్యమమని గోవర్ధన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, నరసింహారెడ్డి,మద్దుల బాల్రెడ్డి, దేవేందర్ రెడ్డి,మంద భాస్కర్ రెడ్డి, స్వేచ్ఛ రెడ్డి,బిక్షపతి రెడ్డి, సూర్యనారాయణ, జయపాల్ రెడ్డి, రమణారెడ్డి,ఆంజనేయులు,సంజీవరెడ్డి, రంగనాథచార్యులు, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు అయుబ్,తుడుం రవి, శ్రీనివాస్, దాసరిశ్రీనివాస్, వినోద్ రవీందర్ జెఎసి సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (అవోపా ) సంస్థ వేడుకలు

● **ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు...**






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (అవోపా) సంస్థ సంస్థాపన వేడుకలో మేడ్చల్ జిల్లా నూతన పెండ్యాల నాగరాజు కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ గౌరవ అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం అవోప బ్రహ్మాండంగా పనిచేస్తుందని మరియు నూతన కార్యవర్గం అదే దిశగా పనిచేసి సంఘానికి మంచి గుర్తింపు తేవాలని, అదేవిధంగా పేద ప్రజలను ఆదుకోవాలని వారు తెలియజేశారు. వారి ఆహ్వానాన్ని మన్నించి ప్రమాణ స్వీకార సభలో పాల్గొన్నందుకు ఈటెలని వడ్డేపల్లి రాజేశ్వరరావుని అవోప కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# సీనియర్ పాత్రికేయులు నాగరాజు మృతదేహానికి నివాళులర్పించిన నేతలు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ముమ్మారెడ్డి ప్రేమ కుమార్






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సీనియర్ పాత్రికేయుడు నిలూట్ అద్దం దినపత్రిక ఎడిటర్ వై నాగరాజు అనారోగ్యంతో రాందేవ్ ఆసుపత్రిలో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, జనసేన పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ లు నాగరాజు మృతదేహానికి నివాళులు అర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, జనసేన నాయకులు కొల్లా శంకర్ ,నూతి రాంబాబు ,పులగం సుబ్బు, సీనియర్ పాత్రికేయులు ఆర్ కె. దయాసాగర్ , ఎంఏ కరీం నివాళులు అర్పించారు.



**తెలుగు వెలుగు..(ఏర్గట్ల మండలం )నిజామాబాద్ జిల్లాతొర్తి గ్రామం లో రాజరాపు కళావతి గారికి సళ్ళ సుస్మిత గార్లకు అనారోగ్యం వల్ల వైద్యం చేయించుకోవడం జరిగింది. దానికి సంబంధించిన బిల్లులను రాధారపు కళావతికి 18000/, సల్ల సుష్మిత గారికి 19000/ రూపాయల చెక్కులని బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ గారు cmrf నుండి / రూపా యలను ఇప్పించడం జరిగింది చెక్కును తొర్తి కాంగ్రెస్ కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందిలబ్ధిదారులు ముత్యాల సునిల్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమం లో తొర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు మహేష్, మండల యువజన నాయకులు దానం గంగమోహన్, సుమన్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు కౌడ పెద్ద బూమేష్, తొర్తి గ్రామ యువజన అధ్యక్షులు అద్వాల గంగాధర్, కుండా షేకర్, జంబూక రాజన్న కార్యకర్తలు పాల్గొన్నారు**



# అధ్యక్షునిగా పడాల సుబ్బారెడ్డి తొమ్మిదవ సారి ఏకగ్రీవ ఎన్నిక



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** సమితి ద్వారా సమాజానికి సేవలందించడం గౌరవంగా భావిస్తున్నానని స్థానిక శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు, ఏపీ పౌల్ట్రీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పడాల సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం అనపర్తి ప్రాంతీయ కోళ్ళ రైతుల సంక్షేమ సంఘం సెమినార్ హాల్లో జరిగిన శ్రీరామకృష్ణ సేవాసమితి సర్వసభ్య సమావేశంలో 2025–26 ఏడాదికి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పడాల సుబ్బారెడ్డి తొమ్మిదవ సారి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి (బుల్లి తమ్ము), తేతలి సుందర రామారెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పి వై ఎన్ వి సతీష్, ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి సుబ్బారెడ్డి, కార్యదర్శులు నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి (289), తాడి చంద్రశేఖర్ రెడ్డి కొవ్వూరి సత్తిరెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి (లెఫ్ట్), కోశాధికారి దాట్ల ప్రతాప వర్మతో ఎంపికయ్యారు. మరో 30 మంది సభ్యులుగా ఉన్నారు. అనంతరం ఇటీవల సమితి సేవలకు ఆంధ్ర రాష్ట్ర ఉగాది పురస్కారాన్ని అందుకున్న నల్లమిల్లి సుబ్బారెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మిషన్ సభ్యులు ఎం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సమితి సేవల ద్వారా అనపర్తి ప్రతిష్ట ఇనుమడింప చేయడంతో పాటు సంతి సేవ కార్యక్రమాలలో ఔత్సాహికులైన మరింత మందిని భాగస్వాములు చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. నూతన కార్యవర్గానికి రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మా ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ప్రముఖ హైకోర్టు న్యాయవాది నల్లమిల్లి శేషారెడ్డి, జిబిఆర్ విద్యాసంస్థల అధినేత తెతలి ఆదిరెడ్డి (కొండబాబు), కర్ణాటక రాష్ట్ర బిజెపి నాయకులు కత్తి త్రినాధ రెడ్డి అభినందనలు తెలిపారు.

# ట్రస్మా మేడ్చల్ జిల్లా కమిటీ నియామకం...

● **అధ్యక్షులుగా శ్రీకాంత్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి గా బిర్రు ఆంజనేయులు, కోశాధికారిగా గిరిబాబుల నియామకం**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యం సంఘం (ట్రస్మా) మేడ్చల్ జిల్లా నూతన కమిటీని ఆదివారం శామీర్ పేట లో జరిగిన ఒక కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాప్రా మండలం కు చెందిన శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ కు చెందిన బిర్రు ఆంజనేయులు, కోశాధికారిగా మేడ్చల్ చెందిన గిరిబాబు లను ఎన్నుకున్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి రామచందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్, గొనె హనుమంత్ రెడ్డి, రాంనర్సయ్య లు హాజరై ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు ఎన్నికల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చలు జరిపిన ఎన్నికల అధికారులు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారం పై నిరంతరం పాటుపడతామన్నారు. మునుముందు మన ముందు ఎన్నో సమస్యలు ఎదురు కాబోతున్నాయని స్పష్టం చేశారు. వాటన్నిటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు. ఎన్నికల అధికారులుగా రాంచందర్, రాంరెడ్డి, సత్యారెడ్డి లు వ్యవహరించారు.

# ప్రైవేటు ఉద్యోగ, కార్మికులకు అండగా ఉంటాం: పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి :** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్యాలయంలో తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములుతో కలిసి ఆరెకపూడి గాంధీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో పని చేస్తున్న ప్రైవేటు ఉద్యోగుల మరియు కార్మికుల సంక్షేమం కోసం గత 15 సంవత్సరాల నుంచి కృషి చేస్తున్న తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర కమిటీ 2025 డైరీని అవిష్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియచేసారు. ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ప్రైవేటు ఉద్యోగులు, ప్రైవేటు టీచర్లు, ఐటిలో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, మీకు ఏ చిన్న సమస్య ఎదురైన తప్పకుండా పరిష్కరిస్తామని చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు , సంఘం ఐటి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కట్ట రవికుమార్ గుప్తా, మీడియా విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర యాకయ్య , ప్రైవేట్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పి వై రమేష్, మున్సిపల్ కార్మికుల విభాగం అధ్యక్షులు గ్యార శ్రీనివాస్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రావణి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పుష్ప మన్యం, మరియు నాయకులు సంజీవరెడ్డి, నాయినేని చంద్రకాంతరావు ,అంబాల మహేష్ కుమార్ గౌడ్, విటల్ ముదిరాజ్ , లింగయ్య రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ ముదిరాజ్ , ఆనందరావు ,అంజలితదితరులు పాల్గొన్నారు.



# జాతరెల్లి పోదామే జాతరో జాతర..!

● మొగిలి గిద్దలో బండ్ల జాతర ● ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నాయకత్వంలో శ్రీ భవాని సమేత రామలింగేశ్వర స్వామి బండ్ల జాతర





జాతరెల్లి పోదామే జాతర జాతర అంటూ పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి నాయకత్వంలో మొగలిగిద్ద గ్రామంలో అంగరంగ వైభవంగా జాతర సాగింది. బీఆర్ఎస్ గ్రామ యువ నాయకుడు గుట్ట రాజు ఆధ్వర్యంలో జరిగిన బండ్ల జాతర కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బండ్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ్లను అధిష్టించి దేవాలయం చుట్టూ చెక్కర్లు కొట్టారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి వెంట అభిమానులు గ్రామస్తులు భక్తులు కేరింతలు కొట్టారు. గ్రామ నాయకుడు గుట్ట రాజు ఆధరణ జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి ఘనస్వాగతం లభించింది. శాలువా పూలమాలలతో ఆయనను ప్రత్యేకంగా సన్మానించారు శ్రీ భవాని సమేత రామలింగేశ్వర స్వామి కరుణాకటాక్షాలను పొందేందుకు ఆయనకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు చల్లగా ఉండాలని నవీన్ కుమార్ రెడ్డి అమ్మవారిని ప్రార్థించారు. గొప్ప కార్యక్రమాల్లో తనను భాగస్వామిగా చేసినందుకు తాను ఎంతగానో ఈ గ్రామానికి రుణపడి ఉండాలని భవిష్యత్తులో ఈ గ్రామానికి ఎన్నో మంచి అభివృద్ధి పనులు చేస్తానని నవీన్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.గుట్ట రాజ్ అనుమరి రాజు రాధాకృష్ణ డాక్టర్ అంజయ్య రమేష్ కిరణ్ శరత్ అంజయ్య టిల్లు అంజనేయులు కర్ణాకర్ మల్లేష్ భరత్ సురేష్ ఉమా మహేష్ నవీన్ పాండు మహేష్ రాజు ఆటో సురేష్ కార్తీక్ అరుణ్ జాంగిర్ ఆదర్శ్ నక్క సాయి ప్రశాంత్ విజయ్ రవికుమార్ పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యుల పై అసందర్భ వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదు: మాజీ ఎమ్మెల్యే హెచ్చరిక



తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి): గౌతమ్ యూరాలజీ,కిడ్నీ సెంటర్ నిర్మాణం గురించి అసత్యాలు, ప్రగల్భాలు పలకటం తగదని నా కొడుకు తాగుబోతు కాదు, తిరుగుబోతు కాదు , అమ్మాయిలను ట్రాప్ చేసే వ్యక్తి కాదు అంటూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.ఆదివారం మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ నా కొడుకు ప్రభ మీద నాకు నమ్మకం ఉంది కానీ నీకు ఆ అదృష్టం లేదు రామకృష్ణా రెడ్డి అని విమర్శించారు.మా కుటుంబ సభ్యుల పై అసందర్భం వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు.హాస్పిటల్ నిర్మాణానికి 10 కోట్లు బ్యాంకు రుణం తీసుకున్న నా కుమారుడికి చెందిన రాజమండ్రి లో ఉన్న గౌతమ్ యూరాలజీ %౦% కిడ్నీ సెంటర్ ని గ్రాంట్ సంస్థ నిర్మించి ఇచ్చారని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేసిన ఆరోపణలను మాజీ ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు.నాకు అక్రమ సంపాదనలు అవసరం లేదని మా నాన్నగారి కాలం నుండి మేము అనపర్తి ప్రాంతంలో ఆదాయ పన్నులు కడుతున్నామని తెలిపారు.నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుటుంబంలా మాకు సారా వ్యాపారాలు చెయ్యటం తెలియదని మేము మా కష్టాన్ని,తెలివిని నమ్ముకున్నాం అని పేర్కొన్నారు.అడ్డదారులలో సంపాదన, అవినీతి చెయ్యటం అన్నది మీకు, మీ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య అని మాజీ ఎమ్మెల్యే ఎద్దేవా చేసారు. మాకు ఆర్థికపరపతి, విలువ ఉంది కాబట్టే బ్యాంకులు మాకు రుణాలు ఇస్తున్నాయని అన్నారు.ఎంత పెద్ద ఆసుపత్రి నిర్మించుకుంటే మీకేంటి బాధని ఆగ్రహం వ్యక్తంచేశారు.నాపైన, నా కుటుంబ సభ్యులపై అసత్య ఆరోపణలు,వ్యక్తిగత విమర్శలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. రామకృష్ణారెడ్డి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని మా కుటుంబ సభ్యులను టార్గెట్ చేస్తే వాళ్లకి ఒక కుటుంబం ఉంది అనే సంగతి మర్చిపోవద్దని మాజీ ఎమ్మెల్యే సత్తి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

# పల్లె దవాఖాన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేచే మొక్క నాటించిన వన ప్రేమికుడు

నెక్కొండ ఏప్రిల్ 13: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పల్లె ధవాఖాన సెంటర్ ను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. తదనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్గొండ సమ్మయ్య పల్లె దవఖాన ఆవరణలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి చే నేరేడు పండ్ల మొక్క నాటడం జరిగింది. జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్ రావు, అలంకాని పేట మెడికల్ ఆఫీసర్ అర్చన. డాక్టర్ అఖిల్ స్పెషల్ ఆఫీసర్ రాజ్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ,హెల్త్ అసిస్టెంట్ శోభన్ బాబు, నర్సంపేట పిఏసిఎస్ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, గ్రామ మాజీ సర్పంచ్ కొత్తపెల్లి రత్నం,వేముల గిరి,ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# నేను పార్టీ మారడం లేదు

● అవాస్తవ ప్రచారాలను ఖండిస్తున్నాను, నాపై కావాలనే కొంతమంది ఇలాంటి రాతలు రాపిస్తున్నారు ● తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాను మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నేమురుగొమ్ముల ప్రవీణ్ రావు



పెద్దవంగర ఏప్రిల్ 13: నేను పార్టీ మారుతున్నానంటూ సోషల్ మీడియా ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం, కావాలని చేసిన దుష్ప్రచారం అని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నేమురుగొమ్ముల ప్రవీణ్ రావు తీవ్రంగా ఖండించారు.తాజాగా ప్రతిపక్ష పార్టీలు కొంత మంది తనపై అసత్య ప్రచారానికి పాల్పడుతున్న విషయాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు, నేను పార్టీ మారే ప్రసక్తే లేదు. నన్ను తప్పుదారి పట్టించాలన్న కుట్రలతోనే కొందరు వ్యక్తిగత దూషణలు, తప్పుడు వార్తలు పుట్టించేస్తున్నారు. అలాంటి వారిపై త్వరలోనే ప్రజలు తీర్పు ఇస్తారు, అని చెప్పారు.పార్టీలో నాకు నాయకత్వం ఇచ్చిన పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి పట్ల నాకు గల విశ్వాసం అచంచలమైనది. వారి నాయకత్వంలోనే పార్టీ బలోపేతానికి, అభివృద్ధికి నిబద్ధంగా పనిచేస్తున్నాను. నా ప్రాధాన్యత పార్టీ, నాయకత్వం, ప్రజల అభివృద్ధే – అధికారానికి కాదు అని స్పష్టం చేశారు.తనపై వచ్చిన వార్తలు తప్పుడు కథనాలే అని పేర్కొంటూ, అవిశ్వాస వాతావరణాన్ని సృష్టించాలనే దురుద్దేశంతో కొందరు వ్యక్తులు ఇలాంటి వార్తలు సృష్టిస్తున్నారు. అలాంటి వారిని ప్రజలు అర్థం చేసుకుంటారు. వారి కుట్రలకు తగిన గుణపాఠం చెప్పేందుకు నేను సిద్ధంగా ఉన్నాను అని హెచ్చరించారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం నేనూ నా వంతు బాధ్యతగా కాంగ్రెస్ పార్టీ లో పని చేస్తాను. పార్టీ పట్ల నాకు గల విధేయతను ఎవరూ తక్కువ చేయలేరు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసుకోను అంటూ తన స్పష్టమైన స్థానం వెల్లడించారు.

# నాణ్యమైన విద్యను అందిస్తే పూర్తి సహకారం అందిస్తాం

● అత్యాధునిక ఏఐ టెక్నాలజీతో నాణ్యమైన విద్య అందించండి
● ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే





షాద్ నగర్, ఏప్రిల్ 13: షాద్ నగర్ లో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ 182వ శాఖను షాద్ నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే అందుబాటులో ఉన్న టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని కోరారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విద్యను అందిస్తే పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్, షాద్ నగర్ శాఖ మేనేజర్ సచిన్, ప్రిన్సిపల్ వెంకట రమణ, అకడమిక్ అడ్వైసర్ ఇమ్రాన్, కొందుర్గ్ మండల అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, బాలరాజు గౌడ్, పురుషోత్తం రెడ్డి, బచ్చలి నరేష్, మధురాపూర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హనుమకొండ, ఏప్రిల్ 13 : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ రామారం ప్రాంతానికి చెందిన అటికం ఎర్రగట్టు ఇటీవల గుండెపోటుతో మృతిచెం దగా.., ఈ విషయం తెలుసుకొని, ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



గావ్ చలో బస్తీ చలో అనే కార్యక్రమంలో తెలుగు వెలుగు.. (ఏర్గట్ల ) నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని ఈరోజు అంబేద్కర్ విగ్రహాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుభ్రం చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు ఏలేటి నారాయణరెడ్డి ఉపాధ్యక్షులు ఘనశ్యామ్ ప్రధాన కార్యదర్శి బద్దం సురేష్ రెడ్డి మరియు గంగేశ్వర్, భూమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# బాపనమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే



తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి): ఎంతో ప్రఖ్యాతిగాంచిన అనపర్తి గ్రామ దేవత బాపనమ్మ తల్లి 136 వ తీర్థ మహోత్సవ సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వేర్వేరుగా దర్శించుకున్నారు.చంటి బిడ్డలను చల్లగా చూసే తల్లిగా ప్రసిద్ధిగాంచిన బాపనమ్మ తల్లి జాతర మహోత్సవం పురస్కరించుకుని శనివారం రాత్రి ఆనవాయితీ ప్రకారం చిన్నారుల తల్లి తండ్రులు పిల్లలతో అమ్మవారికి మొక్కుబడులు కానుకలు వేయించి అమ్మవారు తమ బిడ్డలను చల్లగా చూడాలని బాపనమ్మ తల్లిని కోరుకున్నారు.భక్తులు క్యూలో నిలబడి భక్తిశ్రద్ధలతో అమ్మ వారిని దర్శించుకుని అమ్మ వారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# "పిఏసి" కమిటీలో జిల్లాకి ప్రాధాన్యత పట్ల సబ్బెళ్ల హర్షం

తెలుగు-వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి): మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ కమిటీ (పి.ఏ.సి ) నియామకంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం పట్ల పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం కృష్ణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ సిపి అత్యున్నతమైన కమిటీ పిఏసి అని ఈ కమిటీలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు, మాజీ మంత్రి సీనియర్ నాయకులు ముద్రగడ పద్మనాభం కు స్థానం కల్పించడం హర్షించదగ్గ విషయమని ఈ నియామకాలు పార్టీ నాయకులను కార్యకర్తలను మరింత ఉత్సాహపరిస్తుందని కృష్ణారెడ్డి తెలిపారు. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడిగా కొత్తపేట మాజీ శాసనసభ్యులు,మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ చిర్ల జగ్గిరెడ్డిని నియమించడం పట్ల కూడా కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సామాజిక వర్గ సమతుల్యతతో చేపట్టిన ఈ నియామకాలు పార్టీ ప్రతిష్టకు మరింత దోహదం చేస్తాయని ఈ నియామకాలు చేపట్టిన పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు పదవులు పొందిన నేతలకు కృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం, 14 ఏప్రిల్ 2025



# బిఆర్ఎస్ 10 ఏళ్లలో ఏం సాధించారని రజోత్సవాలు!

**• 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి**

**హనుమకొండ, ఏప్రిల్ 13 :** గత 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మీరు ఏమి సాధించారని, ఏమి చేశారని ఈనెల 27న బిఆర్ఎస్ రజోత్సవాలు నిర్వహిస్తున్నారని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 10 సంవత్సరాలు ఒక దొరల పాలన చేసి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఏమి ఉద్ధరించారని ఇలాంటి సభలు, సంబరాలు చేస్తున్నారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీలకు ఏం న్యాయం చేశారని జరుపుకుంటున్నారని, మీ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో.. ఎస్సీలకు మూడెకరాలు భూమి ఇచ్చారా? ఎస్సీ అభ్యర్థిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తానన్నారు చేశారా..?, ముస్లింలకు 12% రిజర్వేషన్ కల్పిస్తామన్నారు మరి కల్పించారా..? అని ప్రశ్నించారు. ఎస్సీలకు దళిత బంధు, బీసీలకు బీసీ బందు ఎంతమందికి ఇచ్చారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడానికి ఎంతో మంది విద్యార్థులు, మేధావులు, కవులు, కళాకారులు ఎంతోమంది తమ ఆత్మ బలిదానాలు ఇస్తే ఆ కుటుంబాలను మీరు ఆదుకున్నారా..? అని ప్రశ్నించారు. మీ పరిపాలన అంత కుటుంబ పరిపాలన




అని,కొడుకు కేటీఆర్ కు మంత్రి పదవి, బిడ్డ కవితకు ఎంపీ పదవి, అల్లుడికి మంత్రి పదవి, ఇక మీకు ముఖ్యమంత్రి పదవి ఇలా కుటుంబ పాలన అయిందే తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో మహిళలకు మంత్రి పదవి ఇచ్చారా? భూముల అక్రమాలు, ఇసుక దందా, లిక్కర్ దందా మరి చెప్పుకుంటే పోతే ఎన్నో అక్రమాలు ఎన్నో అవినీతులు పాల్పడ్డారని ఆరోపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో డ్యాముల పేర్లతో రిడిజన్ పేర్లతో ఎన్నో అక్రమాలు పాలు పడ్డదని, టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ నుండి పోటీ చేసిన ఎమ్మెల్యేల అఫ్డేవెట్ లో మీరు చూపించిన ఆస్తులు ఏంటి.., మీరు గెలిచాక 10 సంవత్సరాలు పాలించిన తర్వాత మీ ఆస్తులు ఎంతో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఎంతోమంది విద్యార్థులు తమ ఆత్మ బలిదానాలు చేశారు. ఈ రాష్ట్రం ఏర్పాటు కోసం శ్రీకాంత్ చారి పోలీస్ కిష్టప్ప ఇలా చెప్పుకుంటూ పోతే 2000 మంది ఆత్మ బలిదానాలు ఇచ్చారని, ఇంకా ఎవరిని బలిపశువు చేద్దామని, మీ గారడీ మాటలు మీ గారడి పాటలు వినడానికి నమ్మడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరని, తెలంగాణ ప్రజలు మీ 10 సంవత్సరాల పరిపాలనను చూసి, విసుగు చెంది కాంగ్రెస్ పార్టీని పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చూసి ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు సలహాలు సూచనలు తెలంగాణ ప్రభుత్వాన్ని అడుగుతున్నాయని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి మీరు చేసిన మోసం ఇంకా పల్లెల్లో మరవలేక పోతున్నారని, కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు సస్య శ్యామలంగా ఉన్నారని, ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీలకు తోడుగా అండ గా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇంకా 20 సంవత్సరాలు దాకా తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని, ఇది అక్షర సత్యమని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ-రజాలి పేర్కొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదం గొప్ప నినాదం..

**• రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే... రాజ్యాంగం మనల్ని కాపాడుతుంది • రాజ్యాంగ పరిరక్షణ కోసం మనందరం కలిసి పోరాడాలి..**

**హనుమకొండ, ఏప్రిల్ 13 :** బాపును గౌరవించుకోవాలి, అంబేద్కర్ ను గౌరవించుకోవాలి, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంక హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగం పరిరక్షణ యాత్రలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ స్టేట్ కో- ఆర్డినేటర్ పులి అనిల్ కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ డివిజన్ కో- ఆర్డినేటర్ తోట పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం గొప్ప నినాదామని అన్నారు. దేశానికి అహింసా మార్గంలో స్వాతంత్రం తీసుకువచ్చిన బాపు ను మర్చిపోతున్నారని, దేశంలో ప్రస్తుతం గాడ్సేల పాలన సాగుతోందని ఇది దేశానికి చాలా ప్రమాదామని తెలిపారు. బాపు గురించి, ఆయన ఔన్నత్యం గురించి భావితరాలకు తెలపాల్సిన అవసరం ఉందని






వెల్లడించారు. అలాగే దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి మన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారని ఆయనను అన్ని దేశాలు ప్రపంచ మేధావిగా అభివర్ణిస్తుంటే బీజేపీ వాళ్ళు దాన్ని అంగీకరించడం లేదని ఆరోపించారు. ఎందుకంటే వాళ్లకు కులం అడ్డువస్తుందని అందుకే వాళ్ళు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. అంబేద్కర్ గారు రాజ్యాంగం ద్వారా అందించిన హక్కులు, రిజర్వేషన్లు కల్పించకపోతే దేశం ఏనాడో చీలిపోయేదని తెలిపారు. రాజ్యాంగం పైన దాడి జరుగుతోందని, రాజ్యాంగంలో మార్పులు చేయాలని, రాజ్యాంగాన్ని మొత్తమే మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇది చాలా ప్రమాదమని రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం మనందరం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతీ ఒక కాంగ్రెస్ కార్యకర్త



సమన్వయంతో కలసి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల డివిజన్ స్థాయి నాయకులు, మహిళలు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల్ కమీషన్ సిఫార్సుల ప్రకారం దేశవ్యాప్తంగా బీసీ కుల జన గణన చేపట్టాలి

**• బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు**

**హనుమకొండ, ఏప్రిల్ 13 :**మండల్ కమీషన్ సిఫార్సుల మేరకు దేశజానాభా లెక్కలతో పాటు కుల జనాభా లెక్కలు కలిపి తీయాలనీ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. వరంగల్ పోచం మైదాన్ లోని రైసింగ్ సన్ హైస్కూల్ లో వలబోజు వెంకన్న అధ్యక్షతన జరిగిన బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లాస్థాయి రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామితో పాటు ముఖ్య అతిథిగా పాల్గొన్న టి వెంకట్ రాములు తొలుత బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వెంకట్ రాములు మాట్లాడుతూ.. 1918 ఆగస్టు 25న ఉత్తర బీహార్ లో యాదవ కులంలో భూస్వామ్య కుటుంబంలో జన్మించిన బిందేశ్వరి ప్రసాద్ మండల్ ఉన్నత చదువు చదివి బీహార్ రాష్ట్రానికి తొలి బీసీ ముఖ్యమంత్రిగా పనిచేసిన బిపి మండల్ కేంద్ర మంత్రివర్గంలో కూడా పనిచేయడమే కాకుండా బీసీల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశాడని అన్నారు. 1978లో నాటి జనతా ప్రభుత్వం బీసీల సామాజిక ఆర్థిక రాజకీయ స్థితిగతులపై బీపీ మండల్ అధ్యక్షతన కమిషన్ వేయగా దేశవ్యాప్తంగా పర్యటించిన మండల కమిషన్ 1980లో కేంద్ర ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం జరపబోయే జనాభా లెక్కల తో పాటు బీసీ కులగనన కూడా చేసి బీసీల వాటా ప్రకారం వారికి రిజర్వేషన్లు కల్పించాలని, అప్పటివరకు 27% రిజర్వేషన్లు ఇవ్వాలని ఆ నివేదికలో సిఫారసు చేయటం జరిగిందన్నారు. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాలతో నాటి జనతా ప్రభుత్వం పడిపోయి ఇందిరాగాంధీ ప్రభుత్వం వచ్చింది ఆ ప్రభుత్వం మండల్ కమిషన్ సిఫారసులను పక్కకు పెట్టింది. 1982 ఏప్రిల్ 13న బీపీ మండల్ మరణించడం జరిగిందన్నారు.1990లో జనతాదళ్ ఆధ్వర్యంలోని వీపీ సింగ్ ప్రభుత్వం ఈ మండల కమిషన్ సిఫారసులను అమలు



చేయడానికి ప్రకటించగానే బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకూడదనీ బిజెపి దాని అనుబంధ సంఘాలు రోడ్లపైకి వచ్చి బీసీలకు వ్యతిరేకంగా ఆందోళన చేయడమే కాకుండా, కమండల్ నినాదం ముందు పెట్టి రామజన్మభూమి పేరుతో రథయాత్ర చేస్తూ బీసీలను మభ్యపెట్టా రు. అయినప్పటికీ అగ్రకులంలో జన్మించిన రాజ కుటుంబీకుడైన వీపీ సింగ్ బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి తన అధికారం వదులుకోవడానికి అయినా సిద్ధపడ్డాడు అన్నారు. నేడు అగ్రవర్ణాల పేదల పేరుతో పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకువచ్చి అగ్రవర్ణాలకు మాత్రమే ప్రతినిధిగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుంది.మరో పక్క బీసీననీ చెప్పుకుంటున్న మోడీ బీసీల కుల జన గణన చేయననీ అంటున్నాడంటే మోడీ బిజెపి ఆర్ఎస్ ఎస్ లు బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నా అనడానికి ఇదే నిదర్శ నం అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వంలో ఇప్పటివరకు బీసీ మంత్రిత్వ శాఖ లేకుండా చేశారన్నారు. బీపీ మండల్ కమిషన్ సిఫారసుల ప్రకారం ఆనాటికే బీసీలు 52% ఉన్నారన్నారు. నేడు కులజన గనణ చేపడితే బీసీల సంఖ్య 60 శాతం వరకు ఉంటుందన్నారు. కరోనా కారణంగా వాయిదా పడ్డ జనాభా లెక్కలను 2025లో చేస్తామంటున్న మోడీ కేంద్ర ప్రభుత్వం కుల జనగణన చేపట్టాలన్నారు ఎందుకోసం బీసీలంతా కులాలకు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచి దేశవ్యాప్త కుల జన గణన చేపట్టే అంతవరకు ఉద్యమించడం ఒక్కటే మార్గం అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇవ్వడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన చట్టాన్ని గవర్నర్ వెంటనే కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలన్నారు ఈ చట్టాన్ని సిఫారసు చేయకుండా ఫైల్ తన దగ్గరే పెట్టుకోవడం అంటే బీసీలకు ద్రోహం చేయడమే అవుతు ందన్నారు ఈ వారంలోగా గవర్నర్ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర అసెంబ్లీ చేసిన చట్టం ప్రతులను కేంద్ర ప్రభుత్వానికి పంపిం చకపోతే బీసీలు అంతా ఆందోళన బాట పట్టక తప్పదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చట్టంతో పాటు దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం కుల జన గణన చేసేంతవరకు బీసీల వాటా బీసీలకు ఇచ్చేంతవరకు బీసీ లందరూ బిజెపి ఎమ్మెల్యేలపైనా ఎంపీలపైనా జిల్లా అధ్యక్షుల మీదా ఒత్తిడి పెంచడం ఒక్కటే బిసిల ముందున్న కర్తవ్యం అన్నారు ఈ సమావేశంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ బీసీలకు అర్థమయ్యే విధంగా మండల గ్రామ కేంద్రాలలో కూడా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి కమిటీలు వేయాలని సూచించారు చీకటి ప్రకాష్ నల్ల తీగల కుమార్ మౌటం కుమారస్వామి రజని చంద్రశేఖర్ పరికరాల రమేష్ మార్క్ తదితరులు పాల్గొన్నారు.

## టీవీ9 సీనియర్ కరస్పాండెంట్ గాండ్ల సంపత్‌కు ఉగాది పురస్కారం..









**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్13:** తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతీ ఏటా ఇచ్చే ఉత్తమ జర్నలిస్ట్ ఉగాది పురస్కారానికి టీవీ9 కరీంనగర్ సీనియర్ కరస్పాండెంట్ జి. సంపత్ కుమార్ ఎంపికయ్యారు. నిరంతరం అలర్ట్ గా ఉంటూ, పారదర్శకమైన వార్తాస్రవంతితో ప్రజలకు, ప్రభుత్వానికీ మధ్య వారధిగా ఉంటూ కచ్చితమైన సమాచారాన్నందిస్తున్న సంపత్ కుమార్ గత 18 ఏళ్లుగా చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం ప్రకటించారు. 2024-25 సంవత్సరానికిగాను ఉత్తమ జర్నలిస్టుగా విజయవాడ వేదికగా పురస్కారాన్నీ సంపత్ కుమార్ కు ప్రకటించారు. శ్రేయోభి లాషులు, వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయ కులు ఈ సందర్భంగా సంపత్ కు అభినందనలు తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హనుమకొండ, ఏప్రిల్ 13:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పలివేల్పుల గ్రామానికి చెందిన గదారబోయిన రాజు (రైతు రాజు) తల్లిదండ్రులు గదారబోయిన చిత్తయ్య - ఈరమ్మ జ్ఞాపకార్థం పల్లివేల్పుల క్రాస్ రోడ్ నందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరును ఆశీర్వదించిన పిఎసిఎస్ చైర్మన్ మారం రాము

**నెక్కొండ ఏప్రిల్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన వడ్డే వెంకన్న-జయ, దంపతుల కుమార్తె, ఎర్ర సాంబయ్య-నాగమణి దంపతుల కుమారుడి, వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. మారం రాము, ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, చిన్న కొర్పోల్ మాజీ సర్పంచ్ కర్ర వెంకట్ రెడ్డి, తాళ్లూరి నరసింహస్వామి, గరికపాటి శ్రీనివాస్, ఈదునూరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హనుమకొండ, ఏప్రిల్ 13 :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ రామారం ప్రాంతానికి చెందిన అటికం ఎర్రగట్టు ఇటీవల గుండెపోటుతో మృతిచెం దగా.., ఈ విషయం తెలుసుకొని, ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాంహుస్సేన్





**హనుమకొండ, ఏప్రిల్ 13 :**వేలేరు గ్రామానికి చెందిన "సంగం నరేష్ మృతి చెందగా.., ఈ విషయం తెలుసుకొని, ఆదివారం వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ వారి నివాసానికి వెళ్లి నరేష్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. నరేష్ కుటుంబానికి అండగా ఉంటామని సద్దాం హుస్సేన్ భరోసా కల్పించారు. ఆయన వెంట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అక్కల ప్రశాంత్, కూరపాటి శ్రీకాంత్, సాయి, సంపత్, ముదిరాజ్ కుల సంఘ పెద్దలు ఉన్నారు.

## ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం

**- 2025-06. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**చిట్యాల, ఏప్రిల్ 13:** చిట్యాల మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణం 2025-2026. విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హెూదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది. రెండు దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహదర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే ఆలోచన కలిగిందన్నారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి. వచ్చిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చింతల మహేందర్, మురహరి భానుచందర్, ఎండి నూర్జహాన్, జంగాపల్లి లక్ష్మి మిత్ర బృందం పాల్గొన్నారు.



# కేటిఆర్ నీ అహంకార మాటలు మానుకో...

- మీపార్టీకి బీసీబిడ్డనో,దళితబిడ్డనో అధ్యక్షుడిని చేయగలరా?
- చేసింది చాలక ఇంకా కాళేశ్వరం ప్రాజెక్టును సమర్థించుకుంటారా.
- ప్రజాపాలన చూసి ఓర్వలేక బురుదజల్లే ప్రయత్నం.
- కేటిఆర్ పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్.




**కరీంనగర్,ఏప్రిల్13:** బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటిఆర్ అహంకార పూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ సన్నాహక సమావేశాల పేరుతో కాంగ్రెస్ పార్టీ పై మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మరియు మా పిసిసి అధ్యక్షుడి పై అహంకారంగా మాట్లాడుతున్న కేటిఆర్ కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్పతనాన్ని చూసి నేర్చుకోవాలని హితవు పలికారు.ఏఐసిసి అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే ను ఓటు ద్వారా ఎన్నుకున్నామని పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించుకున్నామని బిఆర్ఎస్ లో అధ్యక్షుడు కార్యనిర్వాహక అధ్యక్షుడు తండ్రి కొడుకులే అని నిన్న మీడియా సమావేశంలో ఒకవైపు కొప్పుల ఈశ్వర్ ఇంకొక వైపు గంగుల కమలాకర్ కూర్చున్నారని వారిలో ఒక్కరికైనా అధ్యక్ష లేదా కార్యనిర్వాక అధ్యక్ష పదవి ఇవ్వచ్చుగదా అని నరేందర్ రెడ్డి అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక్క పిల్లర్ కు చిన్న పర్రె మాత్రమే వచ్చిందని సమర్థించుకోవడానికి సిగ్గనిపిస్తాలేదా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.అది ఏ విధంగా క్రుంగింది ఎన్ని పిల్లర్లు పగిలినయో ప్రజలందరికీ తెలుసన్నారు.మూసి రివర్ ను పదకొండు వందల కోట్లతో శుద్ధి చేయొచ్చు అని అని అనడం విడ్డూరంగా ఉందన్నారు.కేటిఆర్ అహంకార మాటలు మానుకోకపోతే బుద్ధి చెప్పే రోజు వస్తుందని నరేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో శ్రవణ్ నాయక్,దన్న సింగ్,రవీందర్ గౌడ్,కుర్ర పోచయ్య, తమ్మడి ఎజ్రా,మాసుం ఖాన్,మహమ్మద్ భారీ,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ, ఏప్రిల్ 13:**దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించే అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ వారోత్సవాల గురించి హనుమకొండ జిల్లా అగ్నిమాపక అధికారి కొండం జయపాల్ రెడ్డి మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ వారోత్సవాల మొదటి రోజైన ఏప్రిల్ 14వ తేదీన దేశంలోని అగ్నిమాపక సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాలోని స్కూళ్లు, కాలేజీలు, పెట్రోల్ బంకులు, సినిమా హాళ్లు, కోల్డ్ స్టోరేజీలు, పరిశ్రమలు, మొదలైన వాటిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు, ఆస్తి ప్రాణ నష్టం సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యాజమాన్యాలకు, విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు హనుమకొండలోని అగ్నిమాపక కేంద్రం 8712699304, 8712699305, పరకాల అగ్నిమాపక కేంద్రం 8712699306, 8712699307 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. అగ్ని ప్రమాద సమాచారం త్వరగా తెలియజేస్తే ప్రమాద నష్టం ఎక్కువగా జరగకుండా చూడవచ్చునని ప్రజలకు సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర అధికారులు ఎల్. దయాకర్, వి. భద్రయ్య, హనుమకొండ పరకాల అగ్నిమాపక కేంద్రాల ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

- గురువులను సన్మానించిన విద్యార్థులు..



**రామడుగు, ఏప్రిల్ 13 :** ఒకటి కాదు రెండు కాదుఏకంగా17ఏళ్లకు వారు చదువుకున్న చిన్నప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకునడం కోసం ఒకేవేదికపై కలిశారు..రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని చైతన్య పాఠశాల2007-08 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన విద్యార్థులు కొత్తపల్లి మండలం రేకుర్తి లోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో అపూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ కాసారం ఆనంద్ కుమార్ కరస్పాండెంట్ సంకిటి తిరుపతిరెడ్డి జలపతి హాజరయ్యారు.అనంతరం ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ జీవనశైలిని అనుభవాలను ఒక్కొక్కటిని గురువుల ముందు ఉంచారు. చిన్ననాడు పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను మిత్ర సంఘం నెమరు వేసుకున్నారు. భవిష్యత్తులో మిత్రులలో ఎవరికైనా ఏ ఆపద వచ్చినా తోటి మిత్రులందరూ కష్ట నష్టాలను పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను విద్యార్థుల బృందంశాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు...





**కరీంనగర్,ఏప్రిల్13:** దివంగత మాజీ శాసనసభ స్పీకర్ శ్రీ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని శ్రీపాదరావు విగ్రహం వద్ద ఘనంగా జరిగినాయి. మొదట జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి మరియు నగరంలోని శ్రీపాద రావు విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ తో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి పలువురు నాయకులు మాట్లాడుతూ,అజాతశత్రువుగా పేరుపొందిన శ్రీపాదరావు మన నుండి దూరమైనటువంటి రోజు ఈ రోజు అని శ్రీపాదరావు చరిత్ర నేటి యువతకు ఆదర్శమని అన్నారు ఎంతఎదిగిన అంతా ఒదిగి ఉండాలనే అటువంటి గొప్ప లక్షణాలు పుణికి పుచ్చుకున్నటువంటి వ్యక్తి శ్రీపాద రావు, శ్రీపాద రావు మరణంతో మొదటిసారిగా తప్పు చేశామని భావన మావోయిస్టులలో కలిగించిందని, శ్రీపాద రావు సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి శాసనసభ స్పీకర్ గా పలు పదవులు చేపట్టి పదవులకు వన్నెతెచ్చినారని, వారి మరణానంతరం తనయుడైన దుద్దిల్ల శ్రీధర్ బాబు వారి అడుగుజాడల్లో నడుస్తూ పలువురి మన్నలను పొందుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమాలలో నాయకులు ఎండి తాజ్, బానోతు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మల్లికార్జున రాజేందర్, ఆకుల నరసయ్య,కోడూరి రవీందర్ గౌడ్, ముల్కల ప్రవీణ్, కామ్రెడ్డి రాంరెడ్డి,కర్ర రాజశేఖర్,కమరుద్దీన్,దన్నా సింగ్, బషీరుద్దీన్,మాసూమ్, కుర్ర పోచయ్య, హస్తపురం తిరుమల,సుదర్శన్,హస్త పురం రమేష్,బత్తుల రాజకుమార్,వంగల విద్యాసాగర్,నాగుల సతీష్, కల్వల రామచందర్, లాయిక్, మాదాసు శ్రీనివాస్,చింతల కిషన్,మూల జయపాల్, దండి రవీందర్, అబ్దుల్ బారి,గాలి అనిల్,జ్యోతి రెడ్డి,ములకల కవిత యెనా,నెల్లి నరేష్, షబానా మహమ్మద్,జీడి రమేష్,రాచర్ల పద్మ,సికిందర్, యనమల మంజుల, గంగుల దిలీప్,పెద్ది గారీ తిరుపతి, కుంభాల రాజకుమార్,ఎజ్రా, కొల గాని అనిల్,కరీం,ఇమామ్,లక్కిరెడ్డి కిరణ్,జీలకర్ర రమేష్,కట్టెకోల ప్రభాకర్,స్వప్న శ్రీ,పర్వత మల్లేశం,శ్రీరాముల రమేష్,ఇమ్రాన్, అక్బర్ పాల్గొన్నారు.

## డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు





**హనుమకొండ, ఏప్రిల్ 13:** భారత రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆదివారం గీసుకొండ మండల కేంద్రంలో కీర్తిశేషులు తుప్పరి సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు తుప్పరి ప్రకాష్ ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహానికి ఎమ్మెల్యే నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సహకరించిన కుటుంబానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు, కష్టపడ్డ ప్రతి వ్యక్తికి పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ గారు ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు. దళితులందరూ మద్యం మాంసాలకు దూరంగా ఉండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దీక్షను తీసుకొని, మంచి మార్గంలో నడుస్తూ ఆయన చేసిన సేవలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నాయకులు పులి అనిల్ కుమార్, దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మహనీయుల జయంతిపై కవ్వంపెల్లి చిన్నచూపు

● మాల జాతీయ నాయకులు బోలు మల్ల సదానందం

**కరీంనగర్,ఏప్రిల్13:** గతంలో కరీంనగర్ జిల్లాలో బాబు జగ్జీవన్ రావు జయంతివేడుకలు గాని,బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు గాని ఒక నెల రోజుల ముందు నుంచే సందడి నెలకొనేది. మాల మరియు మాదిగ ఉప కులాలు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కూర్చొని ఒకటికి నాలుగు సార్లు సమీక్షలు చేసుకొని కమిటీలు వేయుటకు ఇరు పక్షాల అంగీకారంతో గత చైర్మన్ అయినటువంటి గంగుల కమలాకర్ దగ్గరికి వెళ్లి కమిటీ పేపర్లు చూపించి అప్రూవల్ చేసుకోవడం జరిగేది. కమలాకర్ కూడా ఒకటికి నాలుగు సార్లు మమ్ముల్ని పిలిపించుకొని సమీక్షలు చేసి మా మధ్య ఏమైనా సమస్యలు ఉంటే సరిదిద్ది మా మధ్య ఏకాభిప్రాయం తీసుకువచ్చి రెండు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేవారు. కానీ ఈసారి గతంలో కంటే భిన్నంగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చైర్మన్ గా బాబు జగ్జీవన్ రావు కమిటీకి మేడిపల్లి సత్యం బాబాసాహెబ్ అంబేద్కర్ కి జయంతి కమిటీకి వ్యవహరించాలని ఒక అభిప్రాయం వచ్చింది.దాని ప్రకారంగానే బాబు జగ్జీవన్ రావు కమిటీకి డాక్టర్ సత్యనారాయణతో అప్రూవల్ చేయించి అధికారులకు అందజేయడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కమిటీకి చొప్పదండి శాసనసభ్యులు మెడిపల్లి సత్యంని అప్రూవల్ లో చేసుకొని అధికారులకు అందించడం జరిగింది. దీని ప్రకారమే బాబు జగ్జీవన్ రావు కమిటీకి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చైర్మన్ గా వ్యవహరించి ఘనంగా నిర్వహించారు. అప్పటివరకు చైర్మన్ గా వ్యవహరించినటువంటి డాక్టర్ సత్యనారాయణ సడన్గా ప్లేట్ ఫిరాయించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతికి కూడా నేనే చైర్మన్ వ్యవహరిస్తానని మాదిగ సోదరులను ఉసుగొల్పి రోజుకో రకమైనటువంటి ట్విస్టులు ఇచ్చుకుంటూ ఇరువర్గాలను అయోమయంలో నెట్టేశారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సోనియా గాంధీ కావచ్చు రాహుల్ గాంధీ కావచ్చు మల్లికార్జున కరిగే కారి కావచ్చు జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమంతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తుంటే దానికి భిన్నంగా ఇక్కడ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వ్యవహరిస్తూ ఈరోజు 13వ తేదీ వరకు కూడా ఒక్కసారి సమీక్ష చేయకపోగా కనీసం ఫోన్లో కూడా అందుబాటులో లేకపోగా ఇరు వర్గాలను తప్పుదోవ పట్టిస్తూ కాలయాపన చేసి పోస్టర్లు కరపత్రాలు మాల సంఘాలు లేకుండానే ప్రింటింగ్ చేపిచ్చి మాదిగ సోదరులతో పోస్టర్ ఆవిష్కరణ చేపించారు. ఇంతకుముందు ఒక వారం రోజుల ముందే పోస్టర్ ఆవిష్కరణ చేసి సంఘాల వారిగా ఆయా మండలాల్లో వెళ్లి పోస్టర్ ఆవిష్కరణ చేసి గ్రామాల నుంచి మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చే అనాయితీ ఉండేది. కానీ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక దురుద్దేశంతో అంబేద్కర్ జయంతిని ఫెయిల్ చేయాలని వ్యవహరిస్తున్నారు.ఇంత జరుగుతున్న పెద్దలు సీనియర్ మంత్రులు పొన్నం ప్రభాకర్ గాని శ్రీధర్ బాబు గాని జోక్యం చేసుకోకుండా చూస్తూ ఉండిపోతున్నారు. కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి కూడా ఇ విషయంలో జోక్యం చేసుకొని ఈ సమస్య ను మాలల మనోభావాలు అర్థం చేసుకోవాలనీ కోరుచున్నాయి.ఇవన్నీ గమనించి అర్థం చేసుకున్న మాల సంఘాలు ఈరోజు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కూర్చొని సమావేశమై ముక్తకంఠంతో ఖండించి మాల ప్రతినిధులు అంబేద్కర్ ని గౌరవించి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి సభ వేదిక పైకి వెళ్లకూడదని నిర్ణయించాయి. ఇప్పటికైనా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు తెలుసుకొని తన తీరు మార్చుకోవాలనీ మాల సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి

# నేటి అంబేద్కర్ విజ్ఞాన జ్యోతి యాత్ర విజయవంతం చేయండి

● వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు



**హనుమకొండ, ఏప్రిల్ 13** హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం లో నేడు(సోమవారం) జరగబోయే అంబేద్కర్ విజ్ఞాన జ్యోతి యాత్ర విజయవంతం చేయాలని వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులతో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సమీక్ష సమావేశం నిర్వహించి కార్యక్రమం విజయవంతం అయ్యేలా నాయకులకు కార్యకర్తల దగ్గర నుంచి సలహాలు సూచనలు తీసుకొని, అలాగే నాయకులకు కార్యకర్తలకు పలు సూచనలు చేసి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నేడు సాయంత్రం 03:00గం.లకు వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీఎం సెంటర్ వరకు యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ అనంతరం ఎంజీఎం సెంటర్ నుంచి హనుమకొండ డిపో క్రాస్ వద్ద ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించే అంబేద్కర్ విజ్ఞాన జ్యోతి యాత్రను అందరూ విజయవంతం చేయాలని, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, బీసీ, ఎస్సీ , ఎస్టీ, మైనారిటీ, దళిత సంఘాల నాయకులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నాగరాజు కోరారు.



# భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ పోస్టల్ యూనియన్ల నూతన కార్యవర్గం ఎన్నిక...

● ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం: బిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్..



**కరీంనగర్,ఏప్రిల్13:** భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గ్రూప్ సి, పోస్ట్‌మాన్,ఎమ్.టి.ఎస్ విభాగాలకు సంబంధించిన భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ యూనియన్ల నూతన కార్యవర్గాన్ని కరీంనగర్ ప్రధాన పోస్టాఫీస్ లో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్ మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి బిఎంఎస్ విశ్వసనీయ వేదికగా నిలుస్తుందన్నారు. ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా, నిరంతరం అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని తెలిపారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రతి ఉద్యోగి తన పనిని నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోస్టల్ సూపర్వైజర్ అసోసియేషన్ ఆర్ఆర్ కార్యదర్శి కె.వి. పవన్‌కుమార్ మాట్లాడుతూ బీఎంఎస్ లో చేరడం ఉద్యోగుల భవిష్యత్‌కు దోహదపడుతుందని, సంఘ బలమే హక్కుల సాధనకు మార్గమన్నారు. ఉద్యోగులు ఐక్యంగా నిలబడితే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని ఆయన పేర్కొన్నారు. భారతీయ పోస్టల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ గ్రూప్ సి డివిజన్ అధ్యక్షునిగా పంగ అంజయ్య, ఉపాధ్యక్షునిగా బైరి ప్రదీప్, కార్యనిర్వాహక అధ్యక్షునిగా సకినాల అనిల్‌కుమార్, కార్యదర్శిగా నాగుల ఆంజనేయులు, సహాయ కార్యదర్శులుగా పి.రమేష్, రాజమల్లు, సంఘటన కార్యదర్శిగా జంపాల సాయిక్రిష్ణ లను, భారతీయ పోస్టల్ ఎంప్లాయీస్ అసోసియేషన్-పోస్ట్ మాన్ , ఎమ్ టి ఎస్ కరీంనగర్ డివిజన్ అధ్యక్షునిగా దాడి మల్లేశం, కార్యనిర్వాహక అధ్యక్షునిగా మిట్టపల్లి సదయ్య, కార్యదర్శిగా ఓరుగంటి విష్ణువర్ధన్,సహాయ కార్యదర్శిగా చౌహన్ లఖన్, కోశాధికారిగా రేగుల రాజ్ కుమార్ లని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని బి ఎం ఎస్ జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు.

# వక్ఫ్ సవరణ ఆమెన్డ్ మెంట్ బిల్ నిరసన

● కార్యక్రమంలో ఇందిర చౌక్ నుండి ర్యాలీగా హైదరాబాద్ తరలివెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 13:** చలో హైద్రాబాద్ ట్యాంక్ బండ్ వక్ఫ్ సవరణ బిల్ ఆమెన్డ్ మెంట్ బిల్ బీజేపీ సెంట్రల్ గవర్నమెంట్ లోక్ సభ రాజ్యసభలో పాస్ చేయడానికి నిరసనగా ఈరోజు జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో ముందుగా 5 కార్ లలో తర్వాత 4 కార్లలలో మొత్తం 70 మంది కాంగ్రెస్ పార్టీ తరపున మైనారిటీ నాయకులు మధ్యాహ్నం 12 గంటలకు ముకరంపురలోని ఇందిర చౌక్ నుండి ర్యాలీ గా హైదరాబాద్ వెళ్లడం జరిగింది, హైదరాబాద్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి మిలీనియం మార్చ్ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది, ఈ కార్యమానికి వెళ్లినా వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్, పెద్దపల్లి జిల్లా చైర్మన్ ఎస్కే అక్బర్ అలీ, జగిత్యాల జిల్లా చైర్మన్ ఎండీ మన్సూర్, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు నేహాల్ అహ్మద్, లేయీక్, ఖాద్రీ, ఖమరోద్దీన్, అజీం, కె రాజ్ కుమార్, ఎండీ జమీలోద్దీన్, ఎండీ బషీర్, అబ్దుల్ బారీ, మహమ్మద్ మహేబూబ్ ఉర్ రహేమాన్, మొహమ్మద్ ఆసిఫోద్దీన్, సలీం, తదితరులు ఉన్నారు.

# ఓ అన్నా నీ అనురాగం... ఎన్నో జన్మల పుణ్యఫలం

● ఆప్యాయంగా చెల్లెమ్మలను పలకరించిన సీఎం రేవంత్ రెడ్డి

● తొర్రూరు మున్సిపాలిటీకి 50 కోట్లు నిధులు మంజూరు చేయండి

● చెల్లెమ్మలు అడుగుతే అన్నయ్య కాదంటారా.

● సానుకూలంగా స్పందించారు మా రేవంతన్న.



**తొర్రూరు ప్రతినిధి, ఏప్రిల్ 13:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని వారి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు. పాలకుర్తి సమ్మక్క సారక్కలు ఎలా ఉన్నారంటూ ఆప్యాయంగా పలకరించారు. పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్ల నిధులు మంజూరి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. తొర్రూరు పట్టణంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి టి యు ఎఫ్ ఐ డి సి నీదుల ద్వారా 50 కోట్ల మేర నిధుల కేటాయించాలని సీఎంను కోరారు. పట్టణంలోని రహదారుల విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, వీధి దీపాలు మంచినీటి సరఫరా, పార్కులు ఇతర మౌలిక అవసరాల కొరకు ఈ నిధులు అత్యవసరమని వివరించారు. వారి అభ్యర్ధన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా సహకరించనున్నట్లు హామీ ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో వరంగల్ మాజీ జెడ్పీ చైర్మన్ లక్కవత్ ధన్వంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకోయలపాడు మొట్టమొదటి ఎంబిబిఎస్ డాక్టర్ సోనియా

● గ్రామానికి వన్నెతెచ్చిన విద్యార్థిని

● ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆదర్శం

● ఎంబిబిఎస్ సీటు సాధించిన సోనియాను అభినందించిన గ్రామస్తులు





**మహబూబాబాద్, ఏప్రిల్ 13 :** సిరోల్ మండలం చిలుకోయిలపాడు గ్రామానికి చెందిన గంధం బాబు, ధనలక్ష్మిల ఏకైక కుమార్తె గంధం సోనియా మహబూ బ్నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో గ్రామం నుండి ఎంబిబిఎస్ పూర్తి చేసిన మొట్టమొదటి విద్యార్థినిగా గ్రామానికి మంచి పేరును తెచ్చింది. తల్లిదండ్రులు కూలి పని చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివించినప్పటికీ కష్టపడి చదివి ఎంబిబిఎస్ పూర్తి చేసింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని సోనియా నిరూపించింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. గంధం సోనియా గ్రామానికి సుమారు 15 కిలోమీటర్లు దూరంలో చిలుకోడు మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ వరకు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి, పాఠశాల, కళాశాల నుండి అభినందనలు పొందింది. అనంతరం జాతీయస్థాయిలో నిర్వహించిన ఎంసెట్ నీట్ పరీక్షలో ప్రతిభ ఘనపరిచి మంచి మార్కులు సాధించి, మహబాబునగర్ లోని ప్రభుత్వం మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. గ్రామీణ ప్రాంతంలో ఆడపిల్లలకు చదువు వద్దు అనుకునే తల్లిదండ్రులకు, పేద బడుగు బలహీన వర్గాల తల్లిదండ్రులకు, ఆడపిల్లలు కూడా ఉన్నత చదువు చదివి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేగలరని సోనియా నిరూపించింది. ప్రణాళిక ప్రకారం కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చునని సోనియా ద్వారానే నిరూపనయింది. ఆడపిల్లలు సోనియాను ఆదర్శంగా తీసుకొని బాగా చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని చిలుక్కోయలపాడు గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు, సోనియాను అభినందించారు.

# చిలుకోయలపాడు గ్రామంలో ఘనంగా జై బాబు జై భీమ్ జై సమీదాన్ పాదయాత్ర

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , మార్కెట్ కమిటీ చైర్మన్: కొండపల్లి కరుణాకర్ రెడ్డి, ఇస్లావత్ సుధాకర్ నాయక్



**మహబూబాబాద్, ఏప్రిల్ 13:** ఏఐసీసీ, టిపిసిసి పిలుపుమేరకు చిలుకోయిలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊడుగుల వెంకన్న ఆధ్వర్యంలో జై బాబు జై భీమ్ జై సమీదాన్ పాదయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈనెల 3 వ తేదీ నుండి ఈ యొక్క కార్యక్రమాన్ని మండల పరిధిలోని అన్ని గ్రామాలో పాదయాత్ర కొనసాగించి, చివరగా చిలుక్కోయిలపాడు గ్రామంలో ముగింపు పాదయాత్రగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీరోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జై బాబు జై భీమ్ జై సమిధన్ యొక్క విశిష్టత గురించి తెలిపారు. అనంతరం కొంతమందికి ముఖ్యమంత్రి సహాయక నిధిన చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి మరియ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమ నిర్వాహక అధ్యక్షులు కనకం బాబు, సీరోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బుడిగం లక్ష్మీనారాయణ, గోయిని వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ రమేష్ నాయక్, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, చిలుక్కోయిలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## వాయు కాలుష్య విశ్వరూపాన్నిచెప్పే తాజా రిపోర్టు



**హైదరాబాద్ :** విస్మయానికి గురి చేసే రిపోర్టు ఒకటి బయటకు వచ్చింది. వాయు కాలుష్యం గురించి తరచూ వింటూ ఉంటాం. దీని తీవ్రత గురించి తెలిసింది తక్కువన్న విషయం తాజా రిపోర్టులో పేర్కొన్న అంశాల్ని చదివినప్పుడు అర్థమవుతుంది. వాయు కాలుష్యం ఎంత అపాయకరమన్న విషయంతో పాటు.. ఇది మనిషి ఆరోగ్యం మీద ఎంతటి దారుణ ప్రభావాన్ని చూపుతుందో వెల్లడైంది. చివరకు ఈ వాయు కాలుష్యం గర్భస్థ శిశువుల్ని విడిచి పెట్టటం లేదన్న విషయాన్ని హైదరాబాద్ కు చెందిన వైద్యురాలు కంచన్ తన పరిశోధనలో గుర్తించారు. వాయుకాలుష్యం పెద్దల్ని మాత్రమే కాదు.. గర్భంలోని శిశువుల్ని కూడా విడిచిపెట్టటం లేదని.. దీని ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందన్న విషయం వెలుగు చూసింది. వాయు కాలుష్యం కారణంగా నవజాత శిశువులు అనేక అనారోగ్య సమస్యల్ని ఎదుర్కొంటున్నారని.. తల్లి గర్భం నుంచి బయటకు రాగానే ఇబ్బందులు పడుతున్నట్లుగా పేర్కొన్నారు. రిపోర్టులో పేర్కొన్న అంశాల్ని చూస్తే..- గడిచిన ఐదేళ్లలో హైదరాబాద్ లో ఆస్థమాతో పుట్టే పిల్లల సంఖ్య ఏకంగా 20 శాతం పెరిగింది. తక్కువ బరువుతో పుడుతున్న పిల్లల సంఖ్య 15 శాతం పెరిగింది.- కార్బన్ డయాక్సైడ్.. నైట్రోజన్ ఆక్సైడ్ లాంటి హానికరమైన ఉద్గారాలు కలిసిన కలుషిత గాలిని గర్భిణులు పీల్చటం వల్ల పిల్లలు తక్కువ బరువుతో పుట్టటం.. ఆస్థమా బారిన పడుతున్నారు.- గర్భిణులు కాలుష్యం బారిన పడితే కడుపులో ఉండే శిశువు శ్వాసకోశ అవయవాల ఎదుగుదల సరిగా ఉండట్లేదు. ఆసుపత్రులకు వచ్చే పిల్లల్లో 50 శాతం మందికి శ్వాసకోశ సమస్యలు ఏర్పడుతున్నాయి.- 30-40 శాతం పిల్లలకు అలర్జీ.. అస్థమా.. గురక.. అలర్జీ రినైటిస్ వంటి జబ్బులు ఉంటున్నాయి.

## ఏపీ సర్కార్ గుడ్ న్యూస్.. ఆక్వా రైతులకు పండుగే



**అమెరికా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల్ని పెంచడంతో ఎగుమతులు నిలిచిపోయి సంక్షోభంలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్‌లోని ఆక్వా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ముఖ్యంగా రొయ్యల రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకుని వారి విజ్ఞప్తి మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. రొయ్యల మేత ధరను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో రైతులకు భారీ ఊరట లభించనుంది. ఈ మేరకు రొయ్యల మేత తయారీదారుల సంఘం అధికారికంగా ప్రకటన విడుదల చేసింది.పూర్తి వివరాల్లోకి వెళితే... అమెరికాకు రొయ్యల ఎగుమతులు నిలిచిపోవడంతో ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది మంది ఆక్వా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో రొయ్యల సాగు ఖర్చును తగ్గించేందుకు రొయ్యల మేత ధరను తగ్గించాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. రైతుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించింది. రొయ్యల మేత తయారీదారులతో చర్చలు జరిపి ధరలు తగ్గించేందుకు వారిని ఒప్పించింది.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రొయ్యల మేత తయారీదారుల సంఘం అధ్యక్షుడు బీద మస్తాన్ రావు కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో రొయ్యల మేత ధరను కిలోకు ఏకంగా 4 రూపాయల చొప్పున తగ్గిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని రొయ్యల రైతులు ఇకపై కొనుగోలు చేసే ప్రతి కిలో మేతపై 4 రూపాయలు ఆదా చేసుకోనున్నారు. ఎగుమతులు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య రైతులకు నిజంగా ఊరటనిచ్చే అంశం.అమెరికాకు ఎగుమతుల విషయంలో ఇప్పట్లో స్పష్టత వచ్చే అవకాశం లేకపోవడంతో, రాష్ట్రంలోని రొయ్యల రైతులు దేశీయంగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమయంలో రొయ్యల మేత ధర తగ్గడం వారికి మరింత ఊతమిస్తుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఆక్వా రంగంలోని రైతులకు ఒక పెద్ద ఊరటగా చెప్పుకోవచ్చు.

## హరిద్వార్ 23 మంది ఖైదీలకు హెచ్ఐవి.. జైలులో అది ఎలా సోకుతుంది

**ఉత్తరాఖండ్ :** జైలు అనేది నేరాలు చేసిన వారిని శిక్షించే స్థలం. కానీ, అక్కడ కూడా ఖైదీలకు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ముఖ్యంగా, హెచ్ఐవి వంటి ప్రాణాంతక వ్యాధులు జైళ్లలో వ్యాప్తి చెందే అవకాశం ఉంది. ఉత్తరాఖండ్‌లోని జైళ్లలో హెచ్ఐవి ఎయిడ్స్ కేసులు వేగంగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. హరిద్వార్ జైలులో 23 మంది ఖైదీలకు హెచ్ఐవి పాజిటివ్ నిర్ధారణ కావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అసలు జైళ్లలో ఖైదీలకు హెచ్ఐవి ఎలా సోకుతుంది? హెచ్ఐవి సోకిన ఖైదీలకు ఎలాంటి సౌకర్యాలు లభిస్తాయి? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకుందాం.ఉత్తరాఖండ్‌లోని జైళ్లలో హెచ్ఐవి ఎయిడ్స్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. హల్ద్వానీ వైద్యులు, ఆరోగ్య శాఖ ఈ సమాచారాన్ని అందించారు. హరిద్వార్ జైలులో 23 మంది ఖైదీలకు హెచ్ఐవి పాజిటివ్ నిర్ధారణ అయింది.




ఈ నేపథ్యంలో ఖైదీల ఆరోగ్య నివేదికను జిల్లా మెజిస్ట్రేట్ కోరారు. జైళ్లలో ఖైదీలకు హెచ్ఐవి ఎలా సోకుతుందో తెలుసుకుందాం.జైళ్లలో హెచ్ఐవి వ్యాప్తికి కారణాలుజైళ్లలో ఖైదీలకు హెచ్ఐవితో సహా అనేక వ్యాధులను పరీక్షించడం జరుగుతుంది. సమయానుసారంగా ఈ పరీక్షలు నిర్వహిస్తారు. గత కొన్నేళ్లుగా సాధారణ పరీక్షల కారణంగా దాదాపు 23 కేసులు నమోదయ్యాయి. హెచ్ఐవి పాజిటివ్ ఖైదీలలో చాలా మంది 20-30 సంవత్సరాల వయస్సు గలవారు, వారికి మాదకద్రవ్యాల వ్యసనం ఉంది. హెచ్ఐవి సోకిన వ్యక్తి ఒకే సిరంజిని మాదకద్రవ్యాల కోసం ఉపయోగించి, అదే సిరంజిని మరొక ఖైదీ ఉపయోగిస్తే హెచ్ఐవి వ్యాప్తి చెందుతుంది. జైలులో హెచ్ఐవి పాజిటివ్ ఖైదీతో రక్షణ లేకుండా లైంగిక సంబంధం పెట్టుకుంటే కూడా హెచ్ఐవి వ్యాప్తి చెందుతుంది.హెచ్ఐవి సోకిన ఖైదీలకు సౌకర్యాలుహెచ్ఐవి ఎయిడ్స్ సోకిన ఖైదీలను ఇతర ఖైదీలతో ఉంచరు. వారిని ప్రత్యేక బ్యారక్‌లో ఉంచుతారు. అలాంటి ఖైదీలకు సరైన సంరక్షణ,చికిత్స అందిస్తారు. హెచ్ఐవిని నియంత్రించే యాంటీరెట్రోవైరల్ థెరపీ వంటి మందులు ఇస్తారు. కొన్ని జైళ్లలో వైద్య సిబ్బంది మంచిగా ఉంటారు. కాబట్టి ఖైదీలకు సరైన సమయంలో సరైన చికిత్స అందుతుంది.

# పదేళ్లలో గులాబీ సర్కారు వేలం వేసింది ఎన్ని ఎకరాలంటే



**గచ్చిబౌలి :** కంచ గచ్చిబౌలిలో టీజీఐఐసీ (తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ)కు చెందిన 400 ఎకరాల భూముల్ని అమ్మే విషయంలో జరుగుతున్న రచ్చ తెలిసిందే. ఈ భూముల వేలాన్ని అడ్డుకునేందుకు విపక్ష బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలు అన్ని ఇన్ని కావు. ఒకవేళ ఈ భూముల్ని ప్రభుత్వం వేలం వేస్తే.. తర్వాత తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వేలాన్ని రద్దు చేస్తామని.. అందుకే వాటి జోలికి ఏ సంస్థ రావొద్దంటూ బీఆర్ఎస్ కీలక నేత కేటీఆర్ చేసిన హెచ్చరిక పెను సంచనలంగా మారింది.తెలంగాణలో ఈ తరహా హెచ్చరికలు ఇదే తొలిసారి. కేటీఆర్ వార్నింగ్ కొత్త చర్చకు తెర తీసినట్లైంది. పదేళ్ల కేసీఆర్ సర్కారులో ఇదే సంస్థకు చెందిన భూముల్ని వేలం వేశారా? వేస్తే ఎంత వేశారు? ఎంత ఆదాయం వచ్చింది? లాంటి ప్రశ్నలు తెర మీదకు వస్తున్నాయి. ఇదే సమయంలో టీజీఐఐసీ యాజమాన్యంలో ఉన్న భూములు ఎన్ని అన్న అంశంపైనా చర్చ జరుగుతోంది.ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతికినప్పుడు వచ్చే సమాచారం ఆసక్తికరంగానే కాదు.. ఆశ్చర్యానికి కలిగించేలా ఉండటం విశేషం. దేశంలోనే అత్యధిక పారిశ్రామిక ల్యాండ్ బ్యాంక్ ఈ సంస్థ సొంతంగా చెప్పొచ్చు. దేశంలోని ఇతర సంస్థలతో పోలిస్తే.. టీజీఐఐసీ వద్ద అత్యధికంగా 1.5 లక్షల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉన్నట్లుగా తేలింది. ల్యాండ్ బ్యాంక్ పరంగా చూస్తే తెలంగాణ తర్వాత స్థానంలో మహారాష్ట్ర వద్ద 48,437 ఎకరాలు.. తమిళనాడు వద్ద 48,198 ఎకరాలు ఉన్నాయి. తర్వాతి స్థానాల్లో ఏపీ.. గుజరాత్..కర్ణాటక.. ఉత్తరప్రదేశ్.. రాజస్తాన్.. మధ్యప్రదేశ్.. హర్యానా రాష్ట్రాల పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థల వద్ద గణనీయమైన ల్యాండ్ బ్యాంక్ ఉన్నట్లుగా చెప్పొచ్చు.ఇక.. టీజీఐఐసీ వద్ద ఉన్న భూముల్ని పదేళ్ల కేసీఆర్ సర్కారు అమ్మిందా? అంటే.. ఎందుకు అమ్మలేదన్న సమాధానం వెంటనే వస్తుంది. నిధులు అవసరమైన ప్రతిసారీ పారిశ్రామిక అభివృద్ధి పేరుతో వేలం వేసిన వైనం కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఏర్పడిన గులాబీ సర్కారు తాను పాలించిన మొత్తం పదేళ్ల కాలంలో (తొమ్మిదిన్నరేళ్లు అనుకోండి) టీజీఐఐసీ భూముల వేలం ప్రక్రియ ద్వారా సమకూర్చుకున్న ఆదాయం అక్షరాల రూ.21వేల కోట్లుగా చెప్పాలి.టీజీఐఐసీ సంస్థ కొన్నిసార్లు సొంతంగా.. మరికొన్ని సందర్భాల్లో హెచ్ఎండీఏ తో కలిసి భూముల వేలాన్ని వేసింది. 2014 నుంచి 2023 మధ్య కాలంలో ఈ సంస్థలు వివిధ సందర్భాల్లో 811 ఎకరాల్ని వేలం వేసింది. ఇందులో కొన్ని ప్రైవేటు సంస్థలకు కేటాయింపులు జరిపింది. కోకాపేట.. ఖానామెట్ లో భూముల్ని వేలం ద్వారా కేసీఆర్ సర్కారు అప్పట్లో రూ.10వేల కోట్లు సమకూర్చుకోవటం తెలిసిందే.

ఇదే బాట పట్టింది రేవంత సర్కారు. కంచ గచ్చిబౌలి సర్వే నెంబరు 25(పి)లో ఉన్న 400 ఎకరాల్ని తనఖా పెట్టిన సర్కారు రూ.10వేల కోట్ల రుణ సమీకరణ చేపట్టింది. రైతు భరోసా ఇచ్చేందుకు ఈ నిధుల్ని ఖర్చు చేయనున్నట్లుగా ప్రకటించింది. ఆ తాకట్టులో ఉన్న భూముల్ని డెవలప్ చేసి వేలం ద్వారా రూ.20 వేల నుంచి రూ.30వేల కోట్ల మేర నిధులు సమకూర్చుకోవాలన్న ఆలోచన చేసింది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు జరిగిన పోరాటం గురించి అందరికి తెలిసిందే. ఇక్కడో పాయింట్ ప్రస్తావించాలి. పదేళ్ల పాలనలో 811 ఎకరాల్ని ఎలాంటి వివాదం తెర మీదకు రాకుండా అమ్మేసిన కేసీఆర్ సర్కారు.. అందుకు భిన్నంగా రేవంత్ సర్కారు వేలాన్ని అడ్డుకుంటున్న తీరు.. ఉండలేం.

# 2025లో ఎలాన్ మస్క్‌కు రూ. 10.1 లక్షల కోట్ల నష్టం

**అమెరికా:** టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్‌కు 2025 సంవత్సరం ఆర్థికంగా కలిసి రాలేదు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ఈ సంవత్సరం ప్రారంభం నుండి ఆయన తన నికర విలువలో ఏకంగా 121 బిలియన్ డాలర్లకు పైగా నష్టపోయారు. ఇది మన భారతీయ కరెన్సీలో సుమారుగా రూ. 10.1 లక్షల కోట్లకు సమానం. ప్రపంచంలోని టాప్ 10 అత్యంత ధనవంతుల జాబితాలో ఈ ఏడాది అత్యధికంగా నష్టపోయిన వ్యక్తిగా మస్క్ నిలిచారు.ఈ భారీ నష్టం ఉన్నప్పటికీ ఏప్రిల్ 10 నాటికి అంచనా వేసిన 311 బిలియన్ డాలర్ల నికర విలువతో ఎలాన్ మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా కొనసాగుతున్నారు. అయితే ఆయన సంపద వేగంగా క్షీణిస్తుండటం గమనార్హం.ఇతర బిలియనీర్లు కూడా ఈ కాలంలో నష్టాలను చవిచూశారు. అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ 36.5 బిలియన్ డాలర్లు, మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ 13.9 బిలియన్ డాలర్లు , మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ 2.57 బిలియన్ డాలర్లు నష్టపోయారు. అయితే ఈ నష్టాలు మస్క్ నష్టంతో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నాయి.ఎలాన్ మస్క్ ఇంత భారీగా నష్టపోవడానికి ప్రధాన కారణం టెస్లా కంపెనీ షేర్ల



విలువ గణనీయంగా పడిపోవడమే. కంపెనీ పనితీరుపై పెట్టుబడిదారులు ఆందోళన చెందడం.. అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న అస్థిరత్వం దీనికి ముఖ్య కారణాలుగా తెలుస్తున్నాయి.ఒక్క మూడు రోజుల వ్యవధిలోనే, ప్రపంచంలోని టాప్ 10 అత్యంత ధనవంతులు కలిసి మొత్తం 172 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోయారు. ఇందులో ఎలాన్ మస్క్ ఒక్కరే 35 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూడటం ఆయన ఆర్థిక పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.మస్క్ సంపదలో ఎక్కువ భాగం ఆయనకు టెస్లా, స్పేస్‌ఎక్స్ వంటి ప్రముఖ కంపెనీలలో ఉన్న వాటాల ద్వారా వచ్చింది. ఆయన నికర విలువ డిసెంబర్ 2024లో అత్యధికంగా 400 బిలియన్ డాలర్లకు పైగా చేరుకుంది. అయితే, అప్పటి నుండి ఆయన సంపద క్రమంగా తగ్గుతూ వస్తోంది.ఇటీవల కాలంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఆయనకున్న సంబంధాలు.. ఫెడరల్ ప్రభుత్వంతో ఆయన చేస్తున్న సహకారం కొంతమంది పెట్టుబడిదారులలో ఆందోళన కలిగిస్తోంది. మస్క్ తన దృష్టిని టెస్లాపై నుండి మరల్చి రాజకీయాలపై కేంద్రీకరిస్తున్నారనే భయం వారిలో నెలకొంది.దీనికి తోడు, ఇటీవల టెస్లా కంపెనీకి చెందిన కొన్ని సౌకర్యాలపై జరిగిన విధ్వంసం.. కాల్పుల ఘటనలు ఆందోళనలను మరింత పెంచాయి. ఈ ఘటనలపై అధికారులు రాజకీయ కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు.ప్రస్తుతానికి, టెస్లా షేర్ల విలువ క్షీణించడం కొనసాగుతోంది. ఇది ఎలాన్ మస్క్ యొక్క వ్యక్తిగత సంపదపై మరింత ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. రానున్న రోజుల్లో ఆయన ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# ఫ్యాక్ట్ చెక్ తిరుమల గోశాలలో గోవుల మరణం.. ప్రచారంలో నిజమెంత



**తిరుమల:** తిరుమల పుణ్యక్షేత్రం ఎల్లప్పుడూ రాజకీయ వివాదాలకు కేంద్రంగా నిలుస్తూ వస్తోంది. హిందూ సమాజంలో అత్యంత పవిత్ర స్థలమైన తిరుమలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం సరైనది కానప్పటికీ, గతంలో అనేక సందర్భాల్లో ఇది జరిగింది. ముఖ్యంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును లక్ష్యంగా చేసుకుని ఇలాంటి ప్రయత్నాలు జరిగాయి. ఒకప్పుడు సంచలనం సృష్టించిన పింక్ డైమండ్ వివాదం తరువాత, ఇప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) గోశాల సమస్యను తెరపైకి తీసుకువచ్చింది.

ఈరోజు ఉదయం వైసీపీ తన అధికారిక ట్విట్టర్ ఖాతా ద్వారా కొన్ని ఫోటోలను విడుదల చేసింది. తిరుమలలోని గోశాలలో వందకు పైగా ఆవులు మరణించాయని ఆ పార్టీ ఆరోపించింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి నెలకొందని వైసీపీ పేర్కొంది. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకే వైసీపీ ఈ వ్యూహాన్ని అమలు చేస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.అయితే టీటీడీ వెంటనే ఈ ఆరోపణలను ఖండించింది. కొద్దిసేపటి తర్వాత టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ట్వీట్ చేస్తూ "టీటీడీ గోశాలల్లో ఆవులు మరణించాయని సోషల్ మీడియాలో జరుగుతున్న నిరాధారమైన.. దుష్ప్రచారాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు. టీటీడీ వాస్తవాలను స్పష్టం చేసింది. వైసీపీ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి.. రెచ్చగొట్టడానికి చేస్తున్న ఈ తప్పుడు కథనాన్ని నమ్మవద్దని భక్తులను కోరుతున్నాను" అని స్పష్టం చేశారు.గతంలో వైసీపీ పాలనలో తిరుమల లడ్డూల నాణ్యతపై చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. దీనిపై విచారణ జరిపి కొందరిని అరెస్టు కూడా చేశారు. ఈ ఘటన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం యొక్క ప్రతిష్టను బాగా దెబ్బతీసింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడుపై ఎదురుదాడి చేసేందుకే వైసీపీ ఇప్పుడు గోశాల అంశాన్ని తెరపైకి తెచ్చిందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉండగా గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తిరుమలలో పింక్ డైమండ్ అదృశ్యం అయిందంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే, ఈ ఆరోపణలకు ఎటువంటి ఆధారాలు లభించలేదు. చంద్రబాబు నాయుడు కూడా ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. చివరికి, ఆ ఆరోపణలు అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ చేసిన నిరాధారమైన ప్రచారమని తేలింది. ఇప్పుడు వైసీపీ గోశాల సమస్యను తెరపైకి తీసుకురావడం గమనార్హం. గతంలో పింక్ డైమండ్ ఆరోపణలపై చంద్రబాబు నాయుడు స్పందించడానికి కొంత సమయం తీసుకున్నప్పటికీ, ఈసారి ఆయన ప్రభుత్వం వెంటనే తిప్పికొట్టారు.

# రచ్చరచ్చ.. పోలీసులపై గోరంట్ల మాధవ్ జులుం..

**రాజమండ్రి:** వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను నాటకీయ పరిణామాల మధ్య పోలీసులు అర్ధరాత్రి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై దాడి కేసులో మాధవ్ తో పాటు మరో ఐదుగురికి గుంటూరు కోర్టు న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో వారిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. గోరంట్ల మాధవ్ అరెస్టు నుంచి రిమాండ్ వరకు అనేక మలుపులు చోటు చేసుకున్నాయి.వివరాల్లోకి వెళితే.. వైసీపీ అధినేత వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ కుమార్ ను పోలీసులు అరెస్టు చేశారు. అయితే, పోలీసులు ఆయన్ను పోలీస్ స్టేషన్ కు తరలిస్తుండగా, మార్గమధ్యలో తన అనుచరులతో కలిసి మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ అడ్డుకుని దాడికి ప్రయత్నించారు. దీంతో పోలీసులు ఎలాగోలా చేబ్రోలు కిరణ్ ను రక్షించి, ఈ ఘటనకు సంబంధించి గోరంట్ల మాధవ్ తో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేశారు.అనంతరం పోలీసు కస్టడీలో ఉన్న చేబ్రోలు కిరణ్ పై దాడి కేసులో నిందితుడిగా ఉన్న గోరంట్ల మాధవ్ ను మీడియా ముందు హాజరుపరచడానికి గుంటూరు పోలీసులు ప్రయత్నించారు. అయితే మాజీ ఎంపీగా ఉన్న తనను నేరస్తుడిలా మీడియా ముందు ఎలా ప్రవేశపెడతారని గోరంట్ల మాధవ్ ప్రశ్నించారు. పోలీసులతో వాగ్వాదానికి కూడా దిగారు. ఈ కారణంగా పోలీసులు ఆయన్ను మీడియా ముందుకు తీసుకురాకుండానే వైద్య పరీక్షలు నిర్వహించి నేరుగా కోర్టుకు తరలించారు.గుంటూరు కోర్టులో గోరంట్ల మాధవ్ ను.. చేబ్రోలు కిరణ్ పై దాడి చేసిన కేసులో పోలీసులు రిమాండ్ కోరారు. దీ నిపై విచారణ జరిపిన గుంటూరు కోర్టు న్యాయమూర్తి గోరంట్ల మాధవ్ తో పాటు మరో ఐదుగురికి రెండు వారాల రిమాండ్ విధించారు. అ యితే, వీరిని నెల్లూరు కోర్టుకు తరలించాలని మొదట ఆదేశించారు. కానీ, నెల్లూరు జైలులో సరైన ఏర్పాట్లు లేవని, అక్కడకు పంపితే ఇబ్బందులు తలెత్తుతాయని



పోలీసులు న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు.

## ఇంటర్ ఫలితాల్లో పదేళ్ళ రికార్డ్ బ్రేక్

**అమరావతి** :ఆంధ్ర ప్రదేశ్ లోని లక్షలాది మంది యువతీయువకులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఫలితాలను విడుదల చేసారు. ఫస్ట్ ఇయర్ తో పాటు సెకండ్ ఇయర్ రిజల్ట్స్ విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 10.5 లక్షలమంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాసారు. మార్చి 1 నుండి 20 వరకు ఈ పరీక్షలు జరిగాయి. ఇలా పరీక్షలు పూర్తయిన నెల రోజుల్లోపే మూల్యాంకనం పూర్తిచేసి ఫలితాలను వెల్లడించారు. ఇందుకోసం ఏపీ ఇంటర్మీడియట్ బోర్డ్ పక్కా ప్రణాళికతో పనిచేసింది. ఇంటర్ పరీక్షలు రాసిర విద్యార్థులు ఆన్ లైన్ లో వెబ్ సైట్ నుండి తమ రిజల్ట్ తెలుసుకోవచ్చు. లేదంటే మనమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 మెసేజ్ పంపడం ద్వారా తెలుసుకోవచ్చు. అలాగే మరికొన్ని వెబ్ సైట్స్ ద్వారా కూడా ఫలితాలను తెలుసుకోవచ్చు.



తాజాగా వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు రికార్డులు బద్దలుగొట్టాయి. ఈ విషయాన్ని స్వయంగా విద్యాశాఖమంత్రి లోకేష్ ట్విట్టర్ వేదికన వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మొదటి సంవత్సరం 47 శాతం, రెండో సంవత్సరం 69 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గత పదేళ్లలో ఈ స్థాయిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పాస్ పర్సంటేజ్ నమోదయ్యింది లేదన్నారు.ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ జనరల్ ఫస్ట్ ఇయర్ లో 50314 మంది పరీక్ష రాస్తే 23799 మంది ఉత్తీర్ణత సాధించారు... అంటే ఉత్తీర్ణ శాతం 47. అదే సెకండ్ ఇయర్ లో 39783 మంది పరీక్ష రాస్తే 27276 మంది ఉత్తీర్ణులయ్యారు... అంటే ఉత్తీర్ణత శాతం 69. ఇందులో ఫస్ట్ ఇయర్ లో 39 శాతం అబ్బాయిలు, 55 శాతం అమ్మాయిలు పాసయ్యారు. అదే సెకండ్ ఇయర్ లో 62 శాతం అబ్బాయిలు, 74 శాతం అమ్మాయిలు పాసయ్యారు. ఇక ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ ఒకేషనల్ చదివేవారిలో ఫస్ట్ ఇయర్ పరీక్షలు 16229 మంది రాస్తే 10387 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత శాతం 64. అదే సెకండ్ ఇయర్ లో 13702 మంది పరీక్ష రాస్తే 11184 మంది పాసయ్యారు. ఇది 82 శాతం ఉత్తీర్ణత. వీరిలో ఫస్ట్ ఆయర్ అబ్బాయిలు 52 శాతం, అమ్మాయిలు 77 శాతం, సెకండ్ ఇయర్ అబ్బాయిలు 73, అమ్మాయిలు 90 శాతం పాసయ్యారు.మొత్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కాలేజీల పాస్ పర్సంటేజ్ తీసుకున్నా గత పదేళ్లలో ఇదే అత్యుత్తమం అని లోకేష్ తెలిపారు. ఈసారి ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ లో ఉత్తీర్ణత శాతం 70 కాగా సెకండ్ ఇయర్ లో అయితే ఏకంగా 83 శాతం. గత పదేళ్ల ఫలితాలను పరిశీలిస్తే ఈస్థాయిలో ఎప్పుడూ ఫలితాలు రాలేవని లోకేష్ తెలిపారు.ఈసారి ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కూటమి ప్రభుత్వం కల్పించిన మౌళిక సదుపాయాలతో పాటు బోధనా ప్రమాణాలను పెంచడమే ఈ అత్యుత్తమ పలితాలకు కారణమన్నారు నారా లోకేష్.

## గౌలిగూడ నుంచి ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్ర



**హైదరాబాద్** :హైదరాబాద్ హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్ లో హనుమాన్ శోభాయాత్ర గౌలిగూడ నుంచి నేటి మధ్యాహ్నం ప్రారంభమైంది.. గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్ లోని తాడ్ బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగనుంది. భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. ఈ శోభాయాత్రలో వేలాది వాహనాలతో పాటు లక్షలాది మంది భక్తులు పాల్గొనడటంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.12 కిలోమీటర్ల యాత్రకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ గౌలిగూడలోని శ్రీరామ మందిరానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిం చారు.శోభాయాత్ర వెళ్లే మార్గంలో శోభాయాత్ర వెళ్లే మార్గంలో పోలీసులు హైదరాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. శోభాయాత్ర ప్రారంభం కానుండటంతో ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు వాహనదారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు.

## నీటి కుంటలో పడి ముగ్గురు చిన్నారులు మృతి..



**అన్నమయ్య జిల్లా**:రైల్వే కోడూరు ముగ్గురు చిన్నారులు.. అల్లారు ముద్దుగా మాట్లాడుతూ.. ఆడుతూ పాడుతూ అల్లరి చేస్తూ అప్పటివరకు కళ్లముందు కనిపిం చారు. సడెన్‌గా.. కనిపించకుండా పో యారు.. ఆడుకుంటూ ఆడు కుంటూ.. ఓ నీటి గుంత దగ్గరకు వెళ్లారు.. అలా వెళ్లిన ముగ్గురు చిన్నారులు కూడా నీటి గుంటలో పడి మృత్యువాత పడ్డారు.. ఆడుకోవడానికి బయటకు వెళ్లిన చిన్నారులు అటు నుంచి అటే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నీటి కుంటలో దిగిన ముగ్గురు చిన్నారులు మృతి చెందిన ఈ విషాద ఘటన ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని చిట్వేలి మండలం ఎం రాచపల్లిలో చోటుచేసుకుంది. స్థానికంగా మట్టి కోసం తవ్విన గుంతలో ఇరుక్కుపోయి విజయ్ (6), దేవాన్ష్ (6), యశ్వంత్ (7) మృతిచెందారు.శుక్రవారం ఇంటి పరిసర ప్రాంతంలో మట్టికోసం తవ్విన గుంట వద్దకు ముగ్గురు చిన్నారులు ఆడుకోవడానికి వెళ్ళారు. సాయంత్రం వేళ ఆడుకుంటూ ఇంటి నుంచి వెళ్లిన పిల్లలు.. ఇలా మృత్యువాత పడటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామంలో మట్టికోసం ఇటీవల గుంత తవ్వారు.. అయితే.. ఆతవ్విన గుంతలో గత వారం కురిసిన వర్షానికి నీరు నిండటంతో నీటిలో ఆడుకుంటూ చిన్నారులు మృత్యువాత పడ్డారు. ఆడుకోవడానికి వెళ్ళిన పిల్లలు రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో గాలించారు.. చివరకు నీటి గుంతలో వెతకగా..

చిన్నారులు ఇరుక్కుపోయి విగత జీవులుగా కనిపించారు..వెంటనే వారిని బయటకు తీసి స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే వారు చనిపోయారని వైద్యులు ధ్రువీకరించారు.

దీంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాణా తీసుకురావటం ఓకే.. అసలైన విజయం హెడ్లీ వచ్చినప్పుడే

**ముంబయి:**78 గంటల పాటు 10 మంది ఉగ్రవాదులు దేశ ఆర్థిక రాజధాని ముంబయి మీద చేసిన దాడి.. ఆ సందర్భంగా చోటు చేసుకున్న మరణాలు.. దారుణ హింస చరిత్రలో మర్చిపోలేనిది. పోయిన ప్రాణాల కుటుంబాలు తమ జీవితాల్లో కోలుకోలేని దెబ్బగా మారిన ఈ మారణహోమానికి కర్త..కర్మ.. క్రియ లాంటోళ్లను అస్సలు వదిలిపెట్టకూడదు. పట్టుదలతో ప్రయత్నిస్తూ ఎట్టకేలకు కీలక కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్ రాణాను భారత్ కు తీసుకురావటం దౌత్య విజయమే. ఇతడితో పాటు ఈ మొత్తం మారణహోమానికి మాస్టర్ మైండ్ గా పేర్కొనే డేవిడ్ హెడ్లీని భారత్ కు తీసుకురాగలిగితే.. అసలైన విజయం సొంతమైనట్లుగా చెబుతున్నారు.రాణా తీసుకురావటం వల్ల జరిగే మేలు కంటే.. హెడ్లీని భారత్ కు తీసుకొస్తే జరిగే మేలు ఎంతో ఎక్కువంటారు కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి జీకే పిళ్లై. రాణా పాత్రను తక్కువగా అంచనా వేయటానికి వీల్లేదు. రానున్న పది రోజుల్లో ఎన్ఐఎన్ విచారణలో అతడు వెల్లడించే నిజాలు.. ఇప్పటివరకు మన దగ్గర ఉన్న వివరాల్ని క్రాస్ చెక్ చేసుకోవటానికి సాయం చేస్తాయని మాత్రం చెప్పక తప్పదు.ముంబయి మారణహోమంలో రాణా పాత్ర కంటే డేవిడ్ కోల్మన్ హెడ్లీ పాత్రే ఎక్కువ. అయితే.. రాణాను అప్పగించే విషయంలో సానుకూలంగా స్పందించిన అమెరికా.. హెడ్లీ విషయంలో మాత్రం అగ్రరాజ్యం స్పందిచని వైనం తెలిసిందే. దీనికి కారణం.. హెడ్లీ అనేటోడు అమెరికా



మాదకద్రవ్య నియంత్రణ విభాగానికి ఏజెంట్ గా వ్యవహరించాడు. అంతేనా.. ఐఎస్ఐకు.. లష్కరే తోయిబా లాంటి సంస్థలకూ ఏజెంట్ గా పని చేశాడు. అవన్నీ అమెరికా నిఘా వర్గాలకు తెలుసు. అలాంటి కీలకమైన వ్యక్తిని భారత్ కు అప్పగిస్తే.. సమాచారం పెట్టెను తమ చేతులతో భారత్ కు అప్పజెప్పినట్లు అవుతుంది. అందుకే.. కావాలనే హెడ్లీ ఉదంతాన్ని ప్రస్తావించినప్పుడు మౌనంగా ఉంటోంది.ముంబయి మారణకాండ పథక రచన మొదలు అన్ని విషయాలు హెడ్లీకి తెలుసు. అలా అని రాణా తక్కువేం కదు. నిజానికి భారత్ లో తాను సేకరించిన సమస్త సమాచారాన్నీ.. ముంబయికి చెందిన జీపీఎస్ లొకేషన్లను హెడ్లీకి అందించింది ఇప్పుడు తీసుకొచ్చిన రాణానే. ఇతడిచ్చిన సమాచారాన్ని తీసుకొన్న హెడ్లీ పాకిస్తాన్ కు వెళ్లి.. అక్కడి నిఘా సంస్థలతో పని చేసే మేజర్ ఇక్బాల్ కు అందించారు. ఈ విషయాన్ని మన నిఘా వర్గాలు ఇప్పటికే స్పష్టం చేస్తున్నాయి.అంతేకాదు.. ఉగ్రవాదులకు ఐఎస్ఐ ఇచ్చే శిక్షణ ఏమిటో హెడ్లీకి తెలుసు. ముంబయి ఉగ్రదాడికి సంబంధించి వివరాలు అమెరికా భద్రతా సంస్థలకు ముందే తెలిసినా.. మన దేశాన్ని ఎందుకు అప్రమత్తం చేయలేదో ఇప్పటికి మిస్టరీ. ఇలాంటి వేళ.. హెడ్లీని భారత్ కు అప్పజెప్పటం ద్వారా.. లేని వివాదాన్ని నెత్తి మీద వేసుకున్నట్లు అవుతుంది. అందుకే.. అతడ్ని భారత్ కు అప్పగించే విషయంలో అమెరికా అస్సలు స్పందించదన్న విషయం తెలుసు.హెడ్లీ ఎంత డేంజర్ అన్న విషయాన్ని అతడి కేసుల్ని న్యాయస్థానంలో న్యాయమూర్తి హోదాలో కూర్చొని.. అతడికి35 ఏళ్ల జైలుశిక్ష విధించిన జడ్జి ఏమన్నారంటే.. హెడ్లీ ఉగ్రవాదని.. అతడ్ని ప్రజల నుంచి రక్షించటం తన విధిగా చెప్పుకున్నారు. అతడికి మరణశిక్షకు నిజమైన అర్హుడని.. ప్రభుత్వం నుంచి వచ్చిన వినతితో 35ఏళ్ల జైలుశిక్షను విధిస్తున్నట్లుగా ప్రకటించారు. అతడికి వేసే శిక్షలోనే డిస్కౌంట్ అడిగిన అమెరికా అధికారులు.. భారత్ కు అప్పగించే అంశంలో ఎందుకు సానుకూలంగా ఉండే అవకాశాలు చాలా తక్కువని చెప్పక తప్పదు.

## పవర్ మహిమ పళని సారథ్యంలో పని చేస్తామన్న షా



**అమరావతి** :ఏ మాటకు ఆ మాటే చెప్పాలి. దేశాన్ని కనుసైగతో శాసించే సత్తా ఉన్నప్పటికి.. అవసరమైన వేళ.. మెట్టు దిగటానికి అస్సలు సందేహించని తత్త్వం మోడీషాలలో కనిపిస్తూ ఉంటుంది. అవసరానికి తగ్గట్లు ఎంత అహాన్ని అయినా ప్రదర్శించే ఈ ద్వయం.. సమయం.. సందర్భానికి తగినట్లుగా తగ్గేందుకు సైతం వెనుకాడరు. అమిత్ షా లాంటి వ్యక్తి నోటి నుంచి ఒక ప్రాంతీయ పార్టీ నాయకుడి సారథ్యంలో పని చేస్తామన్న మాట అనటమా? అంటే.. అనేస్తారు. ఎందుకు అనరు. ఎంతకూ కొరుకుడుపడని దక్షిణాదిని వశం చేసుకోవటానికి ఆ మాత్రం తగ్గితే తప్పేముంది చెప్పండి?సౌత్ మీద ఫోకస్ చేసిన కమలనాథులు.. ఒక పట్టాన కొరుకుడుపడకుండా.. తరచూ కంట్లో నలకలా ఉండే తమిళనాడును వశం చేసుకోవటానికి నాలుగు అడుగులు తగ్గేందుకు సిద్ధమయ్యారు అమిత్ షా. కూటమి కలయికతో ఏపీలో అధికారపక్షంగా అవతరించిన బీజేపీ.. ఇప్పుడు తమిళనాడు మీద ఫోకస్ చేసింది. ఏపీలో ఏ వ్యూహంతో అయితే ముందుకు వెళ్లారో.. అదే వ్యూహాన్ని తమిళనాడులోనూ అమలు చేయాలని భావిస్తోంది. నిన్నటి వరకు ఒంటరిగా పోటీ చేసేందుకు మొగ్గు చూపిన కమలనాథులు.. త్రిభాషా ఉద్యమం.. నీట్.. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన లాంటి అంశాల విషయంలో అధికార డీఎంకే కేంద్రంలోని మోడీ సర్కారును ఎంతలా తిప్పలు పెడుతుందో తెలిసిందే.ఈ నేపథ్యంలో ఒంటరిపోరు వదిలి.. తమిళనాడులో ఒకప్పటి అధికారపక్షం.. ఇప్పటి విపక్షం.. తమ పాత మిత్రపక్షమైన అన్నాడీఎంకేతో చేతులు కలిపేందుకు సిద్ధమైంది. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాజాగా అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తును ఫైనల్ చేసుకుంది. తమ అవసరానికి ఎంతకైనా దిగే అలవాటున్న అమిత్ షా.. అందుకు తగ్గట్లే ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా చెన్నైకు వచ్చి.. అన్నాడీఎంకేతో స్వయంగా చర్చలు జరిపి.. పొత్తు మాటను స్వయంగా ప్రకటించారు.అంతేనా? ఎయిర్ పోర్టు నుంచి నేరుగా అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ఇంటికి వెళ్లిన అమిత్ షా.. ఈపీఎస్ ఫ్యామిలీతో కలిసి తేనీరు సేవించారు. పళని సూచనకు తగ్గట్లే.. తమిళనాడులో బీజేపీకి కొత్త ఇమేజ్ కట్టబెడుతూ.. అమితమైన దూకుడును ప్రదర్శిస్తున్న ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై తన పదవికి రాజీనామా చేయగా.. పెద్దగా పరిచయం లేని తిరునల్వేలి ఎమ్మెల్యే నయి నార్ నాగేంద్రన్ కు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల్ని అప్పగించారు.సౌత్ తమిళనాడులో బలమైన సామాజిక వర్గంగా చెప్పే దేవర్ల వర్గానికి చెందిన నాగేంద్రన్ ను తాజాగా ఎంపిక చేయటం ఆసక్తికరంగా మారింది. 1989లో అన్నాడీఎంకేలో చేరి రాజకీయాల్లోకి వచ్చిన నాగేంద్రన్ 2001లో తిరునల్వేలి నుంచి అన్నాడీఎంకే ఎమ్మెల్యేగా గెలిచారు. జయ మంత్రివర్గంలోనూ చోటు దక్కించుకున్నారు. 2017లో ఆ పార్టీ నుంచి బయటకు వచ్చిన ఆయన బీజేపీలో చేరారు. ఇక.. తాజా పొత్తు ప్రకటన వెనుక కర్త.. కర్మ.. క్రియ మొత్తం తుగ్లక్ సంపాదకులు.. ఆర్ఎస్ఎస్ క్రియాశీల నాయకుడిగా పేరొందిన ప్రముఖ ఆడిటర్ గురుమూర్తితో భేటీ అయ్యాకే తాజా నిర్ణయాన్ని తీసుకున్నారు.షెడ్యూల్ ప్రకారం శుక్రవారం సాయంత్రం 5 గంటలకు గురుమూర్తితో అమిత్ షా భేటీ ఉంది. అందుకు భిన్నంగా ఉదయం 10 గంటలకే గురుమూర్తి ఇంటికి వెళ్లిన అమిత్ షా.. ఆయనతో చర్చలు జరిపారు. అన్నాడీఎంకేతో చర్చలు ఆలస్యం చేయొద్దని.. వెంటనే కూటమి ప్రకటన చేయాలని సూచన చేశారు. దీనికి ప్రతిగా పళనిస్వామితో గంట పాటు చర్చలు జరిపి.. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి పొత్తుపై ప్రకటన చేయటం గమనార్హం.ఈ సందర్భంగా అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకోమంటూనే.. పళనిస్వామి సారథ్యంలో తాము పని చేస్తామని చెప్పటం ద్వారా.. ఆయనకు తామిచ్చే ప్రాధాన్యత ఎంతన్న విషయాన్ని చెప్పేశారు. అంతేకాదు.. తమ కూటమి చేతికి అధికారం దక్కితే.. ముఖ్యమంత్రి పదవి పళనిస్వామిదేనని చెప్పేయటం ద్వారా.. అనవసరమైన కన్ఫ్యూజన్ కు తెర దించారని చెప్పాలి. ఈ కలయికపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. అన్నాడీఎంకేతో బీజేపీ చేతులు కలపటం ఆహ్వానించదగ్గ పరిణామంగా పేర్కొనటం గమనార్హం. ఏమైనా.. తమిళ రాజకీయాల్లో కొత్త తీశారని చెప్పాలి.

# వీడిన పాస్టర్ ప్రవీణ్ మృతి మిస్టరీ
## పోలీసుల సంచలన ప్రకటన

**రాజమండ్రి:**తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం రేపిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై మిస్టరీ వీడిపోయింది. తెలంగాణలోని హైదరాబాద్ నుంచి బయలుదేరి ఏపీకి వస్తూ రాజమండ్రికి సమీపంలో రోడ్డు పక్కన విగతజీవిగా తేలిన పాస్టర్ ప్రవీణ్ మృతిని తొలుత రోడ్డు ప్రమాదంగా గుర్తించారు. అయితే కుటుంబ సభ్యుల అనుమానాలతో ఆ తర్వాత దీన్ని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో క్రైస్తవ సంఘాలు కూడా అనుమానాలు వ్యక్తం చేస్తూ నిరసన ర్యాలీలు చేపట్టాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ఈ కేసులో దర్యాప్తు పూర్తి చేసి వివరాలు ప్రకటించారు.పాస్టర్ ప్రవీణ్ మృతిపై రాజమండ్రిలో ఇవాళ ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్ ప్రెస్ మీట్ పెట్టి వివరాలు వెల్లడించారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టామని, ఆయన దారిలో వెళ్తుండగా పలువురితో మాట్లాడారని గుర్తించినట్లు తెలిపారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టామన్నారు. ప్రవీణ్ కు సంబంధించి పలుచోట్ల సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించినట్లు ఆయన తెలిపారు.ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదని ఐజీ అశోక్ తెలిపారు. పోలీసుల దర్యాప్తుపై



నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబసభ్యులు చెప్పారన్నారు. సోషల్ మీడియాలో మాట్లాడినవారు ఎలాంటి ఆధారాలూ ఇవ్వలేదన్నారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే అని తేల్చేశారు. దారిలో హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం షాపులకు వెళ్లారన్నారు.దారిలో ప్రవీణ్ కు మూడుసార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయని ఆయన వెల్లడించారు. జగ్గయ్యపేట వద్ద ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తతతో ప్రమాదం తప్పిందన్నారు. కీసర టోల్ ప్లాజా వద్ద అదుపు తప్పి ప్రవీణ్ కింద పడిపోయారన్నారు. కీసర వద్ద ప్రవీణ్ కు సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారని తెలిపారు. గుంటుపల్లి దగ్గర పాస్టర్ ప్రవీణ్ కాసేపు ఆగారని, బంకులోకి వచ్చేటప్పటికే బండిపై నుంచి లగేజ్ పక్కకు ఒరిగిపోయిందన్నారు.విజయవాడ రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ కండిషన్ ను ఆటోడ్రైవర్ చూశారని, ట్రాఫిక్ ఎస్ఐ సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారని తెలిపారు. కండిషన్ బాగాలేదు, వెళ్లవద్దని చెప్పినా ప్రవీణ్ ముందుకెళ్లారన్నారు. హెడ్ లైట్ పగిలిపోవడంతో రైట్ సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారన్నారు. ఏలూరులో మూడోసారి పాస్టర్ ప్రవీణ్ మద్యం కొనుగోలు చేశారన్నారు. మద్యం షాపునకు వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయిం దన్నారు. కొంతమూరు పైవంతెనపై కూడా పాస్టర్ ప్రవీణ్ వేగంగా వెళ్లారని, ప్రమాదస్థలంలో ప్రవీణ్ బుల్లెట్ రోడ్డు పక్కకు దూసుకుపోయిందని పోలీసులు తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ బుల్లెట్ ను ఏ వాహనం కూడా ఢీకొనలేదన్నారు. పాస్టర్ ప్రవీణ్ బుల్లెట్ కు, పక్కన వెళ్తున్న కారుకు గ్యాప్ చాలా ఉందన్నారు.

# రైల్వే తత్కాల్ టైమింగ్స్‌లో మార్పు.. రైల్వే శాఖ క్లారిటీ

**హైదరాబాద్** :భారతీయ రైల్వే తత్కాల్ టికెట్ బుకింగ్ సమయాల్లో మార్పులు జరిగాయంటూ సోషల్ మీడియాలో నిన్నటి నుండి ఓ ఫోటో విస్తృతంగా వ్యాపించింది. ఏప్రిల్ 15 నుండి కొత్త తత్కాల్ సమయాలు అమల్లోకి వస్తాయని ఆ వార్తల్లో పేర్కొన్నారు. అయితే, ఇది నకిలీ వార్త అని భారతీయ రైల్వే శాఖ, కేంద్ర ప్రభుత్వం ధృవీకరించాయి. ఈ తప్పుడు వార్తలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశాయి.

ఒక అధికారిక ప్రకటనలో.. “నకిలీ వార్త హెచ్చరిక: ఏప్రిల్ 15 నుండి తత్కాల్ బుకింగ్ సమయాలు మారుతాయని సోషల్ మీడియాలో ఒక ఫోటో విస్తృతంగా వైరల్ అవుతోంది. ఈ వాదన నకిలీది. లేదా నాన్-తరగతుల కోసం తత్కాల్ లేదా ప్రీమియం తత్కాల్ బుకింగ్‌లో ప్రస్తుతం అలాంటి మార్పులు ప్రతిపాదించబడలేదు. ఏజెంట్ల కోసం అనుమతించబడిన బుకింగ్ సమయాలు కూడా మారవు” అని తెలిపింది.ప్రస్తుతానికి తత్కాల్ లేదా ప్రీమియం తత్కాల్ బుకింగ్‌లలో సమయాల్లో ఎటువంటి మార్పులు ప్రతిపాదించబడలేదని ధృవీకరించారు.



ఏజెంట్ల కోసం అనుమతించబడిన బుకింగ్ సమయాలు కూడా మారవని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నకిలీ వార్త లో, తరగతి తత్కాల్ బుకింగ్ సమయాలు ఉదయం 10 గంటల నుండి 11 గంటలకు, నాన్- తరగతి తత్కాల్ బుకింగ్ సమయాలు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలకు మారుతాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పష్టతతో, ప్రజలు ఇప్పుడు సాధారణ సమయాల ప్రకారం వారి తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. ఎటువంటి నకిలీ వార్తలను నమ్మాల్సిన అవసరం లేదు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం


# సాంకేతిక విప్లవం జలాంతర్గామి రైలుతో రెండు గంటల్లో ముంబై టు దుబాయ్



**ముంబై :**అరేబియా సముద్రం యొక్క విశాలమైన విస్తీర్ణం కేవలం రెండు గంటల ప్రయాణంగా కుదించుకుపోతే ఎలా ఉంటుంది.. భవిష్యత్తును ఊహించండి. ఆ ఊహే అద్భుతం.. కానీ ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేసే ప్రణాళిక రూపొం దుతోంది. ఈ అద్భుతమైన దృశ్యం ముంబై నుంచి దుబాయ్ లను కలిపే ఒక అత్యాధునిక జలాంతర్గామి రైలు ప్రతిపాదనతో నిజమయ్యే దిశగా సాగుతోంది. యుఏఈ యొక్క నేషనల్ అడ్వైజర్ బ్యూరో లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అంతర్జాతీయ ప్రయాణాలు , వాణిజ్యాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉంది.ఈ భావన అరేబియా సముద్రం క్రింద 2,000 కిలోమీటర్ల సబ్‌సీ రైలు కారిడార్‌ను ఊహిస్తుంది. ఇది హైపర్‌లూప్ వ్యవస్థను పోలి ఉండే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుంది. ఈ వినూత్న విధానం రెండు సందడిగా ఉండే నగరాల మధ్య ప్రయాణికులను , వస్తువులను గంటకు 600 నుండి 1,000 కిలోమీటర్ల వరకు అద్భుతమైన వేగంతో తరలించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది విజయవంతమైతే ఈ జలాంతర్గామి అద్భుతం ప్రస్తుత అనేక గంటల విమాన ప్రయాణాన్ని కేవలం రెండు గంటల నీటి అడుగున ప్రయాణంగా మారుస్తుంది.ఇటువంటి ప్రాజెక్ట్ యొక్క చిక్కులు చాలా పెద్దవి. ప్రయాణికులకు, ఇది విమాన ప్రయాణానికి శీఘ్రమైన , సమర్థవంతమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. విలువైన సమయాన్ని ఆదా చేస్తుంది.ప్రత్యేకమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది. ప్రయాణీకుల రవాణాతో పాటు, ఈ ప్రాజెక్ట్ ముడి చమురు , నీటి వంటి కీలక వనరులతో సహా వస్తువుల కదలికను సులభతరం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది భారతదేశం -యుఏఈల మధ్య వాణిజ్య సంబంధాలను గణనీయంగా బలపరుస్తుంది. ఈ మెరుగైన కనెక్టివిటీ రెండు దేశాల మధ్య బలమైన ఆర్థిక సంబంధాలను.. సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహిస్తుంది.అయితే, ఈ జలాంతర్గామి కలను సాకారం చేసుకునే మార్గం సవాళ్లతో నిండి ఉంది. ప్రాజెక్ట్ యొక్క భారీ స్థాయి ఇంజనీరింగ్ పరంగా అనేక అడ్డంకులను కలిగిస్తుంది. అపారమైన నీటి అడుగున ఒత్తిడిలో రైలు కారిడార్ యొక్క నిర్మాణ సమగ్రతను నిర్ధారించడం, సబ్‌సీ వాతావరణంలో అధిక-వేగ ప్రయాణానికి బలమైన భద్రతా చర్యలను అమలు చేయడం.. ఈ భవిష్యత్ రైళ్లకు శక్తినిచ్చే స్థిరమైన శక్తి వనరులను ఏర్పాటు చేయడం అన్నీ చాలా కష్టమైన పనులు. అవసరమైన ఆర్థిక పెట్టుబడి కూడా బిలియన్లలో ఉంటుందని అంచనా వేయబడింది, ఇది రెండు ప్రభుత్వాల నుండి గణనీయమైన నిబద్ధత .. సహకారాన్ని కోరుతుంది.

ఈ సవాళ్లు ఉన్నప్పటికీ, ప్రతిఫలాలు కూడా అంతే ముఖ్యమైనవి. ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చినట్లయితే, అది ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి జలాంతర్గామి రవాణా నెట్‌వర్క్‌లకు ఒక నమూనాలా ఉపయోగపడుతుంది, సుదూర ప్రాంతాలను కలుపుతుంది. గొప్ప అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా ఇటువంటి అధిక-వేగం, సంభావ్యంగా విద్యుత్తుతో నడిచే రైలు నెట్‌వర్క్ అభివృద్ధి కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి.. స్థిరమైన రవాణా పరిష్కారాలను ప్రోత్సహించడానికి ప్రపంచ ప్రయత్నాలతో సమలేఖనం చేస్తుంది. విమాన ప్రయాణానికి ఆచరణీయమైన ప్రత్యామ్నాయాన్ని అందించడం ద్వారా, ఈ జలాంతర్గామి రైల్వే మరింత పచ్చని భవిష్యత్తుకు దోహదం చేస్తుంది.ప్రస్తుతం భావన దశలో ఉన్నప్పటికీ సంబంధిత ప్రభుత్వాల నుండి కీలకమైన అనుమతి కోసం వేచి ఉన్నప్పటికీ, 2030 నాటికి లక్ష్యాన్ని పూర్తి చేయాలనే ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న ఆకాంక్షను ప్రాముఖ్యతను సూచిస్తుంది. అనుమతి పొందినట్లయితే ముంబై నుండి దుబాయ్‌కి ఈ జలాంతర్గామి రైలు అంతర్జాతీయ రవాణా మౌలిక సదుపాయాల చరిత్రలో ఒక కీలక క్షణంగా నిలుస్తుంది. సముద్రాల మీదుగా వేగం .. కనెక్టివిటీ యొక్క శకాన్ని ప్రారంభిస్తుంది. ఈ సాహసోపేతమైన దృష్టి నిజంగా అద్భుతమైన వాస్తవంగా మారుతుందోనిశితంగా పరిశీలిస్తుంది.

# హైకమాండ్ నిర్ణయం శిరోధార్యం



**తమిళనాడు :**వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనబోతోంది తమిళనాడు. అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకే ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. కొత్తగా ఆవిర్భవించిన టీవీకే సైతం పూర్తిస్థాయిలో ఈ ఎన్నికల బరిలో దిగబోతోండటం వల్ల త్రిముఖ పోటీ ఏర్పడటం ఖాయంగా కనిపిస్తోంది.ఈక్వేషన్లు మళ్లీ మారాయి..ఈ పరిస్థితుల్లో తమిళ రాజకీయాల్లో ఈక్వేషన్లు మళ్లీ మారాయి. ఇటీవలే ఢిల్లీలో అమిత్ షా- మాజీ ముఖ్యమంత్రి, ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి మధ్య జరిగిన చర్చలు ఫలించాయి. ఏఐఏడీఎంకేతో పొత్తు పెట్టుకుంది భారతీయ జనతా పార్టీ. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది.ఈపీఎస్ ఢిల్లీ పర్యటనకు ముందు.. అన్నాడీఎంకే- బీజేపీ మధ్య రాష్ట్రస్థాయిలో చర్చలు సైతం జరిగాయి. బీజేపీ సానుకూల సంకేతాలను కూడా పంపించింది. బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి వ్యక్తిగతంగా ఈపీఎస్‌కు ఇష్టం లేకపోయినప్పటికీ- రాజకీయ మనుగడ కోసం తప్పనిసరి పరిస్థితులు, బీజేపీ హైకమాండ్ నుండి వస్తోన్న ఒత్తిళ్ల కారణంగా పళనిస్వామి తన మనసు మార్చుకున్నట్లు చెబుతున్నారు. 2016లో జయలలిత కన్నుమూయడం, పార్టీలో చీలిక ఏర్పడిన పరిస్థితుల్లో ఏఐఏ డీఎంకే బీజేపీతో పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. ఆ సమయంలో అన్నాడీఎంకే ప్రభుత్వం తీసుకున్న అనేక ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై బీజేపీ ప్రభావం ఉందనే విమ ర్శలు సైతం వ్యక్తం అయ్యాయి. తమిళనాడులో 2019 లోక్‌సభ, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఘన విజయం సాధించిన అనంతరం ఈక్వేషన్లు మారిపోయాయి. బీజేపీకి దూరం అయ్యారు ఈపీఎస్. 2023 సెప్టెంబర్‌లో పొత్తు తెంచుకున్నారు. 2024 నాటి లోక్‌సభ, అసెంబ్లీ ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ డీఎంకే తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించడం ఏఐఏడీఎంకేను నిలువనీడ లేకుండా చేసినట్టయింది.దక్షిణాదిలో బీజేపీ వ్యతిరేక కూటమి..అదే సమయంలో డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ దక్షిణాదిలో బీజేపీ వ్యతిరేక కూటమికి నాయకుడిగా ఎదుగుతోండటంతో పళనిస్వామి పునరాలోచనలో పడ్డారు. స్టాలిన్, ఆయన తనయుడు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ దూకుడుకు బ్రేకులు వేయాలంటే బీజేపీతో పొత్తు పెట్టుకోవడం తప్ప మరో మార్గం లేదనే నిర్ణయానికొచ్చారు. పొత్తులకు సై అన్నారు.పొత్తును స్వాగతించిన పురంధేశ్వరి..ఈ పరిణామాలపై బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, రాజమండ్రి లోక్‌సభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడారు. పొత్తును స్వాగతించారు. ఈ విషయంలో పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయాలే శిరోధార్యమని వ్యాఖ్యానించారు. పార్టీ శ్రేయస్సు, రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు నిర్ణయాలు ఉంటాయని వ్యాఖ్యానించారు.

# పార్వతీపురం వివాహితను అనంతపురం జైలర్ ఎంతలా వేధించాడంటే

**మన్యం జిల్లా :**అతడో జైలర్. కానీ.. తన వక్రబుద్ధిని ప్రదర్శిస్తూ ఒక వివాహితను ఎంతలా వేధించాడో తెలిస్తే షాక్ తో నోట మాట రాదంతే. ఆన్ లైన పరిచయం కాస్తా స్నేహంగా మారి.. వివాహితను వేధింపులకు గురి చేసిన వైనం వెలుగు చూడటం సంచలనంగా మారింది. న్యూడ్ కాల్ చేయాలని.. అకౌంట్ నెంబరు పెడితే డబ్బులు పంపిస్తానని చెబుతూ.. తాను చెప్పినట్లుగా చేయాలని వేధింపులకు గురి చేస్తున్న జైలర్ ను అరెస్టుకు ప్రయత్నిస్తే.. అతగాడు ముందస్తు బెయిల్ పొంది గాయబ్ అయిన వైనం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

పోలీసు వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఉత్తరాంధ్రలోని పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన వివాహిత ఫేస్ బుక్ అకౌంట్ కు కొన్నాళ్ల క్రితం జైలర్ సుబ్బారెడ్డి నుంచి ఫ్రెండ్ రిక్వెస్టు వచ్చింది. తాను జైలర్ గా పని చేస్తున్నట్లుగా చెప్పి పరిచయం పెంచుకున్నాడు. సదరు వివాహిత ఫ్రెండ్ రిక్వెస్టును ఓకే చేయటంతో వారిద్దరి మధ్య చాటింగ్ మొదలైంది. స్నేహంగా ఉన్నట్లుగా నటిస్తూ..కొన్నాళ్లకు తన పాడు బుద్ధిని బయటపెట్టాడు.న్యూడ్



కాల్స్ చేయటం.. అసభ్య మెసేజ్ లతో వేధించటం మొదలు పెట్టాడు. సదరు వివాహిత భర్త.. వారి బంధువు పోలీసు శాఖ లోనే పని చేస్తుండటంతో.. తనకు ఎదురైన వేధింపుల గురించి వివాహిత తన భర్తకు చెప్పింది. బంధువు ఏసీపీగా పని చేస్తుంటే.. బాధితురాలి భర్త ఎస్ఐగా పని చేస్తుంటారు. దీంతో.. వారు జైలర్ కు ఫోన్ చేసి హెచ్చరించారు. వేధింపులు తక్షణం ఆపేయాలని చెప్పారు. తాను స్నేహంలో భాగంగానే మెసేజ్ లు పంపానని.. తప్పుగా అనుకోవద్దని.. సారీ చెప్పి మెసేజ్ లు పంపటం ఆపేశాడు.మళ్లీ మార్చి 25 నుంచి పాడు మెసేజ్ లు చేయటం మొదలు పెట్టాడు. దీంతో.. జైలర్ వేధింపులు భరించలేని సదరు వివాహిత విశాఖ పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చికి ఫోన్ చేసి కంప్లైంట్ చేసింది. ఆయన ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తూ తక్షణం ఈ కేసును సైబర్ క్రైం పోలీసులకు అందజేశారు. వారు కేసు నమోదు చేసి.. జైలర్ ను అరెస్టు చేసేందుకు అనంతపురం వెళ్లారు. కానీ.. అప్పటికే అతడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ వ్యవహారంలో మరో ట్విస్టు ఏమంటే.. విశాఖకు వచ్చి 5వ ఏడీజే కోర్టులో ముందస్తు బెయిల్ తీసుకున్నాడు. రెండో రోజుల క్రితం విశాఖ పోలీసుల్ని కలిసి ముందస్తు బెయిల్ పత్రాల్ని అందించాడు. తాజా పరిణామాలతో జైళ్ల శాఖ డీజీకి విశాఖ పోలీసు కమిషనర్ బాగ్చి లేఖ రాశారు. ముందస్తు బెయిల్ ను రద్దు చేయాలంటూ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ ఉదంతం ఏపీ పోలీసు శాఖలో తీవ్ర అలజడిని టాపిక్ గా మారింది.

# లేడీ అఘోరీని పెళ్లి చేసుకున్న శ్రీవర్షిణి సంసార సుఖం లేకున్నా ఓకే



**గుజరాత్ :**గత కొంతకాలంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటనలు చేస్తూ రచ్చ రచ్చ చేస్తున్న లేడీ అఘోరీ శ్రీనివాస్ మరో సంచలనం రేపాడు. గత నెలలో మంగళగిరి యువతి శ్రీవర్షిణితో పారిపోయిన అఘోరీ.. వివిధ రాష్ట్రాలు తిరుగుతూ తాజాగా గుజరాత్ పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో యువతి తల్లితండ్రుల్ని మంగళగిరి నుంచి పిలిపించి వారికి ఆమెను అప్పగించారు. అయితే అఘోరీతో తనకు ఎప్పుడో పెళ్లి జరిగిపోయిందని శ్రీవర్షిణి చావు కబురు చల్లగా చెప్పింది.రెండు నెలల క్రితం మంగళగిరికి వచ్చిన అఘోరీ.. కాజా టోల్ ప్లాజా వద్ద రోడ్డుపై బట్టలు లేకుండా రచ్చ రచ్చ చేసింది. అదే సమయంలో ఆమెకు బట్టలు తీసుకెళ్లి ఇచ్చిన మంగళగిరి యువతి శ్రీవర్షిణి తమ ఇంటికి తీసుకెళ్లింది. అక్కడి నుంచి వీరిద్దరి జీవితాలు మారిపోయాయి. గత నెలలో శ్రీవర్షిణిని తీసుకుని పారిపోయిన లేడీ అఘోరీ.. ఆమెను పూర్తిగా మార్చేసింది. దీంతో వీరిద్దరూ విజయవాడ కనకదుర్గమ్మ గుడిలోనే పెళ్లి చేసుకున్నారు.వివిధ రాష్ట్రాలు తిరుగుతూ గుజరాత్ లో వీరిద్దరూ పట్టుబడటంతో పోలీసులు శ్రీవర్షిణి కుటుంబ సభ్యుల్ని పిలిపించి ఇంటికి పంపేశారు. అయితే తాజాగా ఓ టీవీ స్టూడియోలో దర్శనమిచ్చిన వర్షిణి అసలు విషయాలు బయటపెట్టింది. తన మనసుకు అఘోరీ నచ్చాడని, అందుకే తాళి కట్టించుకున్నానని వెల్లడించింది. అతను మగాడు కాకపోయినా, సంసార సుఖం ఇవ్వలేకపోయినా తన మనసులో అతనే భర్త అని తేల్చి చెప్పేసింది. దీంతో అంతా షాకయ్యారు.అలాగే అఘోరీ కూడా పెళ్ళి అయ్యాక పది రోజులు వివిధ గుడులు దర్శనం చేసుకున్నట్లు తెలిపాడు. కాశీ నుంచి హైదరాబాద్ వస్తున్నట్లు వెల్లడించాడు. పోలీస్ స్టేషన్ లో చట్ట ప్రకారం అన్ని అనుమతులు తీసుకుని భార్యాభర్తల హక్కులు పొందుతామని కూడా ప్రకటన చేశేసాడు. మరోవైపు ఇంట్లో తల్లితో, తనను పెంచిన విష్ణు అన్నతో నరకం చూసానని, అందుకే అఘోరితో జీవితం నయం అనిపించిందని వర్షిణి చెప్పుకొస్తోంది. మనసు మారి అఘోరి అమ్మ నచ్చి ఇష్టపూర్వకంగా పెళ్ళి చేసుకున్నట్లు వెల్లడించింది. కావాలని తమ పెళ్ళి రహస్యంగా ఉంచామని, సమాజం కోసం తల్లీ బిడ్డా అని చెప్పుకున్నామని తెలిపింది.తనకు సంసారం సుఖం తనకు అక్కరలేదని, ఆధ్యాత్మిక జీవితం గడుపుతానని, అనాధ బిడ్డను పెంచుకుంటానని కూడా వర్షిణి వెల్లడించింది. దీంతో వీరి వ్యవహారంలో తర్వాత ఏం జరగబోతోందన్నది రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

# జోగి ధీమానే వేరు బాస్.. విచారణ ముగిశాక ఏమన్నారంటే



**విజయవాడ :**సాధారణంగా ఏదైనా కేసు విషయంలో మాజీ మంత్రి స్థాయి ఉన్న నేతను విచారణకు పిలిస్తే సీన్ ఎలా ఉంటుంది? ఐదారేళ్ల క్రితం ఇదే ప్రశ్నను అడిగితే సమాధానం ఒకలా ఉండేది. కానీ.. వైసీపీ ప్రభుత్వంలో ఏపీలో చోటు చేసుకున్న పరిణామాలు.. నేతల మీద కేసులు.. వాటి విచారణ వేళ చోటు చేసుకునే పరిణామాల గురించి కథలు కథలుగా చెప్పుకునే పరిస్థితి. కట్ చేస్తే.. ప్రస్తుతం కూటమి సర్కారులో వైసీపీ నేతల్ని విచారణకు పిలిచిన వేళ.. చోటు చేసుకుంటున్న పరిణామాలు భిన్నంగా ఉంటున్నాయి. వరంగల్ జాబ్ మేళా.. సీఎం రేవంత్‌కు నేర్పుతున్న పాఠం ఏంటి?ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఇంటి మీదకు కర్రలు.. రాళ్లతో దాడి చేసిన ఉదంతానికి సంబంధించిన కేసులో వైసీపీ నేత కం మాజీ మంత్రి జోగి రమేశ్ ను విచారించేందుకు సీఐడీ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో విచారణకు వెళ్లిన జోగి.. గంట కంటే తక్కువ సమయానికే బయటకు వచ్చేయటం విశేషం. మరో ఆసక్తికరమైన అంశం ఏమంటే.. సీఐడీ లాంటి సంస్థలు విచారణకు పిలిస్తే.. నోటీసుల్లో పేర్కొన్న సమయానికి ఉండటం జరుగుతుంది. అలా చేస్తే ఆయన జోగి రమేశ్ ఎందుకు అవుతారు.విజయవాడలోని తులసీనగర్ లో ఉన్న సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి శుక్రవారం ఉదయం పదిన్నర గంటలకు జరిగే విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు ఇస్తే.. జోగి రమేశ్ మధ్యాహ్నం పన్నెండు గంటలకు రావటం ఒక ఎత్తు అయితే..కేవలం గంట కంటే తక్కువ సమయానికే బయటకు వచ్చేశారు. 2021 సెప్టెంబరు 17న చంద్రబాబు ఇంటిపైకి పెద్ద ఎత్తున వాహనాలతో దండయాత్రగా కర్రలు.. రాళ్లు పట్టుకొని ఎందుకు వెళ్లారు? దాడి చేయాలన్న ప్లాన్ లేకపోతే అలా ఎందుకు వెళ్లినట్లు? అని అడగ్గా.. కర్రలు.. రాళ్లను పట్టుకొని తాము వెళ్లలేదని చెప్పినట్లుగా తెలుస్తోంది.ప్రస్తుత అసెంబ్లీ సభాపతి అయ్యన్నపాత్రుడు నాటి సీఎం జగన్ పై అసభ్య వ్యాఖ్యలు చేసినందుకు నిరసన తెలిపేందుకు చంద్రబాబు ఇంటికి వెళ్లినట్లుగా పేర్కొన్నారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. జోగి రమేశ్ చెప్పిన మాటల్ని విన్న సీఐడీ అధికారులు.. దానికి కౌంటర్ గా తమ వద్ద ఆధారాల్ని చూపించాల్సి ఉందని.. అలాంటిదేమీ జరగలేదన్న విమర్శ వినిపిస్తోంది. విచారణ అనంతరం జోగి రమేశ్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.రెడ్ బుక్ పేరుతో మహా అయితే ఇంకో ఏడాది పాటు తమపై కేసులు పెడతారని.. ఆ తర్వాత ఆ రెడ్ బుక్ ఎక్కడ ఉంటుందో? అంటూ అభ్యంతరకర భాషతో వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు.. లోకేశ్ లు అధికారం ఉందని విర్రవీగుతున్నారని.. తమపై కేసులు పెడితే మహా అయితే రెండు.. మూడు నెలలు జైల్లో ఉంచుతారని.. అంతకు మించి ఏం చేయగలరంటూ వేస్తున్న ప్రశ్నలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. విపక్షంలో ఉండి కూడా 'ఫైర్' పుట్టేలా మాట్లాడుతున్న జోగి రమేశ్ మరోసారి సంచలనంగా మారారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# రాజమండ్రి సెంట్రల్ జైలుకు గోరంట్ల మాధవ్ వరుస ట్విస్ట్ ల తర్వాత రిమాండ్

**రాజమండ్రి:**వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను నాటకీయ పరిణామాల మధ్య పోలీసులు అర్ధరాత్రి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపారు. ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై దాడి కేసులో మాధవ్ తో పాటు మరో ఐదుగురికి గుంటూరు కోర్టు న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో వీరందరినీ రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. అయితే గోరంట్ల మాధవ్ అరెస్టు నుంచి రిమాండ్ వరకూ వరుస ట్విస్టులు చోటు చేసుకున్నాయి.వైసీపీ అధినేత వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ కుమార్ ను పోలీసులు మొన్న అరెస్టు చేసారు. అయితే ఆయన్ను పోలీసు స్టేషన్ కు తరలిస్తుండగా.. మార్గమధ్యలో తన అనుచరులతో కలిసి అడ్డుకున్న వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ దాడికి యత్నించారు. దీంతో ఎలాగోలా చేబ్రోలు కిరణ్ ను కాపాడిన పోలీసులు.. ఈ వ్యవహారంలో గోరంట్ల మాధవ్ తో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేశారు.

పోలీసు కస్టడీలో ఉన్న చేబ్రోలు కిరణ్ పై దాడి కేసులో నిందితుడిగా ఉన్న గోరంట్ల మాధవ్ ను నిన్న మీడియా ముందు ప్రవేశపెట్టేందుకు గుంటూరు పోలీసులు సిద్ధమయ్యారు. అయితే మాజీ ఎంపీగా ఉన్న తనను క్రిమినల్ గా మీడియా ముందు ఎలా ప్రవేశపెడతారంటూ గోరంట్ల మాధవ్ ఎదురుతిరిగారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో చివరికి ఆయన్ను మీడియా ముందు ప్రవేశపెట్టకుండానే వైద్య పరీక్షలు చేయించి నేరుగా కోర్టుకు తరలించారు.గుంటూరు కోర్టులో గోరంట్ల మాధవ్ చేబ్రోలు మాధవ్ పై దాడి చేసిన కేసులో పోలీసులు రిమాండ్ కోరారు. దీంతో గుంటూరు కోర్టు న్యాయమూర్తి రెండు వారాల రిమాండ్ విధించారు. అయితే రిమాండ్ పై గోరంట్ల మాధవ్ తో పాటు మరో ఐదుగురిని నెల్లూరు కోర్టుకు తరలించాలని ఆదేశించారు. కానీ అక్కడ ఏర్పాట్లు సరిగా లేవని, అక్కడకు పంపితే ఇబ్బందులు తలెత్తుతాయని పోలీసులు జడ్జి దృష్టికి తెచ్చారు. దీంతో న్యాయమూర్తి నెల్లూరు జైలుకు కాకుండా రాజమండ్రి సెంట్రల్ జైలుకు వీరిని తరలించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో వీరిని అర్ధరాత్రి రాజమండ్రి జైలుకు తరలించారు.



# పర్యావరణ ప్రేమికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య కన్నుమూశారు



**ఖమ్మం:**పర్యావరణ ప్రేమికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య కన్నుమూశారు ఆయన వయస్సు 87 సంవత్సరాలు. ఈ తెల్లవారు జామున ఖమ్మంలోని తన నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. గుండెపోటు కారణంగా ఆయన మరణించినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.ఆయన అసలు పేరు దరిపల్లి రామయ్య. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి ఆయన స్వస్థలం. విస్తృతంగా మొక్క లను నాటడం, వాటిని సంరక్షించడం, విత్తనాలు-మొక్కలను పంచడం వల్ల వనజీవి రామయ్యగా గుర్తింపు పొందారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణం, మొక్కల పెంపకం పట్ల ఆసక్తి కలిగింది. జీవితాంతం దాన్ని కొనసాగించారు.80 సంవత్సరాల వయస్సులోనూ విస్తృతంగా మొక్కలను నాటారు. కోటికిపైగా మొక్కలను నాటారు. సామాజిక అడవుల పెంపకం, అటవీ సంరక్షణ ప్రచారకర్తగా వ్యవహరించారు. పర్యావరణ రంగంలో ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ తొలిసారిగా 1995లో తొలిసారిగా కృషి సేవ అవార్డును అందుకున్నారు.2017లో పద్మశ్రీ అవార్డు ఆయనను వరించింది. అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందు కున్నారు. అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ గౌరవ డాక్టరేట్ సైతం ఆయన అందుకున్నారు. ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా చెట్లు నాటడాన్ని ఆయనకు అలవాటు. ఎప్పుడూ ఆయన జేబిలో వివిధ జాతుల మొక్కలకు చెందిన విత్తనాలు ఉండేవి.అనేక బంజరు భూములు.. ఆయన వల్ల హరిత వర్ణాన్ని సంతరించుకున్నాయి. మనిషి- ప్రకృతి ఎలా ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయో చెప్పడానికి ఒక గొప్ప ఉదాహరణ.

# కేఎల్ (కాంతారా లోకేశ్) రాహుల్..

## ఆట మార్చిన టీమ్ ఇండియా స్టార్




కన్నూర్ లోకేశ్ రాహుల్ (కేఎల్ రాహుల్).. దాదాపు 11 ఏళ్లుగా టీమ్ ఇండియాలో భాగం.. 1 నుంచి 6వ స్థానం వరకు బ్యాటింగ్ కు దిగాడు.. అవసరం కొద్దీ వికెట్ కీపింగ్ కూడా చేస్తున్నాడు. టి20లు, వన్డేలు, టెస్టులు.. మూడు ఫార్మాట్లలోనూ సెంచరీలు కొట్టిన కొద్దిమంది భారత క్రికెటర్లలో ఒకడు..కెరీర్ మొదట్లోనే దూకుడైన బ్యాటింగ్ తో టి20ల్లో రాణించాడు.. వన్డేల్లో వరుసగా హాఫ్ సెంచరీలు సాధించాడు.. టెస్టుల్లోనూ ఓపెనింగ్ నుంచి మిడిలార్డర్ వరకు ఆడాడు.. కానీ, అతడు మేటి బ్యాట్స్ మన్ గా.. మ్యాచ్ విన్నర్ గా మాత్రం పేరు తెచ్చుకోలేకపోయాడు..మంచి ఫామ్ లో ఉండగా గాయాలు.. అంచనాలు పెట్టుకున్నప్పుడు విఫలం కావడం.. జట్టు అవసరాలకు తగ్గట్లుగా ఆడలేకపోవడం.. గెలిపించాల్సిన స్థితిలో చేతులెత్తేయడం.. ఇవీ రాహుల్ కు రావాల్సిన పేరును రాకుండా చేశాయి.టెస్టు జట్టులో ఉన్నా లేనట్లే.. టి20లకు పరిగణించడమే మానేశారు.. వన్డేల్లోనూ చోటు కష్టమే.. ఇదీ మొన్నటివరకు రాహుల్ పరిస్థితి. ఇప్పుడు మాత్రం రాహుల్ టైమ్ నడుస్తోంది.. ఇంగ్లండ్ తో సిరీస్ లా తుదిజట్టులో చోటును సద్వినియోగం చేసుకోవడం.. చాంపియన్స్ ట్రోఫీలో రిషభ్ పంత్ ను పక్కనపెట్టి మరీ చాన్సిచ్చేలా చేసింది.. ఆ టోర్నీలో టీమ్ ఇండియా తరఫున ఫినిషర్ పాత్ర పోషించడం.. జట్టు కూడా టైటిల్ సాధించడంతో రాహుల్ పేరు మార్మోగింది.ఇప్పుడు కేఎల్ రాహుల్ ఢిల్లీ తరఫున దుమ్ము లేపుతున్నాడు. మంచి హైట్.. ఎలిగెంట్ బ్యాటింగ్ స్టయిల్ ఉన్న రాహుల్ కు ఇన్నేళ్లలో రాని పేరు ఇప్పుడు వస్తోంది.కెరీర్ మొదట్లో రాహుల్ టి20ల్లోనూ దూకుడుగానే ఆడాడు. అయితే, తర్వాత నెమ్మదించడంతో టి20లకు అతడి బ్యాటింగ్ తీరు సరిపోదనే పేరు వచ్చింది. క్రికెటింగ్ షాట్లతో ఇన్నింగ్స్ నిర్మించే రాహుల్ ను టీమ్ ఇండియా టి20 జట్టుకు ఎంపిక చేయడం లేదు. అయితే, ఇకమీదట మాత్రం అతడికి టీమ్ ఇండియా టి20 జట్టులో చోటు ఖాయం అనిచెప్పొచ్చు.ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో స్థిరంగా ఆడే రాహుల్.. తన జట్టుకు మాత్రం టైటిల్ అందించలేడనే పేరు తెచ్చుకున్నాడు. గత సీజన్ లో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ ఎస్ జీ) కెప్టెన్ గా ఉంటూ.. ఫ్రాంచైజీ ఓనర్ సంజీవ్ గోయెంకాతో మాటలు పడ్డ రాహుల్ ఈసారి ఢిల్లీ క్యాపిటల్స్ కు సాధారణ ఆటగాడిగా సేవలందిస్తున్నాడు.ఈ ఏడాది రాహుల్ గేమ్ మొత్తం మారిపోయింది. దూకుడుకు దూకుడు.. టెక్నిక్ కు టెక్నిక్.. మొత్తానికి అచ్చమైన టి20 బ్యాటర్ లా చెలరేగిపోతున్నాడు.సొంతగడ్డ బెంగళూరులో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)పై జరిగిన మ్యాచ్ లో రాహుల్ ఆడిన ఇన్నింగ్స్ ను ఎవరూ మర్చిపోలేరు. 160 పైగా లక్ష్య ఛేదనలో 60 పరుగులకే నాలుగు వికెట్లు పడిపోయిన స్థితిలో వచ్చిన రాహుల్.. 53 బంతుల్లోనే 93 పరుగులు (175 స్ట్రయిక్ రేట్) చేసి నాటౌట్ గా నిలిచాడు. సిక్సర్ తో జట్టును గెలిపించాడు. చివరి 64 పరుగులను 24 బంతుల్లోనే చేశాడు.మూడు మ్యాచ్ లలో రెండు హాఫ్ సెంచరీలు చేసిన రాహుల్.. ఢిల్లీకి తొలిసారి టైటిల్ అందించే చాన్సుంది.అతడి వెనుక కాంతారా..కేఎల్ రాహుల్ సొంత రాష్ట్రం కర్ణాటక. కానీ, అతడు బెంగళూరుకు ఆడింది తక్కువే. తాజాగా ఆర్సీబీపై గెలిపించిన అనంతరం రాహుల్ సూపర్ హిట్ సినిమా 'కాంతారా' క్లైమాక్స్ లో హీరో రిషభ్ శెట్టి తరహాలో సంబరాలు చేసుకున్నాడు. రిషభ్.. కత్తిని నేలపై తిప్పుడూ.. ఇది మా గడ్డ అని గుండెలపై చరుచుకుని చెబుతాడు. కత్తిని నేలపై గుచ్చుతాడు. రాహుల్ కూడా బ్యాట్ ను అచ్చు అలానే చేసి.. చేయడం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.కాంతార తనకెంతో ఇష్టమైన సినిమా అని.. బెంగళూరులో పుట్టి పెరిగానని.. చిన్నస్వామి మైదానంలో ఎలా ఆడాలో తనకు తెలుసంటూ రాహుల్ తర్వాత తెలిపాడు.

# ధోనీకి చీవాట్లు పెట్టిన స్టార్ హీరో అవి గానీ వింటే




ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ మరో ఘోర ఓటమిని చవి చూసింది. కోల్‌కత నైట్ రైడర్స్ చేతిలో అవమానకరంగా పరాజయాన్ని చవి చూసింది. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్‌లల్లో సీఎస్కే.. గెలిచింది ఒక్కటే. చివరి అయిదింట్లోనూ చేతులెత్తేసింది. ఇక ముందు గెలుస్తుందనే అంచనాలు కూడా లేవీ జట్టుపై.చెన్నై చెపాక్ స్టేడియంలో శుక్రవారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను కోల్‌కత నైట్‌రైడర్స్ ఎనిమిది వికెట్ల తేడాతో చిత్తుచిత్తుగా ఓడించింది. టాస్ ఓడిపోయి తొలుత బ్యాటింగ్‌కు దిగిన సీఎస్కే.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 103 పరుగులు మాత్రమే చేయగలిగింది.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కత అలవోకగా ఈ స్వల్ప స్కోర్‌ను అధిగమించింది. 10.1 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయింది. ఈ గెలుపుతో పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఎగబాకింది కేకేఆర్. స్కోరు స్వల్పమే అయినప్పటికీ- కేకేఆర్ ఓపెనర్లు క్వింటన్ డికాక్, సునీల్ నరైన్ ప్రారంభం నుంచే దూకుడుగా ఆడారు.క్వింటన్ డికాక్ 16 బంతుల్లోనే 23, సునీల్ నరైన్ 18 బంతుల్లో 44 పరుగులు చేసి అవుట్ అయ్యారు. అనంతరం రహానే- 20, రింకూ సింగ్- 15 పరుగులతో జట్టును విజయ తీరాలకు చేర్చారు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో అన్షుల్ కాంబోజ్, నూర్ అహ్మద్ తలో వికెట్ తీయగలిగారు.సీఎస్కే పేలవంగా ఆడిందీ మ్యాచ్‌లో. అటు బ్యాటింగ్‌లో గానీ ఇటు బౌలింగ్‌లో గానీ ఏ మాత్రం కూడా స్థాయి తగ్గ ఆటతీరును కనపర్చలేకపోయింది. జట్టు స్కోరు 16 పరుగుల వద్ద ఓపెనర్లిద్దరూ అవుట్ అయ్యారు. అనంతరం విజయ్ శంకర్, రాహుల్ త్రిపాఠి ఉన్నంతలో ఫర్వాలేదనిపించారు.విజయ్ శంకర్ 21 బంతుల్లో 29 పరుగులు చేశాడు. రాహుల్ త్రిపాఠి 22 బంతుల్లో 16 పరుగులు చేశాడు. శివం దూబే ఒంటరి పోరాటం చేశాడు గానీ జట్టును భారీ స్కోర్ దిశగా నడిపించలేకపోయాడు. 29 బంతుల్లో 31 పరుగులు చేశాడీ లెఫ్ట్ హ్యాండర్. కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనితో సహా ఆరు మంది బ్యాటర్లు ఆరు పరుగులు మాత్రమే జోడించారు.ఈ ఓటమి అభిమానులను తీవ్ర ఆగ్రహావేశాలకు గురి చేసింది. చెన్నై సూపర్ కింగ్స్ ఆటతీరుపై హీరో విష్ణు విశాల్ ఘాటుగా రియాక్ట్ అయ్యాడు. ఇండైరెక్ట్‌గా ధోనీపై విరుచుకుపడ్డాడు. ధోనీ సహా చెన్నై సూపర్ కింగ్స్ ప్లేయర్లను చూసిన తరువాత క్రికెటర్ కావాలనుకునే తన ప్రయత్నాలను మానుకున్నానంటూ తేల్చి చెప్పాడు. ఇలా వరుసబెట్టి మ్యాచ్‌లను ఓడిపోవడం అత్యంత దారుణమంటూ వ్యాఖ్యానించాడు.లోయర్ ఆర్డర్‌లో ధోనీ బ్యాటింగ్‌కు రావడాన్నితప్పు పట్టాడు విష్ణు విశాల్. లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు రావడం ఎందుకంటూ నిలదీశాడు. ఓడిపోవడామనికి ఎవ్వరైనా మ్యాచ్‌లు ఆడతారా? అంటూ ఎద్దేవా చేశాడు. ఈ మ్యాచ్-
ఓ సర్కస్‌ను చూసినట్టుగా ఉందని చురకలు అంటించాడు. స్పోర్ట్స్ కంటే ఎవ్వరూ గొప్పవాళ్లు కాదని చెప్పాడు. ఈ మేరకు మ్యాచ్ ముగిసిన తరువాత ఓ ట్వీట్ పోస్ట్ చేశాడు.

# పేమెంట్ సడన్‌గా ఆగిపోతే టెన్షన్ పడొద్దు.

# ఈ 8 ట్రిక్స్‌తో మీ డబ్బు సేఫ్

దేశవ్యాప్తంగా %ఖూ×% ట్రాన్సాక్షన్స్ విపరీతంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా చిన్న చిన్న దుకాణాల్లో కూడా ఫోన్ పే, గూగుల్ పే లాంటి యాప్స్ ఉపయోగించి యూపీఐ ట్రాన్సాక్షన్స్ ఎక్కువగా చేస్తున్నారు. డిజిటల్ మనీ లావాదేవీలు నిర్వహించడంలో దేశ ప్రజలు ఎప్పటికప్పుడు అప్ డేట్ అవుతున్నారని కేంద్ర ప్రభుత్వ మంత్రులే ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క రూపాయి నుంచి రూ.లక్షల్లో ట్రాన్సాక్షన్స్ కూడా యూపీఐ ద్వారా చేసేస్తున్నారు. డబ్బులు పంపడం, తీసుకోవడం ఇంత సులవైపోయినా అప్పుడప్పుడూ యూపీఐ సర్వర్ మొరాయిస్తుంటుంది. అలాంటప్పుడు డబ్బులు పోతాయేమోనని భయపడకండి. డబ్బులు సేఫ్ గా ఉండాలంటే ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం. కొన్నిసార్లు ఇంటర్నెట్ స్లోగా ఉండటం లేదా ఆగిపోవడం వల్ల ట్రాన్సాక్షన్ ఫెయిల్ అవుతుంది. అలా జరిగితే వైఫై లేదా మొబైల్ డేటాను రీసెట్ చేయండి. లేదా వేరే నెట్‌వర్క్‌కు కనెక్ట్ అవ్వండి.2. యాప్‌ను రిఫ్రెష్ లేదా రీస్టార్ట్ చేయండిపేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, వంటి యాప్‌లలో కొన్నిసార్లు టెక్నికల్ సమస్యలు వస్తాయి. యాప్‌ను క్లోజ్ చేసి మళ్లీ ఓపెన్ చేయండి. అవసరమైతే లాగౌట్ చేసి మళ్లీ లాగిన్ అవ్వండి.
పాత వెర్షన్ యాప్‌లలో బగ్స్ ఉండవచ్చు. కంగారు పడకుండా ప్లేస్టోర్ లేదా యాప్ స్టోర్ కి వెళ్లి యాప్‌ను అప్‌డేట్ చేయండి.కొన్నిసార్లు మీ బ్యాంక్ వైపు నుండి కూడా సమస్య ఉండవచ్చు. మీ బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ లేదా సోషల్ మీడియాలో అప్‌డేట్‌లను చూడండి.6. కస్టమర్ సర్వీస్ సహాయం తీసుకోండి ట్రాన్సాక్షన్ చేస్తున్నప్పుడు సర్వీస్ ఆగిపోయి డబ్బు కట్ అయితే వెంటనే కస్టమర్ కేర్‌ను సంప్రదించండి. యాప్‌లోని హెల్ప్ లేదా సపోర్ట్ సెక్షన్‌లో కంప్లైంట్




చేయండి.పేమెంట్ ఫెయిల్ అయినా డెబిట్ మెసేజ్ వస్తే, ప్రూఫ్ అవసరం. అందుకే ట్రాన్సాక్షన్ స్క్రీన్ షాట్ తీసి బ్యాంక్‌తో పాటు యాప్‌కు పంపండి.


# 10 నిమిషాల్లో రూ. కోటి వరకు లోన్.. 9.8 శాతం వడ్డీకే. అది కూడా ఫోన్‌లోనే




జియో ఫైనాన్షియల్ యూజర్లను ఆకర్షించే క్రమంలో కొత్త ఆర్థిక సేవలను ప్రారంభించింది. సాధారణంగా బంగారం లేదా భూమిని తాకట్టుగా పెట్టి రుణాలను అందిస్తుంటారు. అయితే తాజాగా మీ డీమ్యాట్ అకౌంట్‌లో ఉన్న షేర్లు, మ్యూచువల్ ఫండ్లను తాకట్టు పెట్టి తక్కువ సమయానికే లోన్ అందించనుంది. ప్రత్యేకత ఏంటంటే, ఈ సర్వీస్ పూర్తిగా డిజిటల్ ఆధారంగా పనిచేస్తుంది. జియో ఫైనాన్స్ యాప్ ద్వారా కేవలం 10 నిమిషాల్లోనే లోన్ పొందవచ్చు. ఎలాంటి పేపర్ వర్క్ అవసరం లేదు. జియో ఫైనాన్షియల్ తీసుకొచ్చిన ఈ కొత్త సేవతో రూ. 1 కోటి వరకు లోన్ పొందొచ్చు. ఇందుకుగాను వడ్డీ రేటు 9.99 శాతం నుంచి ప్రారంభమవుతుంది. అయితే, ఇది పూర్తిగా మీ క్రెడిట్ ప్రొఫైల్‌పై ఆధారపడి ఉంటుంది. ఎవరైనా తక్కువ రిస్క్ కస్టమర్ అయితే వారికి తక్కువ వడ్డీ, హై-రిస్క్ కస్టమర్లకు కొద్దిగా ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఈ లోన్ కోసం మీరు తాకట్టు పెట్టాల్సింది మీ డీమ్యాట్ ఖాతాలోని షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్లే. డీమ్యాట్ అకౌంట్ అనేది మీ ఇన్వెస్ట్‌మెంట్లను భద్రంగా నిల్వ చేసుకునే ఖాతా. ఈ ఖాతాలో ఉన్న పెట్టుబడులను ఆధారంగా చేసుకుని జియో ఫైనాన్స్ తక్కువ సమయంలోనే లోన్ అందిస్తోంది. ఎలాంటి పేపర్ అవసరం లేకుండా పూర్తిగా డిజిటల్ ప్రాసెస్‌లో లోన్ అందిస్తారు.ప్రీపెమెంట్ చాలర్జీలు లేవు. తీసుకున్న రుణాన్ని మూడు సంవత్సరాల వాయిదాల్లో చెల్లించే అవకాశాన్ని కల్పించారు. అత్యవసర సమయంలో రుణం కావాలనుకునే వారికి ఈ సేవ బాగా ఉపయోగపడుతుందని జియో చెబుతోంది. బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇంటి నుంచే మొబైల్‌లో కొన్ని క్లిక్‌లతోనే పెద్ద మొత్తంలో లోన్ పొందవచ్చు. ఇలా మీ మ్యూచ్ ఫండ్లతో సులభంగా రుణం పొందవచ్చు. పూర్తి వివరాల కోసం జియో ఫైనాన్స్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి.

# గూగుల్ లో భారీగా ఉద్యోగాల కోత హతవిధీ..

## ఇక్కడా భరోసా లేదాయే..



ఆల్ఫాబెట్ కంపెనీ గూగుల్ తన ప్లాట్‌ఫామ్, డివైజ్ విభాగం నుండి చాలా మంది ఉద్యోగులను తీసేసింది. ఆండ్రాయిడ్, పిక్సెల్ డివైజ్, క్రోమ్ బ్రౌజర్ మీద పనిచేసే వాళ్ళని తీసేశారని సమాచారం.ఈ సంవత్సరం మొదట్లో ఇదే విభాగంలో పనిచేసే ఉద్యోగులకు స్వచ్ఛందంగా ఉద్యోగం వదులుకునే ఆఫర్ ఇచ్చిన తర్వాత ఈ తొలగింపులు మొదలయ్యాయి. "గత సంవత్సరం ప్లాట్‌ఫామ్, డివైజ్ టీమ్‌లను కలిపినప్పటి నుండి, మేము మరింత వేగంగా, బాగా పనిచేయడంపై దృష్టి పెట్టాం. జనవరిలో ఉద్యోగులకు స్వయంగా ఉద్యోగం వదులుకునే అవకాశం ఇచ్చాం. ఇప్పుడు కొన్ని ఉద్యోగాలను తగ్గించాం" అని ఒక ప్రతినిధి తెలిపారు.నిజానికి, 2024లో గూగుల్‌లో చాలా మార్పులు చేశారు. దాని వల్ల ఉద్యోగులను తీసేయాలని నిర్ణయించారు. ఫిబ్రవరిలో బ్లూమ్‌బెర్గ్ చెప్పిన దాని ప్రకారం గూగుల్ తన క్లౌడ్ డివిజన్ నుండి కూడా ఉద్యోగులను తీసేసింది. జనవరి 2023లో ఆల్ఫాబెట్ 12 వేల మందిని ఉద్యోగాల నుండి తీసేయాలని అనుకుంది. ఇది కంపెనీ మొత్తం ఉద్యోగుల్లో 6%.టెక్ రంగంలో ఉద్యోగుల సంఖ్య తగ్గిస్తున్నారుగూగుల్‌లో కొత్తగా ఉద్యోగాల కోత ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో జరుగుతున్న పరిణామమే. గత నెలలో అమెజాన్ ఖర్చులను తగ్గించడానికి, పనితీరును మెరుగుపరచడానికి 2025 ప్రారంభం వరకు ప్రపంచవ్యాప్తంగా 14,000 ఉద్యోగాలను తగ్గించాలని ప్లాన్ చేసింది.బ్లూమ్‌బెర్గ్ రిపోర్ట్ ప్రకారం, మెటా ప్లాట్‌ఫామ్ కూడా సరిగ్గా పనిచేయని దాదాపు 3,600 మంది ఉద్యోగులను ఉద్యోగం నుండి తీసేయబోతోంది. మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ ఈ చర్యను "పనితీరు నిర్వహణ ప్రమాణాలను పెంచడానికి, సరిగ్గా పనిచేయని వాళ్ళని బయటకు పంపడానికి" చేస్తున్న ప్రయత్నంగా చెప్పారు.

# తత్కాల్ టికెట్స్ బుక్ చేయాలా ఇక ఏజెంట్లతో పనిలేదు. ఏప్రిల్ 15 నుంచి కొత్త రూల్స్



తత్కాల్ టికెట్స్ బుకింగ్ లో ఏజెంట్ల దందాలకు అడ్డుకట్ట వేయడానికి రైల్వే శాఖ గట్టి చర్యలు తీసుకుంది. ఎందుకంటే తత్కాల్ టికెట్స్ బుకింగ్ స్లాట్స్ ఓపెన్ అవ్వగానే కొందరు ఏజెంట్లు వాటికి బ్లాక్ చేసేసి ఎక్కువ ధరకు విక్రయిస్తుండటంతో నిజంగా, అర్జెంటుగా ప్రయాణం చేయాలనుకున్న వారికి టికెట్స్ దొరకడం లేదు. దీంతో ఎంతో మంది ప్రయాణికులు డబ్బులు, టైమ్ రెండూ నష్టపోతున్నారు. ఈ సమస్యకు చెక్ చెప్పడానికి రైల్వే శాఖ ఏప్రిల్ 15 నుంచి కొత్త రూల్స్ తీసుకొస్తోంది. అవేంటో ఇప్పుడు చూద్దాం.ఇంతకు ముందు ఏసీ క్లాస్ అంటే 1ఏ, 2ఏ, 3ఏ, సీసీ క్లాస్ బుకింగ్ టైమ్ ప్రతి రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యేది. ఏప్రిల్ 15 నుంచి ప్రతి రోజు ఉదయం 11 గంటలకు ఓపెన్ అవుతుంది. నాన్ ఏసీ టికెట్లు అంటే స్లీపర్ క్లాస్, 2ఎస్ లో తత్కాల్ టికెట్లు బుక్ చేసుకోవాలంటే ప్రతి రోజు ఉదయం 11 గంటలకు సైట్ ఓపెన్ అయ్యేది. ఏప్రిల్ 15 నుంచి 12 గంటలకు బుకింగ్ టైమ్ ప్రారంభమవుతుంది. ఇక ప్రీమియం తత్కాల్ టికెట్స్ అయితే ప్రతి రోజు ఉదయం 10 గంటలకు బుకింగ్ టైమ్ అయ్యేది. ఏప్రిల్ 15 తర్వాత ఉదయం 10.30 గంటలకు బుకింగ్స్ ప్రారంభమవుతాయి. ముఖ్యమైన రూల్ ఏంటంటే.. ప్రతి రోజు తత్కాల్ బుకింగ్ టైమ్ లో అంటే.. 10 నుంచి 12 గంటల మధ్య ఏజెంట్లు తత్కాల్ టికెట్లు బుక్ చేయడానికి వీలు లేదు.
మరి ఏజెంట్లు లేకుండా తత్కాల్ టికెట్లు ఎలా బుక్ చేసుకోవాలని కంగారు పడుతున్నారు. సింపుల్.. ఇకపై తత్కాల్ టికెట్లు మీరే చాలా సింపుల్ గా బుక్ చేసుకోవచ్చు. ఏజెంట్ల రద్దీ లేకపోవడం వల్ల టికెట్లు త్వరగా బుక్ అవడానికి అవకాశం ఉంటుంది. వెబ్ సైట్ లేదా యాప్ ఓపెన్ చేసి మీరు ఎక్కాలనుకొనే ట్రైన్, మీకు నచ్చిన తరగతి సెలెక్ట్ చేసుకోండి. కనిపించే ఆప్షన్స్ లో తత్కాల్ కోటాను సెలెక్ట్ చేసుకోండి. ప్రయాణీకుల వివరాలు, ప్రూఫ్ నంబర్‌ను నమోదు చేయండి. తర్వాత బుకింగ్‌ను కన్ఫర్మ్ చేస్తూ పేమెంట్ చేసేయండి. అంతే తత్కాల్ టికెట్స్ ఈజీగా బుక్ అయిపోతాయి. ఏజెంట్లకైతే టికెట్ పై ఎక్కువ డబ్బులు కట్టి బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఏప్రిల్ 15 నుంచి ఇక ఏజెంట్లతో పని లేకుండా తత్కాల్ టికెట్స్ బుక్ చేసుకోవచ్చు.

# ఏకంగా రూ.లక్ష తగ్గింపా ఈ కొంటే జాక్ పాట్ కొట్టినట్టేగా



విభాగంలో మంచి పేరున్న కార్లలో నిస్సాన్ మాగ్నైట్ ఒకటి. అత్యధిక ఫీచర్లు దీని సొంతం. అయితే ఈ తగ్గింపు అవకాశం ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 30 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని కంపెనీ ప్రకటించింది. దీంతోపాటు నిస్సాన్ మాగ్నైట్ కొంటే బంగారు నాణెం గెలుచుకునే అవకాశం కూడా ఉందిహాట్రిక్ కార్నివాల్ ఆఫర్ పేరుతో నిస్సాన్ ఈ డిస్కౌంట్లు ప్రకటించింది. దీంతో ఈ మోడల్ పై రూ. 1 లక్ష కంటే ఎక్కువ తగ్గింపు పొందవచ్చు. మీరు ఒక అద్భుతమైన కాంపాక్ట్ కొనాలని ఆలోచిస్తున్నట్లయితే ఇదే సరైన సమయం. కారు కొన్న ప్రతి ఒక్కరికీ బంగారు నాణెం ఇస్తున్నారు.ఐపీఎల్ ఊపు మీదున్న సందర్భంగా ప్రతి షోరూమ్‌లో క్రికెట్ థీమ్ అలంకరణ చేస్తున్నారు. ఈసారి నిస్సాన్ ఆఫర్ ఇవ్వడమే కాకుండా, క్రికెట్‌తో అనుబంధం ఉన్న కొన్ని ఆఫర్లను కూడా ప్రకటించింది. షోరూంలో మినీ-గేమ్ ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తుంది. నిస్సాన్ ఇటీవల 2024-25 ఆర్థిక సంవత్సరంలో చాలా పనితీరు కనబరిచింది. దేశీయంగా విక్రయాలు, ఎగుమతులు కలిపి 99,000 యూనిట్లకు పైగా అమ్మింది. గత ఏడేళ్లలో ఇదే అత్యుత్తమ విక్రయాల రికార్డు. నిస్సాన్ మాగ్నైట్ మాత్రమే 28,000 యూనిట్లకు పైగా అమ్ముడైంది. కంపెనీ ఎగుమతి చేసే దేశాల సంఖ్యను 20 నుండి 65కు పెరిగింది. నిస్సాన్ కంపెనీ ఎగుమతుల్లో మాత్రమే 71,000 యూనిట్లు విక్రయించింది.ఉత్తర భారతదేశం, తూర్పు భారతదేశంలోని రాష్ట్రాల వినియోగదారుల కోసం, కంపెనీ ఒక ప్రత్యేక బహుమతిని ప్రకటించింది. 2024లో తయారైన కార్లపై రూ. 65,000 శాశ్వత తగ్గింపు ఇస్తామని పేర్కొంది. ఈ ఆఫర్ విసియా, విసియాం, అసెండా, ఎన్-కనెక్టా, టెక్నా, టెక్నాం వంటి టర్బో కాని మాన్యువల్ కార్లకు వర్తిస్తుంది. మీరు బడ్జెట్‌లో అవుతుంది.

# 5 నిమిషాల పాటకు 5 కోట్లు రెమ్యునరేషన్ వసూలు చేసిన హీరోయిన్ ఎవరా స్టార్ బ్యూటీ, ఏంటా సాంగ్



ఆ హీరోయిన్ ఎవరో కాదు తమన్నా భాటియా. ఒకవైపు నటనలో అదరగొడుతున్నా తమన్నాతో ఐటమ్ డ్యాన్స్ చేయించడానికి చాలా మంది దర్శకులు ఆసక్తి చూపిస్తున్నారు. తమన్నా ఐటమ్ సాంగ్స్ చేసిన సినిమాలు సూపర్ హిట్ అవుతుండటంతో ఆమెకు డిమాండ్ భారీగా పెరిగింది. తమన్నా సాంగ్ లక్ గా ఫీల్ అవుతున్నారు మేకర్స్. ఆమె ఇంతకు ముందు ఐటమ్ డ్యాన్స్ చేసిన జైలర్, స్త్రీ 2 సినిమాల పాటలే కాదు, సినిమా కూడా సూపర్ హిట్ అయింది. దీంతో పాటు అజయ్ దేవగన్, రితేష్ దేశ్‌ముఖ్ నటించిన 'రైడ్ 2' సినిమాలో 'నషా' సాంగ్ కూడా రిలీజ్ అయ్యింది. . 'ఆజ్ కి రాత్' తరహాలో రూపొందించిన ఈ పాటలో తమన్నా తన నృత్యంతో అభిమానులను మైమరపింపజేసింది. ముఖ్యంగా తమన్నా డాన్స్ మూవెంట్స్ అభిమానులను బాగా ఆకట్టుకున్నాయి. ఇప్పటికే ఈ పాటను రీల్స్ చేసి వైరల్ చేస్తున్నారు ఫ్యాన్స్. . 'జైలర్' సినిమాలోని కావాలా పాట మాదిరిగానే ఈపాట కూడా ఆడియన్స్ లోకి దూసుకుపోతుందని నమ్మకంతో ఉన్నారు మూవీ టీమ్. ఇక ఈ పాటకు తమన్నా తీసుకున్న రెమ్యునరేషన్ హాట్ టాపిక్ గా మారింది. తమన్నా 5 నిమిషాల పాటకి 5 కోట్ల పారితోషికం తీసుకుందట. అంటే నిమిషానికి కోటి వసూలు చేసింది తమన్నా. గతంలో జైలర్ సినిమాలో డ్యాన్స్ చేయడానికి రూ. 3 కోట్ల వరకు పారితోషికం తీసుకున్న తమన్నా... ఆ సాంగ్ కంటే ఎక్కువ మొత్తం తీసుకుని అందరిని ఆశ్చర్యపరిచింది.

## నరసింహా ( పడయప్పా) సినిమా విడుదలై 26 ఏళ్లు పూర్తయింది. ఈసినిమాలో నీలాంబరిగా రమ్యకృష్ణ పాత్రకు వచ్చిన రెస్పాన్స్ గురించి



రజనీకాంత్ నటించిన నరసింహ ( 'పడయప్పా') సినిమా విడుదలై 10వ తేదీకి 26 ఏళ్లు పూర్తయ్యాయి. రమ్యకృష్ణ ఈ సినిమాలో నీలాంబరిగా ఒక గుర్తుండిపోయే పాత్రలో నటించారు. అంతేకాకుండా రమ్యకృష్ణ సినీ జీవితంలో ఇది ఒక పెద్ద మలుపు.చిరంజీవి గాఢంగా ప్రేమించిన హీరోయిన్ ఎవరో తెలుసా? ఎందుకు పెళ్లి చేసుకోలేదు, నిజమెంత?నరసింహ సినిమాలో రజనీకాంత్ ను ప్రేమించి.. ఆతరువాత విలన్ గా మారే పాత్రలో రమ్యకృష్ణ అదరగొట్టింది. ఆ తర్వాత చాలా గ్యాప్ తర్వాత అంటే దాదాపు 24 ఏళ్ల తర్వాత మళ్లీ రజనీతో కలిసి నటించిన సినిమా 'జైలర్' సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. . నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా సక్సెస్ తర్వాత ఇప్పుడు జైలర్ సినిమాకు సీక్వెల్ వస్తోంది.ఏహేష్ బాబు ,మణిశర్మ కు మధ్య గ్యాప్ ఎందుకు వచ్చింది, తప్పు ఎవరిది? అసలేం జరిగింది?నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే జైలర్ 2 సినిమా ప్రోమో వీడియోను సన్ పిక్చర్స్ సంస్థ పొంగల్ సందర్భంగా విడుదల చేసింది. ఆ తర్వాత ఇప్పుడు జైలర్ 2 సినిమా షూటింగ్ను చిత్రబృందం ప్రారంభించింది.రమ్యకృష్ణ తన ఇన్నాలో 'జైలర్ 2', పడయప్పా సినిమా గురించి ఒక ముఖ్యమైన విషయాన్ని పంచుకున్నారు.

# మహేష్ బాబు ,మణిశర్మ కు మధ్య గ్యాప్ ఎందుకు వచ్చింది, తప్పు ఎవరిది అసలేం జరిగింది



సూపర్ స్టార్ మహేష్ బాబు కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్ సినిమాలు ఉన్నాయి. ఫ్లాప్ సినిమాలు కూడా లేకపోలేదు. అయితే మహేష్ సినిమాల్లో ఫ్లాప్ టాక్ వచ్చినా సరే మ్యూజిక్ మాత్రం సూపర్ హిట్ అయిన సందర్భాలు చాలా ఉన్నాయి.అట్ దా సేమ్ టైమ్ మ్యూజిక్ వల్ల హిట్ అయిన మహేష్ సినిమాలు కూడా ఉన్నాయి. మహేష్ బాబు కెరీర్ బిగినింగ్ లో మంచి మ్యూజిక్ తో సూపర్ హిట్ సాంగ్స్, అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇచ్చిన దర్శకుడు మణిశర్మ. వీరిద్దరి కాంబోలో వచ్చిన సినిమాలన్నీ ఆల్ మోస్ట్ సూపర్ హిట్స్ అయ్యాయి. ఆసినిమాల పాటలు ఇప్పటికీ మారుమోగుతూనే ఉంటాయి. మురారి, ఒక్కడు, అతడు, అర్జున్, ఖలేజా, పోకిరి.. ఇలా చెప్పుకుంటూ వెళ్తే వీరిద్దరి కాంబోలో హిట్ సినిమాలు.. సూపర్ హిట్ పాటలు ఎన్నో. ఇప్పుడు మనం చెప్పుకున్న లిస్ట్ లో ఏ సినిమాలో పాట అయినా బాగాలేదు అన్నవారు లేరు. అన్ని పాటలు ఆల్ టైమ్ హిట్స్ గా నిలిచాయి.మరి ఇలాంటా బ్లాక్ బస్టర్ కాంబినేషన్ కు గ్యాప్ ఎందుకు వచ్చింది.ఖాలేజా తరువాత మహేష్ కు మ్యూజిక్ చేయలేదు మణిశర్మ. సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాకు మాత్రం బాక్ గ్రౌండ్ మ్యూజిక్ తో సరిపెట్టారు. ఆతరువాత మహేష్ బాబు తో మణిశర్మకు చాలా గ్యాప్ వచ్చింది. వీరిద్దరు ఎక్కువ సినిమాలు చేయడం వల్ల మంచి ఫ్రెండ్స్ లా ఉండేవారు.కాని రాను రాను.. ఇద్దరిమధ్య గ్యాప్ పెరిగింది. ఇక ఆతరువాత కలిసి సినిమా చేసింది లేదు. మహేష్ బాబు సినిమాలకు మణిశర్మ ప్లేస్ లో దేవిశ్రీ ప్రసాద్ వచ్చి చేరాడు. దాంతో సూపర్ స్టార్ సినిమాల మ్యూజిక్ పాట్రన్ కంప్లీట్ గా మారిపోయింది. ఈ విషయంలో మణిశర్మ కూడా కొన్ని కామెంట్స్ చేశారు. ఓ సందర్భంలో ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే ప్రోగ్రామ్ లో పాల్గొన్న మణిశర్మ.. మహేష్ బాబుతో గ్యాప్ గురించి కామెంట్ చేశాడు. ఏం జరిగిందో ఏమో తెలియదు. ఎందుకు దూరం పెట్టారో కూడా తెలియదు. మా ఇద్దరి కాంబోలో బ్లాక్ బస్టర్ హిట్స్ వచ్చాయి. మరి ఎక్కడ పొరపాటు జరిగింది అనేది నాకు తెలియదు అన్నారు.మేబీ తప్పు నాదే అయ్యి ఉండొచ్చు.. అందుకే ఇలా జరిగి ఉండొచ్చు. కాని నేను తెలుసుకునే ప్రయత్నం చేయలేదు. వాళ్ళు కూడా ఏం జరిగిరిందో నాకు చెప్పలేదు. గ్యాప్ మాత్రం అలా కంటీన్యూ అవుతూ వచ్చింది అని కామెంట్ చేశారు. కానిఈ ఇంటర్వ్యూ తరువాత మహేష్ ఫ్యాన్స్ కూడా వీరిద్దరి కాంబోలో మళ్ళీ సినిమా కావాలని కామెంట్స్ చేస్తున్నారు. మహేష్ బాబు అంటున్నారు.

## ఆమె ప్రాణాలు కాపాడింది ఇదే, భార్య ప్రమాదం గురించి సోనూ సూద్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



రోడ్డు ప్రమాదాల్లో చనిపోయే వారి సంఖ్యలో మన దేశం మొదటి స్థానంలో ఉంది. దీనికి ముఖ్య కారణం ట్రాఫిక్ రూల్స్ సరిగ్గా పాటించకపోవడమే. ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల ప్రజల ప్రాణాలు ఎలా కాపాడొచ్చో నటుడు సోనూ సూద్ వివరించారు. సోనూ కుటుంబ సభ్యుల ప్రాణాలు కాపాడటంలో కారు సేఫ్టీ ఫీచర్లు ముఖ్య పాత్ర పోషించాయి. భయంకరమైన ప్రమాదంలో తన భార్య ఎలా బతికిందో సోనూ సూద్ చెప్పారు.ముంబై-నాగ్‌పూర్ హైవేపై తన భార్యకు జరిగిన ప్రమాదం గురించి సోనూ సూద్ మాట్లాడారు. వెనుక సీటు బెల్ట్ సేఫ్టీ గురించి ఆయన వివరించారు. కరోనా టైంలో సోనూ సూద్ ప్రజల కష్టాల్లో సహాయం చేశారు. ఇప్పటికీ ఆయన చాలా సామాజిక సేవలు చేస్తున్నారు. ఇప్పుడు ఆయన ఒక వీడియో రిలీజ్ చేశారు. అందులో చాలా విషయాలు పంచుకున్నారు. సోనూ సూద్ తన భార్య సోనాలి, ఆమె సోదరి, అల్లుడితో కలిసి ముంబై-నాగ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఎంజీ విండ్సర్ ఎలక్ట్రిక్ వెహికల్‌లో వెళ్తుండగా ఈ యాక్సిడెంట్ జరిగింది. ట్రక్కును గుద్దడంతో కారు ముందు భాగం మొత్తం నుజ్జునుజ్జయింది. కానీ, కారులో ఉన్న ముగ్గురు ప్రాణాలతో బయటపడ్డారు. దీనికి కారణం ముగ్గురు సీట్ బెల్ట్ పెట్టుకున్నారు. మన దేశంలో 100 మందిలో 99 మంది వెనక సీట్లో కూర్చున్నప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోరు.సోనూ సూద్ తన చెప్పారు.

# నయనతారను తీవ్రంగా హెచ్చరించిన త్రిష



తెలుగు, తమిళంలో స్టార్ హీరోయిన్లుగా చెలామణి అవుతున్నారు నయనతార, త్రిష. 40 సంవత్సరాల వయసు పైనబడినప్పటికీ ఇప్పటికీ త్రిష ఎంతో అందంగా ఉంటూ అందరినీ ఆశ్చర్యపరచడమేకాదు.. స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు కొట్టేస్తూ అగ్ర కథానాయికగా రాణిస్తోంది. అలాగే నయనతారను ఆమె అభిమానులు లేడీ సూపర్ స్టార్ అని పిలుస్తారు. ఈమెకు అహంకారం ఎక్కువ.. ఎవరినీ లెక్కచేయదు.. అంటూ వార్తలు వస్తుంటాయి. సినిమా చేయడం వరకే ఆమె పని. తర్వాత ప్రమోషన్స్ లో కూడా పాల్గొనదు. త్రిష, నయనతార మధ్య ఇప్పుడు తీవ్ర పోటీ నెలకొంది. తాజాగా అజిత్ సరసన త్రిష హీరోయిన్ గా నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రం అజిత్ అభిమానులకు మంచి విందు భోజనాన్ని అందించిందని చెప్పొచ్చు.ఇంతవరకు కనీసం డబ్బింగ్ కూడా చెప్పుకోలేదు ఈ సినిమాకు మినిమం కలెక్షన్లు వస్తున్నాయి. సినిమాలో త్రిష బాగా చేసిందని, ఆమె నటన బాగుందంటూ త్రిష అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. లేడీ సూపర్ స్టార్ అంటే ఒక్క త్రిష మాత్రమేనని అంటున్నారు. దీనిపై నయనతార అభిమానులకు కోపం వచ్చింది. ఇన్ని సంవత్సరాల నుంచి సినిమాలు చేస్తున్నప్పటికీ కనీసం డబ్బింగ్ చెప్పడం కూడా రాదని, వేరేవారిపై ఆధారపడుతుందని, ఆమె నటన కూడా బాగోదంటూ నయనతార అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఈ గొడవపై త్రిషకు కోపం వచ్చింది. నయనతార అభిమానులను లక్ష్యంగా పెట్టుకొని ఓ పోస్ట్ చేసింది. అందులో ఏముందంటే..ఛీ.. టాక్సిక్ మనుషుల్లారా? మీకు అసలు నిద్ర పడుతుందా? ఎదుటివారి గురించి వ్యతిరేకంగా మాట్లాడటమే మీ పనా? తెలివి తక్కువతనంగా వ్యవహరిస్తున్నారని, ఇతరుల విషయాల్లో ఎందుకు జోక్యం చేసుకుంటున్నరాని, మీతో కలిసి జీవిస్తున్నవారి విషయంలో తాను ఎంతో బాధకు గురవుతున్నానంటూ పోస్ట్ లో పేర్కొంది. ఇది పిరికితనం కిందకు వస్తుందని, గాడ్ బ్లెస్ యూ అంటూ నెగెటివ్ కామెంట్లు పెడుతున్నవారికి ధీటుగా బదులిచ్చింది. అయితే టాక్సిక్ అనే సినిమాలో నయనతార నటిస్తోంది. యష్ హీరో. టాక్సిక్ అనే పదాన్ని త్రిష పోస్ట్ లో చేర్చడంద్వారా నయనతారను, ఆమె అభిమానులను విమర్శించేందుకే ఈ పోస్ట్ పెట్టిందని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఒకరకంగా నయనతారకు త్రిష నుంచి వచ్చిన తీవ్ర హెచ్చరికలాంటిదంటున్నారు.

## పవన్ కుమారుడు మార్క్ శంకర్ వైద్యానికి ఎంత ఖర్చు అయ్యిందంటే



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఇటీవలే గాయపడిన విషయం తెలిసిందే. సింగపూర్ లోని సమ్మర్ క్యాంప్ స్కూల్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ గాయపడ్డాడు. కుమారుడికి ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్.. తన పర్యటనను పూర్తి చేసుకున్న తర్వాతే సింగపూర్ వెళ్లారు. పవన్ తో పాటు మెగాస్టార్ చిరంజీవి, సురేఖ కూడా వెళ్లారు. మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వైద్యులతో కూడా మాట్లాడారు.త్వరగానే కోలుకున్న మార్క్ శంకర్ ఆసుపత్రి నుండి కూడా డిశ్చార్జ్ అయ్యాడు. అయితే మార్క్ చేతులకు, కాళ్లకు చిన్నపాటి గాయాలు కావడంతో పాటు నల్ల పొగ పీల్చడం వలన వైద్యులు తగు ట్రీట్‌మెంట్ అందించారు. మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు కాలిన గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ చేరడంతో ముందు అత్యవసర చికిత్స అందించారు. బుధవారం ఉదయం అత్యవసర వార్డు నుంచి గదికి తీసుకువచ్చారు. మరో మూడు రోజులపాటు వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. అయితే బ్రోన్కో స్కోపీ అనే ట్రీట్‌మెంట్‌ని మార్క్ శంకర్‌కి అందించినట్టు తెలుస్తుంది.ఈ ట్రీట్ మెంట్ కోసం లక్షల్లో ఖర్చు అవుతుందని చాలా మంది భావిస్తున్నారు. లంగ్స్ లో చేరిన విషవాయువుని తొలగించి స్వచ్ఛమైన ఆక్సిజన్ ని వదలడం కోసం దీన్ని చేస్తారు. అయితే పరిస్థితి తీవ్రతని బట్టి ఏ తరహా బ్రోన్కోస్కోపీ ట్రీట్మెంట్ ఇవ్వాలనేది డాక్టర్స్ నిర్ణయిస్తారని అంటున్నారు.

# లిప్ లాక్ ఇవ్వాలంటే ఆ పని చేయాల్సిందే అంటున్న హీరోయిన్



ప్రముఖ మలయాళీ నటి సురభి లక్ష్మీ గురించి తెలుగు ప్రేక్షకులకు పెద్దగా తెలియకపోవచ్చు. గత ఏడాది టోవినో థామస్ నటించిన సినిమా రిలీజ్ అయ్యింది. మలయాళంతో పాటు తెలుగులో కూడా మంచి ఆదరణ పొందింది ఆ చిత్రం. ఆ చిత్రంలో అంబారాల వీధిలో అంటూ వచ్చే సాంగ్ బాగా ఫేమస్ అయ్యింది. ఆ సాంగ్ లో నటించిన ఉన్న మహిళ అంటే అందరూ గుర్తు పడతారు.అలానే గతేడాది మలయాళంలో విడుదలై భారీ విజయాన్ని సాధించిన చిత్రాల్లో రైఫిల్ క్లబ్ కూడా ఉంది. భారీ తారాగణం లేకపోయినా కూడా చిన్న సినిమాగా వచ్చి పెద్ద హిట్ సాధించింది ఆ చిత్రం. ఏకంగా రూ. 30 కోట్లు వసూళ్లు రాబట్టి అందరికీ షాక్ ఇచ్చింది. సురభి లక్ష్మీ ఈ సినిమాలో కూడా ముఖ్య పాత్ర పోషించారు.అయితే ఈ మూవీలో సురభి లక్ష్మీ లిప్ లాక్ సీన్ కూడా చేశారు. రీసెంట్ గా ఇ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆ సీన్ గురించి షాకింగ్ కామెంట్స్ చేశారు. మూవీ రైటర్ శ్యామ్ స్టోరీ చెప్పినప్పుడే కిస్ సీన్ చెప్పుకొచ్చింది.

## సూపర్ స్టార్ కృష్ణ కూడా ఫెయిల్, ఇండియన్ సినిమాలో ఆ టాలీవుడ్ హీరో ఒక్కడే ది బెస్ట్..బాలీవుడ్ లెజెండ్ కామెంట్స్



ఎన్టీఆర్, ఏఎన్నార్, సూపర్ స్టార్ కృష్ణ, శోభన్ బాబు , సావిత్రి లాంటి దిగ్గజ నటీనటులు తమ నటనతో తెలుగు సినిమాకి జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చారు. ఆ తర్వాత చిరంజీవి, బాలయ్య, వెంకీ, నాగార్జున కమర్షియల్ గా తెలుగు సినిమా స్థాయిని పెంచారు. ఇప్పుడు తెలుగు సినిమా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతోంది. ఇండియన్ సినిమాలో పౌరాణిక పాత్రలు వేయాలంటే స్వర్గీయ నందమూరి తారకరామారావుకు మాత్రమే సాధ్యం అన్నట్లుగా అప్పట్లో పరిస్థితి ఉండేది. ఎన్టీఆర్ వేయని పౌరాణిక పాత్ర అంటూ లేదు. రాముడిగా, కృష్ణుడిగా, రావణుడిగా, దుర్యోధనుడిగా, అర్జునుడిగా ఇలా అన్ని పాత్రలో నటించారు. ఇక అప్పట్లో ప్రేమ కథా చిత్రాలు, ట్రాజెడీ కథలు అంటే ఏఎన్నార్ కి మాత్రమే సాధ్యం అనేవారు. దేవదాసు చిత్రం వెనుక ఆసక్తికర చరిత్ర ఉంది. ఈ చిత్రంలో 1953లో అక్కినేని నాగేశ్వర రావు, సావిత్రి జంటగా నటించారు. ఒక దృశ్య కావ్యంలా ఉండే ఈ చిత్రానికి దేశం మొత్తం ఫిదా అయింది. ఏఎన్నార్ నటనకు ప్రశంసలు దక్కాయి. అయితే అదే సమయంలో అన్ని భాషల్లో దేవదాసు చిత్రాన్ని తెరకెక్కించారు. తమిళంలో, హిందీలో కూడా ఈ చిత్రం తెరకెక్కింది. హిందీలో అప్పటి లెజెండ్రీ హీరో దిలీప్ కుమార్ నటించారు. హిందీ తో పాటు అన్ని భాషల్లో దేవదాసు చిత్రం అట్టర్ ఫ్లాప్ అయింది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656